ఆంధ్ర సచిత్ర వారపత్రిక

-10-78
5 పైసలు





CASAP-38-244 TEL


వివా
రోజంతటికీ కావలసిన
చేవను సంపాదిస్తుంది.
రాత్రిపూట సుఖంగా
నిద్రపుచ్చి ప్రొద్దున్నే
చేవతో తాజాగా
వుండేలా తయారు
చేస్తుంది.
వివా, రోజంతటికీ కావలసిన చేవను
సంపాదిస్తుంది !
వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ
చేస్తుంది రాత్రిపూట !
మీకు తెలుసా ?
DEPTH OF SLEEP
Hours
0 1 2 3 4 5 6 7 8
ViVA
BUILDS UP STAMINA
JiL
జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్.
పగలూ, రాత్రీ,
ఆరోగ్యన్నిచ్చే పానీయం
రుచికరమైన
వివా
ASP/JIL/1A/78

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 6–10–'78
కాళయుక్తినామ సం. ఆశ్వయుజ శు. చవితి
సంపుటము 72 : సంచిక 4
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

"విఘ్నేశ్వరునికి నృత్యాంజలి" 8-9-78 నాటి మా అభిమాన వారపత్రిక "ఆంధ్రపత్రికవార పత్రిక" ముఖచిత్రం కడు రమ్యంగా ఉంది. ఈ ముఖచిత్రాన్ని చూస్తున్నంత సేపు మేము మైమరిచి పోయామంటే నమ్మండి.

ప్రచురించిన రెండు కథలు చాలబాగున్నాయి. చివరి కన్నులు కథ మళ్ళీ మళ్ళీ చదవాలని పిస్తుంది.

సీరియల్స్ మంచిఇంటరెస్టుగానడుస్తున్నాయి. కార్టూన్లు చాల బాగున్నాయి.

న్యాయపతి రమేష్‌బాబు, విజయప్రియ,
శ్రీలేఖ, సవిత, పుష్పలత, సంధ్యాకుమారి.
బాహుర్ బజార్. (బరంపురం-1)

* * *

8-9-78 (మీ) మా ఆంధ్ర పత్రిక వార పత్రిక ముఖచిత్రం నన్నెంతగానో ఆకర్షించింది. రాగద్వేషాలు, మోహనరూప సీరియల్స్ చాలా ఇంటరెస్ట్‌గావున్నవి. ఆ రెండు సీరియల్స్ నన్నే కాక మాకుటుంబ సభ్యులందర్నీ ఆకర్షిస్తున్నవి. దేశవిదేశాల్లో గణపతి విగ్రహాలు శీర్షిక చాలా బాగుంది.

పెద్దింటి ధన్వంతరిప్రభు (కోరుకొండ.)

* * *


8-9-78 "ఆంధ్ర పత్రిక వార పత్రిక" ముఖచిత్రం ఏమంత బాగాలేదు. కథలు రెండూ పరవాలేదు, కార్టూన్లన్నీ బాగున్నాయి.

టి. శ్రీనివాసగిరిధర్ రెడ్డి (పూలపల్లి)

కార్టూన్‌లు

మీ [మా] వినాయక చవితి వారపత్రిక ముఖచిత్రం [నృత్యాంజలి] ఎంతో సాంప్రదాయకంగా వుంది. దాని అందమే పత్రికలోని ప్రతి శీర్షికకు పంచిపెట్టింది. సన్న కట్టే వినాయకుడు కార్టూన్ చాలాబాగుంది. కార్టూన్స్ కాటూరి గారివి మొదటిది అంత బాగాలేదు. రెండవది బాగుంది. కథలు ఈ సారి చదవలేదు అని చెప్పడానికి చింతిస్తున్నాం. పాలాక్షుని డైరీలో తండ్రి మాట జవదాటక, ప్రాణాలర్పించిన అయిదుగురు బాలికల మరణం చాలా ఆశ్చర్యం కలిగించింది. సినీ విశేషాలు జి.వి.జి. గారిచే చాలా యింటరెస్ట్‌గా వుంటుంది. కె. రామలక్ష్మిగారి ప్రశ్నావళిలో జవాబులు, జవాబులు కావు. ఎదురు ప్రశ్నలు. విమర్శించినందుకు క్షమించమని కోరుకుంటూ.

కోట వెంకటరమణ, వి.కె. విజయకళ్యాణి.
వి. వాసంతి, వి. కృష్ణకుమారి, ఎస్ ఆర్. జ్యోతి,
ఎల్.వి. రమణమ్మ, ఎల్. రూప్సీరాణి.
[విశాఖపట్టణం]



ఉత్తరాలు

కథలు

వినాయకచవితి సందర్భాన మీ (మా) ఆంధ్ర సచిత్ర వారపత్రిక [15-9-78] అట్ట మీద బొమ్మ బొజ్జ వినాయక చిత్రము చూడముచ్చటగా నున్నది. కథలలో నాకు "స్లిప్" కథ నచ్చింది. మోహనరూప సీరియల్ అద్భుతంగా సాగుతుంది. ఈ వారం హాస్యసంచిక బాగానవ్వించింది.

వేముల రాజేశ్వర్‌రావు [వరంగల్]

సీరియల్

1-9-78వ తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రిక మా అభిమాన నటి వాణిశ్రీగారి ముఖచిత్రం మమ్మల్నెంతో ఆకట్టుకుంది. ఈ వారం కథలు శ్రీవారితీరు, శ్రీనివాస్‌గారి కార్టూన్లు బాగున్నాయి. మోహనరూప సీరియల్ మమ్మల్నెంతో ఆకట్టుకున్నది. రచయిత్రి మాదిరెడ్డి సులోచనగార్కి మా హృదయపూర్వక అభివందనలు. ప్రతి వారం ఇలాంటి కథలు, సీరియల్స్ వేసి మమ్ములను ఆనంద పరుచుదురని ఆశిస్తున్నాము.

ఎస్. మహబూబ్ బాష, బి. సుబ్రమణ్యం,
బి. వంగల్ రాయుడు, బి. నాగమల్లేష్
పోష్టుబాక్సు నెం: 366, సాఫాత్, (కువైట్.)

* * *

చిన్నబోయి విచార సాగరంలో మునిగి ఉన్న మా అభిమాన నటి కళాభినేత్రి, కుమారి వాణిశ్రీ ముఖచిత్రంతో ప్రత్యక్షమైన (1-9-78) నాటి ఆంధ్రపత్రిక హృదయాకర్షముగా ఉంది. మోహనరూప, రాగద్వేషాలు సీరియల్స్ రెండూ రంజుగా నడుస్తున్నాయి. శ్రీవారితీరు, యోగ్యతా పత్రాలు కథలు కొత్తదనంతో చాలా బాగుంది. సినిమా వార్తలు, బి.వి.జి. పేజి ఆసక్తికరంగా ఉండి, నూతన సినీ విశేషాలను అందిస్తూంది. కొత్త కొత్త పోటీలను, పత్రికలో ఇమిడ్చి, పాఠకులకు అన్నివిధాల నచ్చే విధంగా మా (మీ) పత్రికను అందిస్తున్నారు.

కె.జి. హేమలత, కె.జి. సరళకుమారి,
పేరూరు సురేన్‌గుప్త, పి. సత్యనారాయణ
(కుప్పం)

ఈనాటి వనితాలోకం

మానవ మనుగడకు ప్రాణం పోసిందిమగువ. సంస్కృతి, సంస్కారం, సాంప్రదాయాలకు భారత నారీమణికి పెట్టినపేరు అలాంటి భారత స్త్రీ ప్రతిష్టకే కళంకం తెచ్చే స్త్రీ పాత్రలను ప్రదర్శించి భావితరాల వారికి భారత స్త్రీని పతనమయిన వ్యక్తిగా చూపెట్టి, స్త్రీ జాతిని న్యూనత పరచే రచనలను ప్రోత్సహించే పత్రికలకు, ప్రకాశకులకు ఎ. గిరిజగారి రచన "ఇదేనా? స్త్రీకుండే విలువ?!" ఒక కనువిప్పు.

ఎ.సి. పుల్లారెడ్డి, రవికుమార్, ప్రకాశ్‌రెడ్డి,
టి. సావిత్రి, శారద, యల్.వి చంద్ర.
[వంగనూరు]

కథలు

ఆదిలోనే అర్ఘ్య పూజలు అందుకునే విఘ్నేశ్వరునికి నృత్యాంజలి ముఖచిత్రంతో 3-9-78 ఆంధ్రపత్రిక సర్వాంగ సుందరముగా యున్నది. కంచుమర్తి వెంకటేశ్వరరావుగారి 'ఎవరికనులు' కథ చదువుతూ యుంటే ఎంతో రసవత్తరముగా యుండినది. చిన్నతనము నుంచి పెట్టావట్టాలు వేసుకుని అన్యోన్యముగా యుండే బావామరదలు అనుకోకుండ తనకు బావ దూరం కావడంతో మధిలో కల్గిన బాధ మమ్ములను కూడ దుఃఖంలో ముంచినది.

ఎ.సి. పుల్లారెడ్డి, రవికుమార్, ప్రకాశ్‌రెడ్డి, టి. సావిత్రి,శ్రీలక్ష్మి, శారద, ఎ. లక్ష్మీరాజ్యం

(వంగపూరు

బైస్కోప్ బాతాఖానీ

16-9-78 సంచికలో బైస్కోపుబాతాఖానీలో శ్రీ వీరాజీ ముగ్గురు ప్రవర్శకులు మనోజ్ రాజ్‌కపూర్ దేవ్‌లపై వ్రాసిన మాటలు చదివాక మన తెలుగు బైస్కోపుల స్థాయి ప్రమాణాలపై కూడా ఇలానే బాతాఖానీ వేస్తే బాగుం టుందనిపించింది.

టి. వి. యస్. మూర్తి, పద్మ, దేవకి.

[తెనాలి.]



అగస్టు 26న ఢిల్లీలో ఒకనౌకాదళాధికారి సంతానం ఐన సంజయ్ (15). గీతా (17) లను హత్యచేశామని డిటెక్టివ్‌ల ముందు అంగీకరించిన బిల్లా. రంగాకుష్‌లు: మాజిస్ట్రేట్ ముందు హాజరు పరచబడిన దృశ్యం...ఈయిద్దరిపైన ఎనిమిదిహత్యలు,యింకాఎన్నో మోటారుకారుదొంగతనాలనేరములు'వున్నాయి.

వా ర ఫ లం

6–10–1978 శుక్రవారం మొదలు 12–10–1978 గురువారంవరకు

మేషం :—వృత్తిలో యెవరినీ విశేషంగానమ్మడం తగదు. ఆందోళన కలుగుతుంది. వారంమధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

వృషభం :—నూతన వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వారంమధ్యలో అనవసరమైన వ్యయం చేస్తారు. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం అఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. విలాస వస్తువులు కొంటారు.

మిధునం :-రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం అఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

కర్కాటకం.—సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

సింహం :—స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం అఖరులో మీ అంచనాలు తారుమారు కాగలవు. స్త్రీలకు—బంధుమిత్రులను కల్సుకొంటారు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కన్య :—వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మీ కార్యక్రమాలు అడావుడిగా ఉంటాయి. ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధినిసాధిస్తారు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

తుల :—మీ ఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారంఅఖరులో అన్నివ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం :—ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగ్నుటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు:—ఫలితంలేని శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో నూతన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయంబాగుంటుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

మకరం :—వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారంమధ్యలో చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం అఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కుంభం :—అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రుల సహాయంలభిస్తుంది. వారంఅఖరులో ప్రయాసకు గురికాగలరు. స్త్రీలకు—పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం :—అనుకూలమైన వార్తలను వింటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

—మహేష్

గమనిక

"మినీ ఇంటర్వ్యూలు" అనేవి టపాలో వస్తే వాటిని స్వీకరించి వేయడం సాధ్యం కాదని మా యువ పాఠకులకు మనవి... సం.

సీరియల్

రాగద్వేషాలు

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

ఇందిర రెడీ అయి వచ్చింది.

ఇద్దరూ వెళ్ళారు.

శ్రీకర్ భార్య శ్రీలత ఎంతో ఆప్యాయంగా పలకరించి లోపలికి తీసికెళ్ళింది.

అతడికి తగిన భార్య అనిపించింది ఇందిరకి అక్షరాలా తెలుగు గృహిణిలాగే వుంది శ్రీలత. మొహంలో పవిత్రత ఉట్టిపడుతోంది. ఎంతో కలుపుగోలుగా ఎన్నో విషయాలు మాట్లాడింది.

ఇందిరని తను ఇంటిదగ్గర— శ్రీలత దగ్గర విడిచి శ్రీకర్ ఆఫీసుకి వెళ్ళి మరో రెండు గంటలయ్యాక వచ్చాడు.

ఆప్యాయంగా— ఆత్మీయంగా— ఎన్నో ఏళ్ళనించీ పరిచయమున్న వాళ్ళలాగా మాట్లాడుకుంటున్న వాళ్ళనిచూసి నవ్వాడు శ్రీకర్.

"ఆడవాళ్ళు ఎంత తొందరగా స్నేహాన్ని కలిపేస్తారు! వరసలు కూడా ప్రారంభించారా?" అడిగాడు నవ్వుతూనే.

"ఉండండి — మీరు మరీను! మన మనసుకు నచ్చితేనే స్నేహం కలిసేది. ఇందులో ఆడ-మగ ప్రమేయం ఏముంది? మా ఇద్దరి మనసులూ కలిశాయి..." అంది శ్రీలత. ఆ తరువాత కాఫీ టిఫిను తేవడానికి లోపలికి వెళ్ళింది శ్రీలత.

తలవంచుకుని తను అడగదల్చుకున్నది ఎట్లా అడగడమా అని ఆలోచిస్తూ వుండి పోయింది ఇందిర.

"ఇందిరగారూ మిమ్మల్ని ఏమీ అనుకోక పోతే ఒక్క ప్రశ్న వేస్తాను..." అన్నాడు శ్రీకర్.

తలెత్తి చూసింది.

"ఆనంద్... మిమ్మల్ని సరిగ్గా ట్రీట్ చేస్తున్నాడా?" అడగ కూడదనుకుంటూనే అడిగాడు శ్రీకర్.

(గత సంచిక తరువాయి)

ఈ ప్రశ్నకి ఉలిక్కిపడింది ఇందిర.

భారత దేశపు ఆడబడుచుకి ఇంటిగుట్టు ఎక్కువ— తన భర్త ఎట్లాంటి వాడయినా తను తన సంసారాన్ని సాధ్యమైనంతవరకూ బయట పెట్టుకోదు.

"అదేం ప్రశ్న! ఆయన చాలా మంచి వారు. నేనంటే ప్రాణం!" గబగబా అనేసింది. మొహంలో భావాలు కనబడకుండా చటుక్కున తల వంచు కుందిమళ్ళీ.

అంతలో శ్రీలత కాఫీ — టిఫిన్లతో వచ్చింది. కాఫీ టిఫిన్లయ్యాక.

"నేను ఒక చిన్న పనిమీద వచ్చాను. ఆయన కూడా చెప్పారు. అసలు ఆయనే వచ్చి మిమ్మల్ని అడుగుదామనుకున్నారు. కానీ— తీరుబడీ కాలేదు... ఏం లేదు... మీరెక్కడున్నా మాకో ఇల్లు చూసి పెట్ట గలరా? వీలైనంత త్వరలో. ఇల్లు మారాలని మా ఉద్దేశం. ఇప్పటికే వాళ్ళకి చాలా శ్రమ ఇచ్చాం. వాళ్ళు — అదే మేము ఉంటున్నఇంటివాళ్ళు మావారి ఫ్రెండ్సే అనుకోండి! అయినా ఇంకా ఎన్నాళ్ళని వాళ్ళని ఇబ్బంది పెడతాం— చెప్పండి?..."

ఆశ్చర్యంగా చూస్తున్నాడు శ్రీకర్.

అంతలోనే తేరుకుని— "తప్పకుండా— తప్పకుండా చూస్తాను" అన్నాడు.

"మరీ పెద్దది కాకపోయినా ఫరవా లేదు" అంటూ తనకు కావల్సిన సౌకర్యాలు చెప్పింది.

'ఐ విల్ ట్రై— మై బెస్ట్! ఇల్లు దొరకడం కొంచెం కష్టమే. అయినా అసాధ్యం కాదులెండి. వీలైనంత తొందర్లో దొరికేటట్లు చూస్తాను. రేపట్నించే ప్రయత్నాలు ప్రారంభిస్తాను. సరేనా?" అన్నాడు.

'థాంక్స్' చెప్పింది ఇందిర.

"మీకెప్పు డేవిధమైన సహాయం కావల్సి వచ్చినా మేమున్నాము. మర్చి

జరిగిన కథ 9 : లక్షాధికారి హనుమంత రావుగారు వివాహమాడిన బెంగాలీ యువతి గీత, ఇందిరను కనిన కొంతకాలానికి మరణిస్తుంది. ఆయన అక్క సుగుణ తన కొడుకు ఫారిన్ రిటర్న్‌డ్‌ను ఇందిరకు యిచ్చుటకు ఆమె అత్తమామలు నిరాకరించారని ఉత్తరంలో విచారం వెలిబుచ్చుతుంది. ఇందిరను చేసుకునే విషయములో విశ్వనాథం వ్రాసిన ఉత్తరం హనుమంతరావుని గుండె పోటుకు గురిచేయగా, ఆయన కుమారుడు శ్రీకర్ వ్రాసిన ఉత్తరం ఊరట కల్గిస్తుంది. హనుమంతరావుగారు ఇందిరకి వేరే సంబంధాలు చూస్తుంటారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఆనంద్‌తో ఇందిరకు ఘనంగా వివాహం జరిపిస్తారు రావుగారు. కాపురానికి కావలసిన అన్ని వస్తువులూ ఇచ్చి, ఇందిరను అత్తవారింటికి పంపుతారు. దురదృష్టవశాత్తు తుపాను బీభత్సంలో తల్లిదండ్రులను కోల్పోయిన అల్లుడ్ని, కూతుర్నీ తనింటికి తెస్తారు రావుగారు. ఇందిర తండ్రిని ఒంటరిగా వదిలివేసి ఆనంద్‌తో అమెరికా వెళ్ళిపోతుంది. 'నాన్సీ' స్నేహితుని భార్య అని చెప్పి యిందిరను ఆమె యింటికి చేరుస్తాడు నాన్సీ, ఆనంద్‌ల ప్రవర్తనను ఏవగించుకున్న ఇందిర, వేరే ఇల్లు చూపమని శ్రీకర్‌ని అర్థిస్తుంది.



పోకండి మనలో మనకి ఫార్మాలిటీస్ లేవు. వుండ కూడదు. ఇప్పుడు మా ఆవిడ కూడా మీకు పరిచయమైంది. కాబట్టి అసలు సందేహించక్కర్లేదు– దేనికీ కూడా!"

"అట్లాగేనండీ చాలా థాంక్స్... ఇంక నేను వస్తానండీ– వస్తాను శ్రీలతా మావారు వచ్చి వుంటారేమో..." లేచింది ఇందిర.

ఇంటికి వెళ్తూండగా దార్లో అన్నాడు శ్రీకర్ "నే నడిగిన ప్రశ్నవల్ల మీకు బాధ కలిగిందేమో– క్షమించండి. కానీ ఎందుకో మీ మొహం చూస్తుంటే మీరేదో ఇబ్బందుల్లో ఉన్నారేమోనని పిస్తోంది నాకు..."

ఇందిరేం మాట్లాడలేదు. ఆమెకు నిజంగానే బాధ కల్గించింది అతడి ప్రశ్న. కొంచెం కోపం గూడా తెప్పించింది. అసలు ఇంటి విషయం కూడా అడగ కూడదను కుంది. అతడు అతి చనువు తీసుకుంటున్నా డనుకుంది. కానీ ప్రస్తుతం ఇంటి విషయం కనుక్కోవడానికి అతడు తప్ప గత్యంతరం లేదు. అందుకే అడిగింది.

ఇల్లు వచ్చింది. థాంక్స్ చెప్పి దిగి పోయింది కారు. లోపలి కెళ్ళేటప్పటికి ఆనందింకా రాలేదు కానీ నాన్సీ వచ్చివుంది.

కళ్ళెగరేసింది ఇందిరని చూసి.

మాట్లాడకుండా లోపలికి వెళ్ళిపోయింది ఇందిర. ఈ మధ్య నాన్సీని చూస్తుంటేనే కోపం వస్తోంది ఇందిరకి.

* * *

ఆనంద్ ధోరణి రోజు రోజుకి మితిమీరు తోంది. నాన్సీతోనే ఎక్కువకాలం గడుపు తున్నాడు. భోజనం నాన్సీతోనే– టీ నాన్సీ తోనే–అన్నీ ఆమెతోనే. బయటే చేసి వస్తున్నారు చాలా సార్లు! ఇందిర ఏమన్నా మాట్లాడితే కసురుకోవడం ఎక్కువయింది. అప్పుడప్పుడు దెబ్బలు కొట్టడం కూడా ప్రారంభించాడు. ఆఖరికి పడుకోడానికికూడా రాత్రి పన్నెండు ఒంటిగంట దాకా నాన్సీ తోనే గడిపి అప్పుడు వస్తున్నాడు. రాత్రిళ్ళు రోజూ తాగడమే. ఇందిరని దగ్గిరికి తీయడమే మానేశాడు. నాన్సీతో ఇతడి చనువు శ్రుతి మించుతోందని గ్రహించింది ఇందిర. అది భరించలేక పోయింది. చిత్రవధ ననుభవిస్తోందామె! ఆరోజు.

బంగాళ దుంపలు వేయించి పులుసు చేసింది. ఆనంద్ కిష్టమని పెరుగు పచ్చడి చేసింది. ఇంటికొచ్చిన ఆనంద్ సరాసరి నాన్సీ రూములో కెళ్ళాడు. నిర్ఘాంతపోయి నుంచుంది. తేరుకుని ఆ గదిలోకి వెళ్ళింది గబగబా – ఆనంద్ భోజనం అయిపోతోంది. అప్పటికే ఒకళ్ళ నోట్లో మరొకరు పెట్టుకుంటూ భోజనం కానిస్తున్నారు! అది నాన్ వెజిటేరియన్ భోజనం! ఇందిరని చూసీ చూడనట్లుండి పోయాడు ఆనంద్. నాన్సీ వయ్యారంగా నవ్వింది.

ఆ వాసనే భరించలేక పోయింది ఇందిర. గబుక్కున ఇవతలికి వచ్చింది. కడుపులో తిప్పుతోంది. నిరాసక్తంగా సోఫాలో కూచుండి పోయింది. ఆ రాత్రి ఆరూమ్‌లో నించి ఆనంద్ బయటికే రాలేదు. తన

కళ్లెదురుగుండానే ఆ తలుపులు మూతబడి పోయాయి.! గుండెల్లో భగభగ మండింది ఈర్ష్య!

ఆ రాత్రి భోజనం చెయ్యలేదు. కూచున్నది కూచున్నట్లే రాత్రంతా వుండి పోయింది జాగరణ చేసింది! ఏమైనా సరే ఇంక ఈ విషయమేదో తేల్చుకోవాల్సిందే... గట్టి నిర్ణయం తీసుకుంది.

పొద్దున- అడుగుదామనుకుంటూండగా ఇందిర వైపైనా చూడకుండా బయటికి వెళ్లిపోయాడు ఆనంద్. ఆపుకోలేని ఇందిర నాన్సీని పట్టుకుని దులిపేసింది. నాన్సీ హేళనగా నవ్వింది.

"ద్రోహం చేసింది నువ్వు!" అంది.

కళ్లు తిరిగిపోయాయి ఇందిరకి. ఆనంద్ వచ్చేదాకా పచ్చి మంచినీళ్లు గూడా ముట్టుకోకుండా కూచుంది

రాత్రి భోజనం లేదు. పగలల్లా ఏమీ లేదు. ఎవరు పట్టించుకుంటారు? అయినా తినాలనిపించలేదు ఇందిరకి. మండుతున్న మనసులో— అనేక సందేహాలతో— పేరుకు పోతున్నకసితో ఆకలిగొన్న సింహంలా ఆనంద్ రాక కోసం ఎదురుచూస్తూ కూచుంది.

14

సాయంత్రమయింది. రేగిన జుట్టు, అలిసిన మొహం, అశాంతి నిండిన మొహం, నిద్రలేని కళ్లు ఇదీ ఇందిర రూపం! ఆవేశంతో గుండెలు ఎగిరి పడుతున్నాయి. ఆనంద్ వచ్చాడు.

"ఆగండి" నాన్సీ గదిలోకి వెళ్లబోతున్న భర్తని నిలేసింది. నిర్లక్ష్యంగా చూసి వెళ్లబోయాడు లోపలికి.

"ఇవాళ తాడో పేడో తేలాల్సిందే!" అంది అతడికి దగ్గిరగావస్తూ.

"ఏమిటి తేలేది?" హేళనగా అన్నాడు.

ఒళ్లు మండిపోయింది అతడి హేళనకి. అయినా తెచ్చిపెట్టుకున్న శాంతంతో — "చెప్పండి. ఏమిటిది? ఇది మీకు న్యాయమేనా?" అడిగింది.

"ఏది?" అదే ధోరణి.

"నాకు ద్రోహం చెయ్యడం?"

"ఏది ద్రోహం?"

"భార్యని, అగ్నిసాక్షిగా పెళ్లాడిన భార్యని వదిలి ఇంకో ఆడదానితో పరాయి వాడి భార్యతో కులకడం?" ఆవేశం కసిగా మారింది.

"ఆమె పరాయి వాడి భార్య కాదు."

"ఏమిటి???" అరిచింది ఇందిర.

"నా భార్యే!" శాంతంగా అన్నాడు.

"ఎవరు మీ భార్య? ఏమిటి మీరనేది?"

"నాన్సీ నా భార్య వాడు నా కొడుకు"

పిచ్చెక్కినటయింది ఇందిరకి.

"యూ — డెవిల్! ఏమిటి — ఏమిటి అంటున్నావు?" చటుక్కున అతడి కాలర్ పట్టుకుంది.

"నిజమే చెబుతున్నాను." చేతిని విడిపించాడు.

"నన్ను ... నన్ను— ఎందుకు మోసం చేశారు?"

"ఏది మోసం? ఎవరిది మోసం??"

"అబద్ధం— అంతా అబద్ధం. ఆమె మీ స్నేహితుడి భార్య! ఆమెని వాడుకోవాలని నాకు ఇట్లా చెప్తున్నారు కదూ?" ఏడుపు గొంతుతో అంది.

"నేను నాన్సీతో అంత సన్నిహితంగా వుంటుంటే నీకుఇంకాఅర్థం కాలేదా? అది నీ ఖర్మ!"

"అబద్ధం—కాదు! కాదని చెప్పండి! లేకపోతే నేనేమైపోతానో...నేను బతకలేను" ఇది ఊహించని దెబ్బ ఇందిరకి. ఆమె బేల మనస్సు గాలివానకి కొట్టుకుపోతున్న గడ్డి పోచలా వూగిపోయింది

ఆనంద్ మాట్లాడలేదు.

"నామీద అంత ప్రేమ చూపించారే ఆ ప్రేమంతా ఏమైందిప్పుడు? మీరింత కఠినంగా ఎట్లా మారిపోయారు? ఎందుకు మారిపోయారు?"

"అది ప్రేమ కాదు అవసరం. నే నెప్పుడూ నిన్ను ప్రేమించలేదు."

"ఆ!"

"అవును."


"అయితే అదంతా నటనేనా?"

"ఏమయినా అనుకో. ఇది మాత్రం నిజం. నాన్సీ నా భార్య. మా ఇద్దరికీ పెళ్లయి నాలుగేళ్లయింది!"

"మరి — మరి నన్నెందుకు చేసుకున్నట్టు?"

భూమి గిరగిరా తిరుగుతోంది! వికటంగా నవ్వాడు ఆనంద్. ఆ క్షణంలో అతడు మనిషిలాగా కనబడలేదు ఇందిరకి. నరరూప రాక్షసుడిలాగా కనబడ్డాడు! రక్తం తాగే పిశాచిలాగా కనబడ్డాడు! నిలువెల్లా విషంగల కాలసర్పంలాగా కనబడ్డాడు! బెదిరిపోయింది చెమటలు పట్టాయి ఒళ్లంతా! నాన్సీ వింత చూస్తోంది నవ్వుతూ ఆమెని గొంతు పిసికి చంపేద్దామనిపించేంత పిచ్చి కోపం వచ్చింది ఇందిరకి!

"నిన్ను ఎందుకు చేసుకున్నానంటావా? మా తల్లిదండ్రుల కోసం!డబ్బు కోసం! చాకిరీ చేసే మనిషి కోసం!! మా అమ్మా — నాన్నా కూడా నేనొక అమెరికన్ పిల్లని పెళ్లిచేసుకున్నానని తెలిస్తే గుండెపగిలి చస్తారని వాళ్లకీసంగతి చెప్పకుండా వాళ్ల దృష్టిలో బుద్ధిమంతుడిగా వుంటే వాళ్లకి పెద్ద వయసులో మనశ్శాంతి వుంటుంది. అందుకని వాళ్ళు చెప్పిన పిల్లని పెళ్లిచేసుకున్నాను. ఆ పిల్లవి నువ్వే కావడం నీ దురదృష్టం! మరేపిల్ల



రాగద్వేషాలు

గట్టైనా ఇంతే అయ్యేది. కట్టుకున్నందుకు నీతో కాపరం చేశాను. అంత మాత్రం చేత జీవితాంతం నీతోనే కలిసి వుండాలని నాకు లేదు. ఇప్పుడు నిన్ను వదిలేసినా నాకు బాధలేదు. ఎందుకంటే నీకంటే ఎక్కువగా విచారించే మా అమ్మా నాన్నా ఇప్పుడు లేరుగా? అదీ నీ దురదృష్టమే. వాళ్ళుండి వుంటే ఇక్కడ నా దగ్గర కాకపోయినా వాళ్ళదగ్గిరన్నా నా భార్యగా చెలామణీ అవుతూ పడుండే దానివి! ఇప్పుడింక నీ అవసరం నాకు లేదు.

రెండో కారణం డబ్బు అని చెప్పాగా— నేనిక్కడ స్థిరనివాసినై పోయాను. నే నిక్కడే వుండిపోతే మా తల్లిదండ్రులను చూసుకునే వారుండాలిగా? వాళ్ళకి డబ్బుంటే వాళ్ళని ఎవరైనా చూసు కుంటారు. అందుకే లక్షల కట్నం తీసు కున్నాను. అది వాళ్ళ పేరుమీద డిపాజిట్ చేశాను.కానీ ఇప్పుడా ఆఅవసరంకూడాలేదు.

ఇంకపోతే నేను చెప్పిన మూడోకారణం— మాకు అంటే— నాకూ నాన్సీకి చాకిరీ చెయ్యడానికి ఒక మనిషి కావాలి. ఇద రం పని చెయ్యడానికి పోతే ఇంటో పనెవరు చేస్తారు? పిల్లవాణ్నెవరు చూస్తారు? ఇక్కడ సర్వెంట్లు దొరకరు. సర్వెంట్‌ని మనం ఎక్కణ్నించీ తెచ్చుకోలేము. తాళి కట్టిన నీలాంటి భార్యయితే కుక్కినపేనులా పడి వుంటుంది. ఇంటి చాకిరీ చేస్తుంది. అసలీవప్పందం మీదే నాన్సీ నిన్ను పెళ్ళి చేసుకోవడానికి వప్పుకుంది. నాకు సంసార సుఖానికి లోటు లేదు. నీలాగేం నాన్సీ మడిగట్టుకు కూర్చోదు. 'తుమ్మల్లో పొద్దూకిన ముఖం'తో వుండదు. నేను తాగినా ఏంచేసినా తనేం అనుకోదు. నీలాగా కుళ్ళి ఏడవదు.

ఆసలునాకు ఇండియా అంటేనే ద్వేషం! భారతదేశపు అలవాట్లంటే తలకాయ నొప్పి —మొగుడు పరాయి ఆడవాళ్ళని చూస్తేనే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటారు మనదేశపు స్త్రీలు! నాకు ఈ దేశపు ఆచారాలే నచ్చాయి. నా ఇష్టమైన రీతిలో నేనుండ వచ్చు. కాలం, నియమ నిబంధనలు లేవు ఇక్కడ. అసలు ఏకపత్నీ వ్రతం అంటేనే ఐ హేట్ ఇట్! నాకింక భారత దేశంతో ఏ సంబంధం లేదు. ఆ ఆచార వ్యవహారాలు నాకు పడ్తించవు. నీకు ఇష్టమయితే— భారత దేశపు పతివ్రతలాగా నాదగ్గిరే పడి వుంటానంటే నాకేమీ అభ్యంతరం లేదు. కానీ ఒక్కషరతు. మనిద్దరి మధ్యా ఇంక భార్యా భర్తల బంధం వుండదు. నాన్సీ ఇష ప్రకారంగా నడుచుకోవాలి నువ్వు. ఆమెకి హెల్పర్‌గా వుండాలి."

మొదలు నరికిన చెట్టులాగా కూలి పోయిందిఇందిర. కళ్ళు చీకట్లు కమ్మాయి. మాటాపలుకూలేక నిశ్చేష్టురాలైపోయింది! తెలివొక్కుకోడానికి చాలా సేపు పట్టింది ఇందిరకి!


"ఎంత మోసం—" పెదవులువణికాయి.

"మళ్ళీ అదే మాటా? అసలు మిమ్మల్ని పేపర్లో ప్రకటనల వెంట పడమని ఎవరు చెప్పారు? ముందువెనుక ఆలోచించకుండా ముందుకు పడమని ఎవరన్నారు? మన దేశంలో అదో వెర్రి! ఆడ పిల్లలకి పెళ్ళి చెయ్యలేక అడ్వటయిజామెంట్లు చూసి— ఏదో వూహించుకునేవాళ్ళకి ఇట్లాంటి శాస్తి కావాల్సిందే! మీ నాన్నలాంటి డబ్బున్నవాళ్ళకి ఇట్లాగే బుద్ధిరావాలి..."

"ఛీ దుర్మార్గుడా! నువ్వు చేసిందేమిటో నీకు తెలుస్తోందా? దీనికి నిన్ను ఏం చేసినా పాపం లేదు...నిలువునా నరికినా దోషం లేదు.... నిన్నిట్లా వదులుతా ననుకున్నావా? కోర్టుకి ఎక్కుతాను. నిన్ను ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగిస్తాను—" పళ్ళు పటపటా కొరుకుతూ అంది ఇందిర.

"నువ్వా? కోర్టుకి ఎక్కుతావా?" పెద్దగా నవ్వాడు ఆనంద్. "నాకు నాన్సీనే భార్య. మేము లీగల్లీ మారీడ్. మా కొక కొడుకున్నాడు. ఒక పెళ్ళయ్యాక ఇంకొక పెళ్ళి చెల్లుబడి కానేకాదు ఈ దేశంలో. అందులో మేమిద్దరమూ కలిసే వున్నాము. మాకు అభిప్రాయ బేధాలు గూడా లేవు. ఇంక నువ్వేం చెయ్యగలవు ?"

"నీ పాస్‌పోర్టు కాన్సిల్ చేయిస్తాను. నిన్ను బలవంతంగా ఇండియా రప్పిస్తాను. అప్పుడు నిన్ను కోర్టుకి ఎక్కిస్తాను. ఉద్యోగం ఊడబీకిస్తాను. జైల్లో పెట్టిస్తాను. మా నాన్న ఎంత పలుకుబడి గలవాడో నీకూ తెలుసు! మా నాన్న తల్చుకుంటే ఏదైనా చెయ్యగలరు!"



ఆమ్నాయ కోవిదులు

ఆమ్నాయ కోవిదులు వేద వేత్తలు. వారు వేదాధ్యయనం చేస్తూ, అధ్యాపకులయి శిష్యులకు వేదాలను, వేదార్థాన్ని బోధిస్తూ ఉంటారు. విద్యార్థులకు తమ యింట్లోనే భోజనం పెట్టి అధ్యయనం చేయించేవారు.

తెల్లవార జాముననే లేచి కాలకృత్యాలు తీర్చుకొని స్నానానంతరం జపతపాదులను నిర్వర్తించుకొని భోజనం చేసిన తర్వాత కొంత విశ్రాంతి తీసుకుని విద్యార్థులకు వేదపాఠం చెప్పడంతో సాయంకాల మయేది. తర్వాత సంధ్యాదులు నిర్వర్తించుకొని విద్యార్థులచేత చింతన చేయించి, నిద్ర పోవడం వారి నిత్యకృత్యాలు. లౌకిక విషయాలతో వారికి ఏమీ సంబంధం ఉండేది కాదు. అందువల్ల అట్టి వారిలో లౌకిక జ్ఞానం వున్నవారు చాలా తక్కువ. వీరిని చూసే పెద్దన్నగారు "బుద్ధిజాడ్య జనితో న్మాదుల్ గదా శ్రోత్రియుల్" అని చెప్పి ఉండవచ్చు.

వీరి జీవనం ఎలాగ? అని అడగవచ్చు.

రాజులు రాజ్యంచేసే కాలంలో ఇట్టి వారికి అగ్రహారాలిచ్చి భూవసతి కల్పించేవారు. ఆ భూములవల్ల వచ్చే ఫలసాయంతో వీరి జీవనం గడిచేది. నిరాడంబరమైన జీవనం వారిది. ఊరు కదిలి ఎక్కడికీ వెళ్ల వలసిన అవసరం వారికి లేకపోయేది.

వేదవిద్య అవిచ్ఛిన్నంగా సాగుతూ ఉండా లనే సంకల్పంతో రాజులు, ప్రభువులు ఆ రీతిని ఆమ్నాయ కోవిదులను పోషించేవారు.

వేదవేత్తలకు లౌకిక జ్ఞానం తక్కువైనందువల్లనే వారిలో ఉత్తమ గుణాలు నిలిచి ఉండేవి. ఆ గుణాలను మహాకవి ఆదిభట్ల నారాయణదాసుగారు ఈ విధంగా వెల్లడించారు—

"సంతుష్టః సద్గుణగ్రాహీ
సర్వభూత దయాపరః
సర్వతంత్ర స్వతంత్రోయః
స ఏవామ్నాయ కోవిదః"

వేదవేత్త పేరాశ లేకుండా, ఉన్నదానితోనే ఎంతో తృప్తిపడి సంతోషిస్తాడు. ఎవ్వరినీ చెడ్డవాడనక, వారియందున్న మంచినే గ్రహిస్తాడు. అన్ని ప్రాణులనూ దయతో చూస్తాడు. అందువల్లనే లేదనకుండా అతిథులకు భోజనం పెడతాడు. ఆయన— తాయింటి అరుగు నుండి కాలు కదపడు. ఎవ్వరినీ లక్ష్య పెట్టడు— గర్వం చేత కాదు— ఒకరి వద్దకుపోయి 'యిది కావాలి, అది కావాలి' అని యాచించడు. అమాయకులైన వేదవేత్త లిలాగే ఉంటారు.

పై విధంగా ఉండనివారు నిజమైన ఆమ్నాయ కోవిదులు కారని దాసుగారి అభిప్రాయం. అది అన్ని విధాలా విశ్వసనీయంగా ఉన్నది. అనుభవైక వేద్యం.

"హ-హ- నువ్వు మీ నాన్న— ఏట్లో దూకినా నాకు లెక్కలేదు. నేను ఒక ఇంపార్టెంట్ సైన్సు రిసర్చిలో వున్నాను ఇక్కడ. అది ఈ కంట్రీకి ఎంతో ముఖ్యమైనది. అది వీళ్ళు వదులుకోరు. వీళ్ళకిక్కడ నేనుండడం ఎంతో ముఖ్యం. కాబట్టి అమెరికన్ గవర్నమెంటే అవసరమైతే నాకు సిటిజెన్‌షిప్ గూడా ఇస్తుంది. నన్ను మాత్రం వదులుకోదు!" నిర్లక్ష్యంగా అన్నాడు.

ఒక్క క్షణం ఢీలా పడిపోయింది ఇందిర. మరుక్షణంలో కాలనాగులా లేచింది — బుసకొడుతూ!" మోసం...దగా మిమ్మల్ని మిమ్మల్నిద్దరినీ హత్య చేస్తాను మిమ్మల్ని బతకనీయను. నాకింత ద్రోహం చేసిన మిమ్మల్ని బతకనీయ గూడదు. మిమ్మల్ని చంపి—నేను చస్తాను. పగ సాధిస్తాను..." ఆడపులిలాగా నాన్సీ మీదికి ఉరికి ఆమె గొంతు పట్టుకుంది!

గిలగిల లాడింది నాన్సీ.

ఆనంద్ వెనకనించి ఇందిరని లాగాడు. ఇందిర వదలలేదు నాన్సీని అయినా "దీని కింద నేను పని మనిషిగా వుండాలా? నాకన్నా ఈవిడ ఏంగొప్పని ఈవిడ కింద నేను పడివుండాలి? ఇట్లాంటి వాళ్ళని పదిమందిని కొనగల తాహతుంది నాకు!" ఇందిర చెంప ఛెళ్ళు మనిపించి ఆమె రెండు చేతులనూ బలవంతంగా లాగివేశాడు.

నాన్సీ నీరసంగా సోఫాలో వాలిపోయింది.

మనసు మండి పోతోంది ఇందిరకి. ఏదో చెయ్యాలి. ప్రతీకారం చెయ్యాలి. దీనికి విరుగుడు చెయ్యాలి. ఇంత చేసిన వీళ్ళకి బుద్ధి చెప్పాలి. గడ్డి పెట్టాలి. ఎంత మోసం? ఎంత దగా ద్రోహాలు, దొంగలు చీడపురుగులు ఆవేశం ఇంకా తగ్గలేదు.

"ఇందిరా— స్థాన బలిమి మాది. నువ్వేక్కడేం చెయ్యలేవు. నువ్వొక్కదానివి. మేము ఇద్దరం — నిన్నిక్కడేం చేసినా దిక్కులేదు నీకు. సహాయపడే వాళ్ళెవరూ లేరు. అయినా జాలి తలిచి..."

ఇంకా ఏదో అనబోతున్నాడు. నాన్సీ లేచింది అంతలో "ముందు అవిణ్ని బయటికి నెట్టండి. అవిడీ ఇంట్లో వుండడానికి వీలులేదు" అంది గట్టిగా.


ఆనంద్ మాట్లాడలేదు

"ఆనంద్ గుర్తుంచుకో. దీనికి ఫలితం అనుభవిస్తావు కుళ్ళిపోయే రోజు వస్తుంది. మోసంతో ఇప్పుడు జయించగలిగావు కానీ ఎప్పుడూ ఈ విధంగానే జరగదు..." గబగబా గుడ్డలు సర్దుకుంది. మరో అయిదు నిమిషాల్లో ఆ ఇల్లు విడిచింది ఎవరితో ఏమి మాట్లాడలేదు. ఆమె వెనకనే తలుపులు మూసుకున్నాయి!

(ఇంకా ఉంది)

ఒంటి నొప్పా? అయితే తీసుకోండి ఒక గ్లాసెడు నీళ్లు






మరియు ఒకే ఒక


సారిడన్

(ట్రేడ్ మార్కు) 'రోష్'

(RP.2150)



టిఐ మిల్లర్
డైనమో ల్యాంపు సెట్లు.



(● 12 వోల్టులు మరియు 6 వోల్టులలో లభ్యం కాగలవు. మీకు కావలసిన దానిని ఎన్నుకోండి.

- భారీ వర్షంలోగాని, దట్టమైన మంచులోగాని ఎట్టి వాతావరణంలో నైనా నిశ్చలమైన, ప్రకాశవంతమైన వెలుగును ప్రసరింపజేయగలవు.
- వీనికి అమర్చబడిన డైనమో బాహాటమైన శక్తిని చేకూర్చగలదు. బ్యాటరీ మార్చవలసిన అవసరంలేదు.
- పూర్తిగా క్రోమియంప్లేట్ చేయబడినవి. చూపులకు నదురైనవి. దొంగిలించుట సులభసాధ్యంకాదు.

మిల్లర్ డైనమో ల్యాంపు సెట్టునే ఎన్నుకోండి. ఆయుష్కాలపర్యంతం ఎట్టి శీతోష్ణస్థితిలోను బహు చక్కగా పనిచేయగలవు.

మిల్లర్ వెలుగునిచ్చి దారిని చూపగలదు.

MILLER

టిఐ మిల్లర్ లిమిటెడ్, మద్రాసు 600 053.
(ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌వారి ఒక ఉప సంస్థ)

FDS·TIM2703 TEL.

ఎలక్షన్లొస్తున్నాయ్

గోపరాజు రంగారావు



అది ఏ ఆఫీసు? ఎక్కడున్నది? వగైరాలు అడగకండి. దేశంలోని అనేక ఆఫీసుల్లాగానే ఒక పెద్ద ఆఫీసది. వాళ్ళకి యూనియన్లున్నాయి. సహకార సంఘాలున్నాయి. కోపరేటివ్ క్యాంటీన్లున్నాయి. వాటికి కమిటీలున్నాయి. ఏడాది-ఏడాది ఎంక్షన్లు, ప్రచారాలున్నాయి- ఖర్చులున్నాయి.

ఎల్లారావు, పుల్లారావులున్నారు. శాస్త్రి, శర్మ, అవధాన్లున్నారు అమర్, అక్బర్, ఆంథోనీలున్నారు. రెడ్డి, నాయుడు, రాజా, కూడ ఉన్నారు. 'ఆ' లోచన 'ఆ'లోచన, 'కుమారి', 'మణి'లున్నారు.

ఎప్పట్లాగానే ఏ 'ఎల్లారావో'-'పుల్లారావో' క్యాంటీను ప్రెసిడెంటుగా పోటీ లేకుండా ఎన్నికయ్యుంటే గొడవేలేదు. ఈ సారి అలా జరగలేదు. కనుకనే ఆ విషయం యింత దూరం వచ్చింది.

ఉద్యోగాల్లో చేరిన మరుక్షణం నుంచి 'ఎ' అండ్' 'పి' రావులు ఉద్యోగుల వెల్ ఫేర్ కోసం కంకణం కట్టుకొన్నారు. చెట్టాపట్టా లేసుకొని పదవులు పంచుకొన్నారు. ఎంతో ఆదర్శప్రాయంగా సేవలు చేస్తున్నారింతవరకు.

కారణం తెలీదుకాని ఈసారి మాత్రం పోటీకి తలబడ్డారిద్దరూ.

దాంతో, ప్రక్కవాడి చావు బతుకులతో ప్రమేయం లేకుండా కాగితాల్లో తలలు దూర్చి పనులు చేసుకొనే లోకం చిక్కుల్లో పడింది- ఎవరిని ఎన్నుకోవాలో తెలియక.

ఎల్లారావొచ్చి "క్యాంటీను ప్రెసిడెంటుగా నే నుంటా" నంటే తలూపారు జనం.

మర్నాడు పుల్లారావొచ్చి అదేమాటంటే దానికీ బుర్ర లాడించారు ఆనవాయితీగా.

రెండోసారి ఎల్లారావొచ్చి తన పోటీ గురించి వివరిస్తుంటే ఏదోలే అనుకొన్నారు. కానీ పుల్లారావు కాగితాలు కొట్టించి పంచుతూ వచ్చేసరికి కనుబొమ్మ లెగరేసి తలలు గోక్కోటం మొదలుపెట్టారు జనం.

ఆరోజు

కాస్త తీరిక చిక్కేసరికి శర్మకి ఈ విషయంలో ఆరా తీద్దామనిపించింది. చిటికె వేసి, సీట్లోంచి లేచి ఎవరో ఒకరు దొరక రాన్న ధీమాతో క్యాంటీనుకేసి బయలు దేరాడు.

చెట్టుక్రింద సీతాపతి, రెడ్డితో ఎల్లారావున్నాడు. "రా గురూ" అని నలుగురూ కలిసి క్యాంటీన్లోకి దూరారు.

మరోచెట్టు క్రింద సిగరెట్టు కాల్చుకొంటున్న పుల్లారావిది చూసి కలవరపడ్డాడు వింతో.

రెడ్డివచ్చి సీట్లో కూర్చొని కలం తీసే లోగా "మార్నింగ్ రెడ్డం"టూ ప్రక్కకు చేరాడు పుల్లారావు.

"కాస్త మాట్లాడాలి, కాఫీతాగొద్దాం"

"ఇప్పుడొద్దులే, సంగతేమిటని" రెడ్డడిగాడు.

"బిజీగున్నట్లున్నావు, తరువాత మాట్లాడుతానులే"నని లేచాడు పుల్లారావు సీట్లోకూర్చోబోతున్న ఎల్లారావిది చూశాడు.

మరోకొన్నిలాంటి సంఘటనలే జరిగాయి, మరో రెండు, మూడు రోజులలో.

ఒకరోజు-

"లాస్టుటరం ప్రెసిడెంటువిగా ఈసారి నాకు ఛాన్సివ్, మళ్ళీ నేనడగనని" పుల్లారావంటే "కాదన్నాడు ఎల్లారావు" అని డిక్లేర్ చేశాడు సుబ్బారావు.

"కరెక్ట్, ఎప్పుడూ వాడేనా?" అవధాన్ల సమర్థన.

"కంటిన్యూ అవుతే తప్పేమిటోయ్" రెడ్డి సవాల్ విసిరాడు.

ఎలక్షన్లొస్తున్నాయ్

'వాడు తడిపొడని—అలా మాట్లాడకురెడ్డీ'

"భస్—నోర్ మూయ్—నువ్ మాత్రం తక్కువా? "మీరిద్దర్నీ "ఈగిల్"లో చూడ్డానేను"

ఈ విధంగా సాగింది చర్చ.

చివరకిది సమస్యగా వచ్చి అందర్నీ వడ్డది.

చిన్నదేకదాని నిర్లక్ష్యంచేసేసరికి గజ్జిలా విగపాకింది ఆఫీసంతా.

"ఎ" క్యాంపు—"పి" క్యాంపులు తెరిచారు. ఆ సందర్భములో కాఫీలు—'కోకో' కోలాలు పంచారు.

ప్రొద్దుపోయిందాకా లైట్లు వెలగటం మొదలైంది ఆఫీసులో. ఎదురు ఇరానీ హోటల్లో "చా"కు గిరాకీ పెరిగింది.

మొత్తానికి కొద్దికొద్దిగా జనం చేరటం ఆరంభమైంది రెండు క్యాంపుల్లోను.

మరో రోజు సాయంత్రం—

విల్సారావ్ పార్టీ బిస్కట్ల ప్యాకెట్లతో స్టాఫ్ యిండ్లకు బయలుదేరారు.

"పి" పార్టీకిది తెలిసి "రేషన్"లో లభ్యమయ్యే చక్కెర తలాకాస్త పంచి ప్రచారాన్ని న్యూట్రల్ చేశారు.

'ఎ' వాళ్ళు రంగు, రంగుకాగితాలు వేయిస్తే

'పి' వాళ్ళు ఆర్టుపేపరు మీద అందంగా కొట్టించారు. అది చూసి 'ఎ' వాళ్ళు కాగితాలు అత్తర్లో ముంచి పంచారు.

ఎందుకయ్యా మీకీ తగాదాని ఎవరైనా అంటే...

"క్యాంటీనంతా తెగతిన్నాడు.—ఎక్కడ బైటపడి పోతుందోనని వాడి భయం" అనివకరంటే

"లేదు"— క్రితంసారి చేపట్టిన బృహత్ పథకాలు పూర్తికాలేదు—అవి పూర్తి చేసి విరమించు కొంటానంటాడు రెండోమనిషి.

ప్రచారం జోరుపుంజుకొంది.

"వాదీ — మీదీ ఒకే కులం బ్రదర్"

"మన దొకే జిల్లా కద గురూ"

"మీ బామ్మరిది, మా బామ్మరిది ఒకే చెర్లో ఈతలు కొట్టారు గురూ"

ఇలా సాగింది ప్రచారం.

ఏ లింకు దొరక్కపోతే—

"మనిద్దరి జుట్లు రంగొకటే. అని వకరంటే

'వీదీ, వాదీ బట్టతలే కదోయ్' మరొకరు.

ఫ్లాస్కులో కాఫీ వకరు పంపితే, లంచ్ టైములో "ఫాంటాలు" మరొకరు పన్నాయి.

'కాదన్న' వారికి 'ఈగిల్'లో సమ్మానం.

సీట్లోనే కాదు, ఇక్కడా 'బిజినెస్' వుందని కొందరు బేరాలు మొదలెట్టారు.

కొందరు రంగు కాగితాలు పిల్లలాడుకోవడానికి, ఫైళ్ళలో ఫ్లాగులకు పనికొస్తాయని పోగేసున్నారు.

రేపెలక్షన్ అనేసరికి, రోహిణిలో మిట్ట మధ్యాహ్నం విజయవాడలా వుంది ఆఫీసు వాతావరణం.

రాత్రి తెల్లవార్లూ దీపాలు వెలిగాయి.

శర్మ యింట్లో ఆబ్దీకం. అందుకని రాలేడేమోనని ఒక ముఠా బ్రాహ్మణ్ణి యిన్ఫ్లూయన్స్‌చేసి, తొందరగా శర్మని ఆఫీసుకు పంపే ఏర్పాట్లు కావించారు

రాత్రి దెబ్బకు 'హ్యాంగోవర్'తో వున్న నాయుడికి 'టాక్సీ' ఏరేంజి చేశారు వేరొకరు.

అప్పారావు కుర్రాడికి జ్వరమొస్తే ఆసుపత్రికి వెళితే ఆలస్యం అవుతుందని, ప్రయివేటు డాక్టరుకు చూపించి మందులు కొనిచ్చానని 'పాతిక' రూపాయలు పుచ్చుకొన్నాడు ఒక కార్యకర్త వక పార్టీ వద్ద.

ఇలా యిలా లాస్టు అవర్ ఏరేంజిమెంట్లు ఎన్నో జరిగాయి. నోట్లు కట్టలు విడిపోయాయి.

ఇంతకీ తెల్లవారదనుకొన్న రాత్రి, చివరకు వెలుగు చూసింది. రెండు ముఠాలు ఆయత్తమవుతున్నవి యుద్ధానికి.

ఆకాశవాణి ఆవులించి వార్తా ప్రసారం ప్రారంభించింది. అనివార్య కారణాలవల్ల అత్యాయిక పరిస్థితి ప్రకటించి, ప్రజలకున్న ప్రాథమికహక్కులను భోంచేసింది ప్రభుత్వం. దాంతో యిలాంటి వాటి అన్నిటికి స్వస్తి పలికింది.

గాలి పోయిన బుడగల్లాగా, విలవిల్లాడుతూ కూలబడ్డారు 'ఎ' అండ్ 'పి'రావులు.

ఈ పదిరోజుల నుంచి కట్టలు కట్టిపెట్టిన ప్రజాకార్యాలు పరిష్కరించటానికి ఆయత్తం అవుతున్నారు తమలో తాము పరిష్కారానికి రాలేని వైట్ కాలర్ మహాశయులు.



వంటలు

బంగాళదుంప — జంతికలు

కావలసిన వస్తువులు :— బియ్యం — 3 పావుశేర్లు. బంగాళాదుంపలు - అరకిలో నూనె లేక డాల్డా అరకిలో, తగినంత ఉప్పు. ముందు బియ్యం శుభ్రపరచి, నానబోసి, వడకట్టుకొని, తరువాత మెత్తగా పిండి దంచుకోవాలి. ఆటు తరువాత బంగళా దుంపలను మెత్తగా ఉడకబెట్టి, పై తొక్కను తీసివేయాలి. ఈ దుంపలను దంచి ఉంచుకున్న వరిపిండిలో వేసి మెత్తగా పిండి చేస్తు కొద్ది కొద్దిగా నీళ్ళుపోస్తూ దుంపలు, పిండి అంతా కలిసి ముద్దలాగ అయ్యేటట్లుగా అంటే జంతికల పిండిలాగ కలపుకోవాలి! ఇలా పిండి కలిపేటప్పుడే తగినంత ఉప్పు కూడా వేసుకోవటం మర్చిపో కూడదు.

ఆ తరువాత బాణలిలో నూనె పోసి పొయ్యిమీద పెట్టాలి. నూనె కాగిన తరువాత తగు మాత్రం పిండి ముద్దను తీసుకొని, జంతికల గొట్టంలో పెట్టి, మనకు కావలసిన సైజులో జంతికలను ఒత్తు(పిండు)కోవాలి! ఇవి దోరగా వేగిన తరువాత తీసివేసుకోవాలి!

— తిరుపూరు వీరాదేవి

గులాబీ హల్వా

ఈ హల్వాకు కావలసినవి పెద్దసైజు ఎర్రగులాబీ పూలు పది, పంచదార రెండు కప్పులు, పాలు ఓ కప్పు, ఏలకులు ఐదు, జీడిపప్పు పది పప్పులు, కిస్‌మిస్ పది.

ముందుగా గులాబీ పూవులను రేకులుగా విడదీసికోవాలి. స్టౌమీద దళసరి గిన్నె పెట్టి నెయ్యి కొద్దిగ వెయ్యాలి. నెయ్యి కాగాక జీడి పప్పులు దోరగా వేయించి తీసికోవాలి. అలాగే కిస్‌మిస్ కూడా దోరగా వేయించాలి. తరువాత గులాబీ రేకులు వేయించాలి నేతిలో. రేకులు వేగగానే పాలు, పంచదార పోసి, సన్నని సెగ మీద మరగనివ్వాలి.

మెల్లగా గులాబీ రేకులు ఉడుకుతూ పంచదార పాకానికి వస్తుంది. తీగ పాకం రాగానే క్రిందికి దించి, మెత్తగా దంచిన ఏలకుల పొడి చల్లి, నెయ్యి రాసిన పళ్ళెంలోకి తిరగదీసి చల్లార నివ్వాలి. పళ్ళెంలోకి తీసాక వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్ అద్దాలి.

ఈ గులాబీ హల్వా చూడటానికి అందమే గాక తింటే ఆరోగ్యము కూడా!

— ముద్దా సరస్వతి

సగంలో ముగింపు

ప్రయాగ రామకృష్ణ

జీవితం చిత్రంగా వుంటుంది. సాఫీగా రాచబాట వెంట సాగుతుందనుకున్న జీవితం చివాల్న పక్కవీధిలోకి మళ్ళుతుంది. ఎందుకో తెలీదు. అర్థంకాదుకూడ ఎప్పుడు ఏమవుతుందో. పడుతూ లేస్తూ పరుగులు తీస్తూ 'కారేరాజులు రాజ్యముల్ గాలింపరే గర్వోన్నతిన్ పొందరే వారేరీవాడు పేర్లైనన్ గలదే' చిన్నప్పుడెప్పుడో చదువుకున్నాను. జీవితం యెప్పుడూ ఒకేలా వుంటుందను కోవడం కూడ పొరపాటే. బతికినన్నాళ్ళూ జీవితాన్ని లెక్కచేయకుండా తిరిగారు నాన్న. ఆయనకు పది పన్నెండెకరాల ఆస్తి, పెద్ద మండువా లోగిలి. అధికారం, హోదా అన్నీ వుండేవి.

కాని ఎన్నాళ్ళు ? బెల్లం వుంటేనే ఈగలుండేది ! ఆస్తి పోయింది. ఆస్తితో పాటే ఆయన చుట్టూరా తిరిగిన బంధువులు స్నేహితులు కూడ పోయారు.

ఆస్తిపాస్తులు పోయినతరువాత ఆయన్ని అందరూ చీడపురుగులా చూసారు అయిన వాళ్ళు, కానివాళ్ళు కూడ. చెప్తే వినలేదన్నారు. బాగుపడేగీత ఆయన మొహాన లేకపోయిందన్నారు.

అంత దుఃఖంలోనూ నవ్వొచ్చింది కృష్ణకి ! ఇంకా అక్కడ ఓ క్షణం కూడ వుండబుద్ధికాలేదు. గదిలోకి వెళ్ళి సూట్‌కేసులో బట్టలు సర్దుకుంటుంటే వెనకగా వచ్చి అడిగింది కాదంబరి–'ఎక్కడికి ప్రయాణం ?' అని.

ఏం మాట్లాడలేదు కృష్ణ !

దగ్గరగావచ్చి భుజంమీద చెయ్యివేసింది. 'నేనుండి చేసేదేముంది. వెళ్ళిపోదామను కుంటున్నాను.'

–'అదే ఎక్కడికని ?'

–'ఆలోచించలేదు.'

–'నేనూ వస్తాను నీతో'


'వద్దు. నువు రావాల్సిన పనిలేదు.'

(గత సంచిక తరువాయి)

'ఏం ఎందుకు వీల్లేదు ?'

కృష్ణ జవాబివ్వలేదు !

–అక్కయ్య బావగారు ఇంకా నిడగవదో బంధువులు చాలా మందున్నారు ఇంట్లో. తన అవసరమేంలేదు. అమ్మతో కూడ అదే అన్నాడు. 'నీ ఇష్టం' అని వూరుకుంది. తీరా అక్కడనుంచి కదిలి వెళ్ళబోతుంటే కన్నీరు నిండిన కళ్ళతో తన వంక చూసి 'నాకు తెలుసు కృష్ణా ! నువు చిన్నవాడివి. నీ వయసుకు మించిన బాధ్యతలు, బరువులు ఎన్నో నీ భుజాన వేసి, నిన్ను పెద్దవాడ్ని చేసి మీ నాన్న పోయారు. నేనేం చేయను చెప్పు' అని బావురుమంది. చెప లేనంత దిగులు ఉదయం ప్రయాణం బావగారొచ్చి వర్రీలో వున్నావుకదా నువ్వన్నట్టు కాస్త ప్లేస్ ఛేంజ్ చేస్తే బాగుంటుందని' సరే అన్నాను. నాలుగురోజుల్లో వచ్చేయాలినువ్వు



పెద్దకథ

హార్లిక్స్



ఆరోజుకు ఆరోజు రోగనివారణ శక్తిని పెంచి ఆరోగ్యాన్ని కాపాడే పౌష్టికాహారం.

హార్లిక్స్ నిత్యం సేవించినట్టయితే, మీ కుటుంబానికి రోగాలు రాకుండాతట్టుకునే శక్తి పెరుగుతుంది. వారికి సంపూర్ణ-మయిన ఆరోగ్యం చేకురుతుంది. ఆరోగ్యం మహాభాగ్యం.

హార్లిక్స్. ప్రపంచం అంతటా డాక్టర్లు సిఫార్సు చేసేది ఇది ఒక్కటే, మీకు అత్యధికంగా పుష్టి ఇచ్చేది ఇది ఒక్కటే ఎందుచేతనంటే ఇందులోను సంపన్నమయిన స్వచ్ఛమయిన పదార్థలు, అపూర్వమయిన హార్లిక్స్ పద్ధతి ప్రకారం సమ్మిళితమితాయి. దీనివల్ల వీటి సహజ సద్గుణాలు నష్టంకావు. అవి సులువుగా జీర్ణం అవుతాయి.
అందువల్లనే సుచిత్ర హార్లిక్స్‌ని తన కుటుంబ జీవితంలో భాగంగా చేసుకుంది.

సుచిత్ర మొస్తరుగానే మీరుకూడా మీకుటుంబానికి ప్రతిరోజు హార్లిక్స్ ఇవ్వండి వారు ఆరోగ్యంగా, బలంగా పెరగడం మీకు కనబడుతుంది.

"హార్లిక్స్ ప్రధానమయిన పుష్టి సాధనం. మీకుటుంబంలోనివారికి వ్యాధులు రాకుండా తట్టుకునే శక్తి పెరిగేందుకూ వారు ఆరోజుకారోజు ఆరోగ్యంగా, చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను సిఫారుసు చేస్తున్నాను"



హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్.

Hx4548-TAL-1

చాల విషయాలు సర్దుబాటు చేసుకోవల్సిన వున్నాయి' అన్నారు.

అన్నింటికీ తలూపాడు. ఎవర్నీ రావద్దని తనొక్కడే స్టేషనుకు బయలుదేరి వెళ్ళాడు. కాని తను వెళ్ళేటప్పటికే కాదంబరుందక్కడ. బండీ బయలుదేరుతుంటే కాదంబరన్నమాట : "కృష్ణా! నువ్వొచ్చేవరకూ ఇలాగే నిన్ను నా చూపుల్తో దగ్గరకు తీసుకుని కళ్ళల్లో నిలుపుకుంటాను."

గార్డు విజిల్ వేసాడు. గాలిలో పచ్చ జండా వూగుతోంది!

కంటికి కనిపించనంత దూరం వెళ్ళేవరకూ కాదంబరి అక్కడే అలాగే నిలబడింది. కంట్లో బొగ్గునలుసు పడింది. కన్నీళ్ళు తిరిగాయి. తరువాత మసక మసకగా తేలిపోయింది కళ్ళ ముందు బొమ్మ. ఐనా, కాదంబరికి దూరంగా వెళ్ళిపోతున్నానేమిటి ... ఎందుకీ తొందరపాటు ... కాదంబరి ఎదురుగావుంటే అదో ఆనందం. ఓ చిత్రమైన అనుభూతి. గొప్ప స్పందన. ఆ స్పందనకి చివర యిదమిద్ధంగా 'ఇదీ' అని చెప్పలేని వొక అనుభవం. ఆ అనుభవాన్ని కాలదన్నుకుని ఎందుకు పారిపోతున్నట్టు.

పదే పదే కాదంబరి గుర్తుకొస్తోంది.

ఉదయం స్టేషనులో కొన్న పేపరు యింకా అలాగే వుంది చదువుదామని తీసాడు. ఆదిలోనే హంసపాదు. పేపరంతా ఉద్రిక్తతే. ప్రోత్సాహకరమైన న్యూసేమీ వుండటంలేదీమధ్య అనుకున్నాడు.

సగంలో ముగింపు

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా పని చేస్తున్న వొకాయన గుండెపోటు వచ్చి హఠాత్తుగా మరణించార్ట. హైద్రాబాద్‌లో వుంటున్న తల్లిదండ్రులకీ విషయం తెలిసి వెంటనే రైల్లో బయలుదేరి వెళ్ళారు. దోవ పొడుగునా భర్తను, కూతుర్ని సముదాయిస్తూ వెళ్ళిందట లెక్చరర్‌గారి తల్లి. ఇంటికి వెళ్ళేంతవరకూ ఆవిడ గుండెనిబ్బరంతో వున్నార్ట. కాని, కొడుకు మృతదేహం చూడగానేమాత్రం ఆమె దుఃఖభారం ఆపుకోలేక శవంపై కుప్పకూలిపోయింది. ఆమె స్పృహకోల్పోయిందని బంధువులనుకున్నారు. కాని, ఆవిడకూడ ప్రాణాలు వదిలినట్టు తరువాత డాక్టర్ చెప్పార్ట. పేపర్‌వాళ్ళు బాక్స్‌కట్టి మరీ వేసారు.

పొద్దుటనుంచీ మనసంతా అస్తవ్యస్తంగా వుంది. దానికితోడు యిలాంటి వార్తలు. అసలే అతను చాలా మెత్తని మనిషి! సూట్కేసులోంచి ముద్దుపళని రాధికా సాంత్వనం తీసాడు చదువుదామని. రాధాదేవితో కృష్ణుడు చేస్తున్న రొమాన్స్ చదవడంలో మనస్సు లగ్నమైంది. ప్రాణానికి హాయిగా వుంది. ఆకలిదప్పులు, చావులు, కన్నీళ్ళు, హత్యలు అన్నీ మర్చిపోయాడు!

తిరుపతి స్టేషనుకు సావిత్రి, తన ఫ్రెండ్సెవరో ఇంకో యిద్దరూ వచ్చారు. 'బాగున్నారా' అంది చూసీ చూడగానే కళ్ళింతచేసుకుని.

నాన్న పోయినట్టు తెలీదింకా సావిత్రికి! చెప్పలేదు కృష్ణ.

తలాడించి వూరుకున్నాడు; బాగానేవున్నాను అనే అర్థం వచ్చేటట్టు. సావిత్రి బాగా చిక్కిపోయింది. అదే మాట పైకన్నాడు తను.

'వేళ్టికి తిండీతిప్పలు ఏమీ వుండవండీ. చెప్తే కోపం పైగా.' రిపోర్ట్ చేసింది తన స్నేహితురాలు.

కళ్ళతో కోప్పడింది సావిత్రి.

'అబ్బె. అదేం లేదు లేండి. అసలు మీరే చిక్కిపోయారు. అదేమంటే ఆఫీసో ఆఫీసు ఎప్పుడూను.'

నవ్వాడు. ఏమనాలో తెలీక!

'అన్నట్టు మరిచిపోయాను తన పేరు సుధ... నా క్లాస్‌మేట్. ఈయనగారి పేరు వర్మ; మా యూనివర్శిటీలోనే రీసెర్చ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ప్రేమెక్కువై పెళ్ళి చేసుకున్నారీ మధ్యే' అంది సావిత్రి కృష్ణకు వాళ్ళిద్దర్నీ పరిచయంచేస్తూ.

ముచ్చటగా వున్నారిద్దరూ.

నమస్కారం ప్రతినమస్కారం రెండూ అయ్యాయి.

'మీగురించి యెప్పుడూ చెప్తూవుంటుంది సావిత్రి.'

'ఏమని.'

'ఏమనో తరువాత చెప్తాను. ముందు పట్టాలుదాటి బయటకు పోనివ్వండి.'

పోర్టర్‌ని సామాన్లు తీసుకోమని వాళ్ళు నలుగురూ బయటకొచ్చారు. రణగొణధ్వని రాళ్ళవాన తగ్గింది కొంచెం. ఆటోలు వెతుకుతుంటే కృష్ణ వర్మగారికి కారుందని చెప్పింది సావిత్రి. విన్నట్టున్నాడు ఆయన నవ్వుతూ 'మహాపచారం కాదనకండి దాన్ని. కళ్ళు పోతాయి. అప్‌హిల్స్‌కి వెళ్ళే టూరిస్ట్ బస్సు నయం దానికన్నా' అన్నాడు. నవ్వుకున్నారు.

*   *   *

కృష్ణ అక్కడున్న నాలుగురోజులు సావిత్రి, సుధ యిద్దరూ క్లాసులకు ఎగనామం పెట్టారు. కబుర్లు చెప్తూ కూర్చున్నారు. ఒకరోజు కొండమీద కోవెలకు వెళ్ళారు. ఎంత ఆనందం, మనస్సుకి యెంత సంతృప్తి ... అక్కడ ఆ గాలిలో యెంత సుగంధం, యెంత పవిత్రత ... మనల్నోరకమైన సెంటిమెంటు ఏడిపిస్తూ అలా వుంటుందో, లేకపోతే అక్కడా వాతావరణమే అంతో తెలీదుకాని నిజానికి గొప్పగావుంది అక్కడ !

ఆరోజున ఉత్సవ విగ్రహాలకు వేడుకల్ట. కింద కోనేరు దగ్గర స్నానాలు, పూజలు, పునస్కారాలు.

చక్రతీర్థం అనో ఏమో అంటార్ట దాన్ని. ఎగువ తిరుపతి బోసిపోతోంది. పైనెవరూ లేరు అంతా దిగువనే వున్నారు.

'అదృష్టవంతులం' అంది సావిత్రి.

ఎవరికో ఫోన్‌చేసి ఇమీడియట్‌గా దర్శనం అరేంజ్ చేస్తానంది. వద్దన్నాడు కృష్ణ.

అదేమన్నట్టు చూసింది. చెప్పక తప్పిందికాదు. నాన్న పోయారు. ఇంకా అక్కడ వుండలేక యిటు పారిపోయి వచ్చాను. సావిత్రి మాట్లాడలేదు. కాని కళ్ళల్లో తడి స్పష్టంగా కనిపిస్తోంది !

కాలెక్కి కిందకు దిగొచ్చేసారు. ఆ సాయంత్రం అలా వీధిలో కెళ్ళొద్దాం అన్నాడు కృష్ణ. సావిత్రి సరే అంది. సుధేమనుకుందోమరి 'మీరు వెళ్ళిరండి. మీరొచ్చేవేళ్టికి హాట్ హాట్‌గా భోజనం తయారు చేస్తాను అంతా కలిసి భోంచేద్దాం. భోజనానికి యిక్కడకే రండి' అంది.

సరేనని యిద్దరూ బయటకొచ్చారు.

టాక్సీలో ఎక్కుతూ యూనివర్శిటీకి పోనివ్వు అంది. సావిత్రి ప్రీవియస్ ఫస్ట్ రాంక్‌లో పాసైంది. ఫైనల్ కూడ రేపు వచ్చే మార్చితోనో, ఏప్రియల్‌తోనో అయిపోతుందంది. తనకింకా చదవాలనిలేదుట. డాడీ మాత్రం ఒప్పుకోవడంలేదు. రీసెర్చ్ చెయ్యమని ఒకటే గొడవ. ''ఏమో బాబూ ! నాకు మాత్రం బోర్‌కొడుతోంది వెధవ చదువు'' అని బుంగమూతి పెట్టింది

'పోన్లే ఆకాస్త పీహెచ్‌డీ కూడా చేసెయ్యకూడదూ ఆయనకోసం. పాపం సంబరపడి పోతారు.'

'అవును ఎందుకు చెయ్యకూడదు ? అది చేసిన తరువాత రోమియో జూలియట్‌లు యెలా ప్రేమించుకున్నారో యెలా వచ్చారో కూడ తెలుసుకోవాలనుంటుంది. దానిమీద కూడా థీసీస్ సబ్‌మిట్ చేస్తే సరి.'

'అలాకాదు.'

'మరెలా. దీనికి అంతెక్కడో చెప్పండి. అలా మీరు, వాళ్ళు చెప్పినదానికల్లా తలాడిస్తూ యింక బతకలేను. నాకూ వ్యక్తిత్వం వుంది. నాకూ ఆశలున్నాయి.'

కృష్ణ ఒక్క క్షణం ఆవిడ కళ్ళల్లోకి చూసాడు.

'లేదులేండి యింక ఈ చదువులు సంధ్యలు భరించే ఓపిక పోయింది నాలో. ఈ నాలుగు నెలలూ ఆగి ఎక్కడైనా ఉద్యోగం దొరికితే చేద్దామనుకుంటున్నాను' అంది.

తనేం మాట్లాడలేదు. 'అవునూ యింకా యెన్నాళ్ళిలా ?' వున్నట్టుండి అడిగింది. ''ఇప్పుడేమైంది ?'' అని. ''పెళ్ళి చేసుకోరా ఏమిటి ?'' అంది — ఇద్దరిమధ్యా మౌనం.

చెప్పులువిప్పి వెనక్కి ముడుచుకు కూర్చుంది సావిత్రి. పాదాలకి గడ్డి చల్లదనం తెలుస్తోంది. కృష్ణకూడ సావిత్రి వేపు కాళ్ళు చాపి, చేతులమీద వెనక్కి వాలి కూర్చున్నాడు. దూరంగా యెవరో ఇద్దరు పిల్లలు బంతాట ఆడుకుంటున్నారు.

త్వరలో

ఆకర్షణా
వ్యామోహమూ

ప్రారంభం!

ఒకసారైతే అది ఇద్దరినీ దాటుకు వెళ్ళిపోయింది, వాళ్ళలో వొకళ్ళు విసిరిన విసురుకి.

నిశ్శబ్దం భరించలేకుండా వుంది సావిత్రి

'చెప్పరేం నేనడిగినదానికి సమాధానం.'

'అబ్బె. ఏంలేదు. ఇప్పటినుంచే యెందుకా అని అంతే...' నీళ్లునమిలాడు కృష్ణ.

ఇదివరకెప్పుడు ఇలాంటి ప్రశ్నలు రాలేదిద్దరి మధ్య. నిజానికి యింత మొహమాటపడిపోయింది కూడా లేదు. ఎన్ని గంటలు కబుర్లు చెప్పుకున్నా అవేవీ యింత ఇబ్బందిపెట్టేవికావు. ఏరు మీద పూరుమీద సినిమాలమీద కథలమీద ... అలా కులాసాగా కబుర్లు చెప్పుకునేవారు. అలాంటిది ఇప్పుడు తూచి తూచి మాట్లాడాల్సొస్తోంది. చీకటిపడుతోంది. లేచారిద్దరూ.

'ఇంటి దగ్గర అమ్మ వొక్కరే వున్నారా' రోడ్డుమీదకు నడుస్తూ అడిగింది సావిత్రి

''లేదు. అక్కయ్య బావ పిల్లలు కూడా వున్నారు.''

ఇంకేం మాట్లాడటానికి తోచలేదు సావిత్రికి.

ఇంతకుముందులాలేదు కృష్ణ. గతంలో యిలాంటి యిబ్బంది, ఈ రకమైన బరువు చిరాకు విసుగు తనెప్పుడూ చూడలేదు. సావిత్రికి బాధగా వుంది. తలొంచుకుని నడుస్తున్నారిద్దరూ. మాటల్ని గొంతు మింగేసినట్టు యిద్దరిమధ్య నిశ్శబ్దం. బస్ టెర్మినస్ దగ్గర కొచ్చి ఆగారు. పలచని చీకటిలో సావిత్రి నీలికళ్ళు కృష్ణ వంక చూసాయి.

'కృష్ణా' నెమ్మదిగా పిలిచినట్టు.

'చెప్పు.'

నా మాట విని హాయిగా పెళ్ళి చేసుకోండి. మీ బాధ్యతల్ని బరువుల్ని పంచుకునే మరో మనిషి కావాలి మీకిప్పుడు.

అక్కయ్య బావ కూడా ఇదే మాటన్నారు చాలసార్లు. కొత్తగా ఏం అనిపించలేదు. మరో నాలుగడుగులు వేసారిద్దరూ.

'సావిత్రీ ! నీకో మాట చెప్తాను. జీవితంలో బతికేది మనం క్షణమే అయినా తృప్తిగా బతికి హాయిగా చావాలన్నది నా సిద్ధాంతం. నాతో జీవితాన్ని పంచుకోవడానికి వచ్చే మనిషికి నేను అష్టయిశ్వర్యాలు యిచ్చినా యివ్వకపోయినా జాజిపూలకు, జాకెట్‌ముక్కకు కూడా రేపని వాయిదా వేయకూడదు. బతుకంతా 'పూబి' చేసి తనను కూడ అందులో దించేయడం యిష్టంలేదు నాకు. చదువుకున్న నేరానికి నాకో సంస్కారం ఏడ్చింది కనుక చెప్తున్నాను. క్షణకాలం సుఖానికి ఆడదాని మెళ్ళో మూడుముళ్ళూ వేసి ఆ క్షణాలు కాసినీ మాయమయ్యాక అది ఏడుస్తూకూర్చుంటే చూచి ఓర్చుకునే స్తోమతకాని గుండెధైర్యంకాని లేదు నాకు.'

''ఏడుస్తూ కూర్చుంటుందని ముందరనుంచే యెందుకు దీవించాలి మీరు ?''

''.........''

సావిత్రి క్షణం మౌనంగా వుండిపోయింది. ఎంత మంచివాడితను. నల్లరాతి మీద నగిషీలు చెక్కినట్టు ఇంత నాజూకుతనమేమిటతనిలో. మరీ యింత సెన్సిటివ్‌గా వుండకూడదు, అందులోనూ మగవాళ్లు... 'మీవన్నీ ఉత్తుత్తి భయాలు' అంది.

''లేదు. నిజం చెప్తున్నాను. నిజాన్ని భరించే శక్తి కావాలి'' అన్నాడు.

బస్ వచ్చి ఆగింది. ఎక్కి కూర్చున్నారిద్దరూ. ఐదునిముషాల్లో వచ్చి ఆగింది; ఇంటిదగ్గర.

సుధ ఇద్దర్నీ చూసి 'ఇంతసేపూ కబుర్లే' అని నవ్వింది.

'భోజనాలు చేద్దురుగాని లేవండి.'

'మీరు రాండి' అన్నారిద్దరూ.

'ఆయన లేకుండానే.'

'అయాం సారీ.'

'వర్మగారిని కూడా రానివ్వకూడదూ కబుర్లు చెప్పుకుంటూ తినొచ్చు.' సరే అంటే సరే అనుకుని మాటల్లోకి దిగారు. ఇంతలో బయట కారాగిన చప్పుడు వెళ్ళి వీధి తలుపు తీసొచ్చింది సుధ.

లోపలికి వస్తూనే 'ఎక్స్‌క్యూజ్‌మి. అయామ్ ఏ లిటిల్ లేట్' అన్నాడు కృష్ణవేపు తిరిగి వర్మ.

'ఫరవాలేదు. ఇంకో అరగంట కూడ

ఆక దప్పులకు యెలాగో ప్రిపేరయి వున్నారాయన. మీరు త్వరగా డ్రెస్ ఛేంజ్‌చేసుకు రండి.'

నవ్వుతూ లోపలికి వెళ్ళాడు వర్మ.

*   *   *

మరునాడు ఉదయం ప్రయాణం. మరో రెండురోజులుండి వెళ్ళమని సావిత్రి గొడవ. కాదుకూడదు అని బయలుదేరాడు కృష్ణ. బస్‌లో లక్కీగా విండో దగ్గర సీట్ దొరికింది. కండక్టర్ టికెట్స్ చెక్‌చేస్తున్నాడు. సావిత్రి సుధ ఇద్దరూ వచ్చారు బస్ వరకూ.

'ఆరోగ్యం జాగ్రత్త. అసలే అశ్రద్ధ మనుషులు మీరు '

ఇంకా ఏదో చెప్పబోతోంది. నవ్వుతూ అన్నాడు కృష్ణ 'సావిత్రీ! నాకో సందేహం ఇప్పటికీ, నువు చదువుతోంది యం. ఏ. ఫైనలా యం. బీ. బి. యస్. ఫైనలా అని. నీ ఉత్తరాలకి డాక్టర్ ప్రిస్క్రిప్షన్స్‌కు తేడా తెలీకుండావుంది నాకు.'

సుధ నవ్వింది బిగ్గరగా 'చాల్లెండి జోకులు.'

బస్ బయలుదేరింది.

ప్రయాణం మహా బోర్ అనిపించింది. టీడియస్ జర్నీ. అన్ని గంటలెపుడూ బస్‌లో కూర్చుని ఎరగడు అతను. కూర్చున్నంతసేపూ ఇంటిదగ్గర కాదంబరెలా వుందో అనే ... అసలు కాదంబరి ద్వారానే తనకు సావిత్రి పరిచయంకూడ. పరిచయం అయిన కొన్నాళ్లకే వాళ్ల నాన్నగారికి బదిలీ అయిందని వెళ్లిపోయింది సావిత్రి. వెళ్లిపోతూ వెళ్లిపోతూ అన్న మాట — 'మమతలు పంచుకునేటప్పుడు మమకారం పెంచుకునేటప్పుడు ఎవరికి ఎవరం ఏమీ కామని తెలిస్తే యెంత బాగుండండీ' అని. నిజమే. కాని తప్పదు. ఎప్పుడోప్పుడు యివన్నీ తెగిపోయేవే. సావిత్రంటే తనకు అభిమానం. గౌరవం. ప్రేమ. అన్నీనూ...

కళ్ళల్లో తడి కనిపించకుండా జాగ్రత్త

సగంలో ముగింపు

పడ్డాడు. తేలిగ్గా నవ్వి వూరుకున్నాడు. అప్పుడెప్పుడో ... ఆ తరువాత మళ్లీ యిన్నాళ్లకు ఇప్పుడు కలవడమే.

సావిత్రి చాల బుద్ధిమంతురాలు. అమ్మ వొకటికి పదిసార్లంటుందీ మాట, సావిత్రి విషయం వచ్చినప్పుడల్లా. సావిత్రి కొంచెం పొడుగెదిగింది. కళ్ళల్లో చురుకుదనం కనిపిస్తోంది. మాటలు నేర్చింది బాగా !

నిజం ఎంతవరకో తనకు తెలీదు. కాని కాదంబరే అన్నది మొన్నెప్పుడో మాటల మధ్య — సావిత్రి మునుపటిలా వుందనుకోకు. బిజీగా వుంటోందీ మధ్య. అపాయింట్‌మెంట్ ఫిక్స్ చేసుకుని మరీ వెళ్ళు ఎప్పుడు వెళ్ళినా అని. ఏదో అర్థం ధ్వనించింది. 'అచ్చా' అన్నాడు నవ్వుతూ తను. కాదంబరి కూడా నవ్వింది

— నిన్న కూడ సావిత్రి కృష్ణతో యేం అనలేదు. తనూ అడగలేదు.

కాని ఇప్పుడనిపిస్తోంది సావిత్రి వెనక బుద్ధిగా చేతులు కట్టుకుని నిలబడ్డ ఆ రాముడైయుండాలి. అతనూ వచ్చాడు తనను రిసీవ్ చేసుకోడానికి స్టేషనుకు. మూర్తిట !

అతని పేరు మూర్తని అప్పుడు తెలీదు తనకు. క్యాంపస్‌కు వెళ్ళి అంతా, క్యాంటీన్‌లో కాఫీ తాగుతుండగా సావిత్రి పరిచయం చేసింది. అతను చిరునవ్వు నవ్వాడు చేతులు కలుపుకునే మర్యాద కూడ అయింది. ఆ రోజు చాలామటుకు తన పక్కపక్కనే నడుస్తూ కబుర్లు చెప్పాడు. క్షణాల్లో కలిసిపోయాడు.

కాఫీ తాగి బయటకొచ్చాం. ముందు సుధ వర్మ సావిత్రి నడుస్తున్నారు. వెనక నేను మూర్తి.

తలొంచుకుని నడుస్తున్నవాడల్లా వెనక్కి నాలుగడుగులు వేసి 'సావిత్రి చాల సెన్సిటివ్. ప్రతిదీ గోరంతలు కొండంతలు చేసుకుని బాధపడుతుంది. ఈ మనుషుల మధ్య బతుకుతున్నాం గనుక మనమూ కొంత రాటు తేలాలి. తప్పదు. ఏమంటారు...' అన్నాడు.

ఏమంటాను ? నవ్వి వూరుకున్నాను.

సావిత్రి వెనక్కి తిరిగింది. వచ్చి మాతో కలిసింది. "తిరుపతి ఎలా వుంది ?" అంది.

'రేపు వెళ్లిపోతాను నేను' అన్నాడు కృష్ణ

"అదేం ?"

'మళ్ళీ రావల్సిన పనుందెలాగో.'

సావిత్రి ఏం మాట్లాడలేదు. మూర్తిని పిలిచి బస్ టికెటొకటి రిజర్వ్ చేయించమంది. వద్దన్నాడు. అతనికి పని పురమాయించడం యిష్టంలేక. 'ఫరవాలేదు. మూర్తేం అనుకోడు'.

సుధని వర్మని వాళ్ళింటిదగ్గర డ్రాప్ చేసి మేం హోటల్‌కు వెళ్ళాం. దోవపొడుగునా మూర్తిని గురించి యేదేదో చెప్తునేవుంది సావిత్రి. మూర్తిది మధ్య తరగతి కుటుంబంట. మనిషి మంచివాడు. కష్టపడి చదువుకుని పైకొచ్చాడు. పైపై మెరుగులు పెదాలమీది నవ్వులు చేతకావు అతనికి... ఇంకా యేవేవో చెప్పింది.

"అన్నీ విన్నాను. ఒకరిమీద మరొకరు ఎలా అనురాగాల గొడుగులు ఎత్తిపట్టుకుంటోందీ, ఎలా నీడలు కురిపించుకుంటోందీ అన్నీ అర్థమయ్యాయి నాకు. అర్థమయినప్పటినుంచీ ఎప్పుడెప్పుడు బస్ విజయవాడ చేరుతుందా అని. వెంటనే వెళ్ళి కాదంబరికీ విషయం చెప్పాలి. తనేమంటుందో చూడాలి." అనుకున్నాడు కృష్ణ.

సాయంత్రం నాలుగింటికో యేమో బస్ విజయవాడ చేరింది. ఇంటికి వెళ్ళీవెళ్ళగానే కాదంబరికి కబురు చేసాను. వస్తూనే 'తిరపతి విశేషాలేమిటని' అడిగింది. సావిత్రి గురించి చెప్తూ చాలసేపూ గడిపాను. కాని, అసలు విషయం చెప్పలేదు సడన్‌గా చెప్పి కాదంబరిని సర్‌ప్రయిజ్ చేద్దామనుకున్నాను.


తీరా చెప్పగానే 'నీ మొహంలా వుంది. సావిత్రి బిజీగా వుంటోందీమధ్య. అన్నదెందుకనుకున్నావు నేను' అని ఎదురుప్రశ్న వేసింది. తనకంతా ముందే తెలుసన్నట్టు గర్వంగా చూసింది నా వైపు. నిన్ననే సావిత్రి దగ్గరనుంచి వుత్తరం కూడా వచ్చిందిట. చూడమని తనకిచ్చింది. వద్దన్నాను. కాదంబరే చెప్పింది : కాబోయే అత్తగారికి సావిత్రంటే ప్రాణంట. అప్పుడే వలలో వేసుకుంది. మొన్నెప్పుడో వెళ్ళి వాళ్ళింట్లో ఓ రెండు రోజులు వుండొచ్చిందిట కూడ అంది.

అదృష్టవంతురాలు !

ఎగిరొచ్చిన ఓ చూపూ, దాని అవతలికొసకు చిన్న చిరునవ్వూ, దానిమీద అంటుకున్న వసంతం, విరిసిన వెన్నెల, వెన్నెట్లో ఎగురుతున్న పాలపిట్టలు, సావిత్రి; మూర్తి...


గాడ్ మస్ట్ బ్లెస్ హర్. పైకే అనేసాడు. కాదంబరీ అదే మాటంది !

[ఇంకా వుంది]



పెరుగుతున్న సంవత్సరాలు
కాల్షియం-శాండోజ్®
సంవత్సరాలు








పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి. పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది.

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు. అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి. రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్ఠమైన ఎముకలనూ రూపొందిస్తాయి. విటమిన్ సి, డి మరియు బి¹²తో పటిష్ఠం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్లల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెవీలా సువాసన ఉంది.

కాల్షియం-శాండోజ్
స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.



కాల్షియం-శాండోజ్®
గట్టిపళ్ళ, పటిష్ఠమైన ఎముకల కోసం

SANDOZ

daCunha/CS/26 TEL

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

ఎ. జె. ఎస్. — చక్రపూరు

నేను ఒకావిడను ప్రేమిస్తున్నాను. ఆవిడ నన్ను ప్రేమిస్తుందో లేదో అర్థం కావడంలేదు. ఫ్రీగా మాట్లాడుతుంది ...

★ మీ మగాళ్లతో వచ్చిన చిక్కే యిది. ఫ్రీగా మాట్లాడితే— ప్రేమించేస్తారు. మాట్లాడక పోతే అభాండాలు వేసేస్తారు. స్త్రీతో సాటి మనిషిగా ప్రేమా గీమా లేకుండా స్నేహంగా మాట్లాడ్డం ఎప్పుడు నేర్చుకుంటారు ? అందుకే కాబోలు పాతికేళ్లు వచ్చినా మగ కుర్రాడిని పయోజనుడని అనిపించదు. అదే ఆడపిల్లని చూడండి — పదారేళ్లకే — లోకజ్ఞానం కల్గి వుంటుంది.

ఎ. బి. ఎస్. — వెంకటగిరి

అమ్మా రామలక్ష్మిగారూ పత్రికలో ప్రశ్నావళి చదివి ఇంట్లో మగవాళ్ల మీదికి సమాన హక్కు అంటూ ఆడవాళ్లు ధ్వజమెత్తి వస్తున్నారు దీనికి తరుణోపాయం — మగవాళ్లని సన్యాసం తీసుకోమని సలహా యిస్తారా ? యింట్లో మమ్మలను వుండనిచ్చేట్లు లేరు

★ మీరు మరీను! చదవగానే మారే మగవాళ్లు లేనట్టే ఆడవాళ్లూ లేరు! అయినా శర్మగారూ — సన్యాసం చౌకనుకుంటున్నారా ? కమండలం దగ్గిరనుంచి కాషాయి బట్టలదాకా శిష్యురాళ్లు అమర్చాలి కద ... ఆ సుఖమో దుఃఖమో...తిట్టుకుంటూనో కొట్టుకుంటూనో— యింట్లోనే పడడం బాగుంటుంది. జీవితం పంచుకోడం అంటే 'సరిసమానంగా' అని మాత్రమే కద — నేను చెప్పేంట !

జె. బి. ఎస్. — బోడెవూడివారిపాలెం

నేను మనస్సుతో ఒకమ్మాయిని ప్రేమించాను. మరి తనువుతో ఒకమ్మాయిని ప్రేమించాను.

★ మంచిది తనువుతో ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకో — తాతల ఆస్తిపాస్తులు దక్కుతాయి. మనస్సుతో ప్రేమించిన అమ్మాయిని వుంచుకో — గొడవ వుండదు — దొరికిపోతేనే బైగమీ నేరం. లేకపోతే ఫరవాలేదు! కట్టుకున్నది నీమీద కేసు పెట్టదు — వుంచుకున్నది చెప్పకోదు. చెప్పకొన్నా ప్రేమ వివాహం అనో రిజిస్టర్ పెళ్లి చేసుకున్నామనో చెప్పకుంటుంది — దానివల్ల నీకేం ప్రమాదం లేదు —

వి. ఎస్. ఎమ్. ఎస్. — చక్రపూరు

త్యాగం ఒకరిది — ఫలితం ఒకరిది. పసితనం నుంచి గారాబంగా పెంచిన తల్లితండ్రులని పక్కకుతోసి నిన్న మొన్న వచ్చిన భార్య మాటలు వినే మగవాడినేమనాలి. కనిపెంచిన తల్లితండ్రులు ముందా ? మధ్య వచ్చిన భార్య ముందా ?

★ తమ పిల్లాడికి వయస్సు రాకుండా పెళ్లి చేస్తే — అది తల్లితండ్రుల తప్పు. భార్య కొంగుట్టుకు తిరగవలసిన వయస్సులో తల్లి కొంగుట్టుకు తిరిగే కుర్రాడున్నాడంటే — అది పెంపకంలో తప్పు. మధ్యలో వచ్చిన భార్యకంటే— తనే ముఖ్యం అనుకుంటే అదా తల్లి తప్పు. ఇక కోడలు పిల్ల తప్పొకటి వుంది — అది — తన భర్తకీ తల్లితండ్రీ తోడబుట్టినవాళ్లూ వుంటారనీ, వారిపట్ల అతనికి కొన్ని బాధ్యతలు వుంటాయనీ— గ్రహించకపోవడం.

ప్రకాశ్ — టాటానగరు

ఆకలి కోసం శరీరాన్ని అమ్ముకొనే వేశ్యకు, తిండి కోసం పరుల వస్తువులు దొంగిలించే దొంగకు వ్యత్యాసం ఏమిటి ?

★ బోలెడుంది! ఆడది తిండి కోసం పడుపు వృత్తికి దిగిందేగాని దొంగగా మారలేదు. దొంగ— సుఖం మరిగినవాడు — కష్టం లేకుండా తిండి సంపాదించేస్తున్నాడు!

జైల్లో ఖైదీ ఎప్పటికేనా విడుదల అవుతాడు. గుళ్లో దేవుడు ?

★ పాపం! నేరం చేయకుండా శిక్ష అనుభవిస్తున్నాడు.

కె. ఆర్. — అయిజ

ఏమండోయ్, మీ ఫోటో ఒకటి కావాలి. పంపుతారా ? దానికి ఏమైనా పైసలు పంపాలా ?

★ అయ్యో! అంతోటి సంఘసేవకి పైసలు కావాలా రాజుగారూ; నేను పంపక్కరలేదు. ఈమధ్య ఓ సినిమా పత్రికలో ఓ మహాచిత్రకారుడు నా చిత్రం వేశాడు — అది చాలు — మీరు ఫ్రేము కట్టించి పెట్టుకొందుకు. అది కొంపలో వుంటే దెయ్యాలేం కర్మ — గాలీ ధూళీ కూడా రాదు. ఏ తాయెత్తూ అక్కరలేదు. ఆంజనేయ దండకం కంఠస్థం చేయవలసిన అవస్థ అసలే వుండదు! తక్షణం — ఆ పత్రిక పట్టండి!

వి. వి. ఆర్. — హైదరాబాదు

ఆడదానికి క్షమ ఎక్కువ. నిజమేనా ? కోపం తెప్పిస్తే ?

★ నిజమే. ఆడది ప్రేమించినంతకాలం — క్షమిస్తుంది. కోపం అన్నిటినీ ధ్వంసం చేస్తుంది.

అవకాశం రాక బాధపడేవారికి మీ సలహా ?

★ 'పని'లాగా మారు వేషంలో వుందేమో అవకాశం కాస్త పనికూడా చేసి చూడమని!

డి. హెచ్. ఎస్. ఆర్. — ధూమంతపాలెం

మిమ్మల్ని అందరూ పొగరుగల రచయిత్రి అంటారు దేనికి ?

★ ఎవరి దురభిప్రాయం వాళ్లది — ఎదుటి వారి అభిప్రాయాలకి మనం ఎలా బాధ్యుల మవుతాం ?!

వి. జి. బి. — దొనకొండ

ఏ రైలుపెట్టెలో అయినా ఆడవాళ్లు ఆడవాళ్లకే స్థలమివ్వకుండా కూర్చున్నవాళ్లు పడుకుంటారు. ఆడవారిలోనే లేని సమానత్వం మగవాళ్లతో కోరడం హాస్యాస్పదమేమో ?

★ బోడిగుండుకీ మోకాలికీ ముడిపెడు తున్నావు భవానీ! ఆడవాళ్ల సిగ్గులేనితనం — స్థలం యివ్వవలసివస్తుందని కూర్చున్నవాళ్లు పడుకోడం; రైల్వే గార్డునో కండక్టర్నో పిలిచి — బుద్ధి చెప్పించకపోవడం సాటివారి చేతకానితనం — దీనికీ — సమానత్వానికీ సంబంధం ఏమిటి ?... మీలోమటుకు లేరా — యిలాంటివాళ్లు ?!

యు. యి. వి. — ఎమ్మిగనూరు

మేము అడిగే ప్రశ్నల నుండి మీరు ఏం గ్రహించారు ?

★ వయస్సుతో, సెక్సుతో, చదువుతో — పని లేకుండా అందరూ యిలాంటి ప్రశ్నలు సరదాగా అడుగుతారని! విజ్ఞానం—సముపార్జనం— లాంటి కబుర్లు కబుర్లేగాని — నిజంగా కోరి కాదని అవి నిజంగా కావలసినవాళ్లు— వాటిని స్వయంగానే సేకరించుకో కల్గుతారని — తెలిసింది. అంతేకాదు. నాకేదో తల వాచిపోయేటంత తెలివితేటలుండబట్టే యీ శీర్షిక నడపకల్గుతున్నానని అనుకుంటే అంతకంటే వెర్రితనం మరొకటి వుండదని నన్ను కత్తిమీద సాము చేయించడం, నన్ను రెండు తిట్టే తిట్టే తాము నాల్గు తినడం నా పాఠకులకీ సగర్వంగా గ్రహించాను.

అద్దం - అందం

— బొర్రా పాండురంగశాస్త్రి

అందం ద్వివిధం
ప్రథమం జన్మతః లిఖితం
ద్వితీయం కల్పితం !

ఏ రకమ్మైనా
ఏ కృతమ్మైనా
ఎవరి అందం
వారి కానందం !

అద్దంలో అదేపనిగా చూసుకుంటూ
కొందరు మరీ మురిసిపోతుంటారు
అంత అందంగా కన్పిస్తుందికాబోలు వారి మోము!
అబ్బే! అలా అనిపిస్తుంది, అసలు!

కాకి పిల్ల కాకికి ముద్దు
కనుక కల్పితమ్మైన అందం
ఒక్కోసారి వికృతంగా మారడం కద్దు
కనుక ఎందుకు ? ఆ పద్ధతి వద్దు !

అద్దంలో ప్రతిరూపం
ప్రతివారికి అపురూపం
ఎవరికి వారికి, అలా అదో తృప్తి
అలా కాకపోతే, జీవితమంతా అసంతృప్తే.



Nestlé
నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే
NESCAFE
instant coffee
Made from finest 100% pure coffee
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ
ప్రపంచంలోకెల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ
NSICAS-1/78 Tel

సినిమా విశేషాలు!



'రామచిలక'లో
జయలక్ష్మి,
రంగనాథ్

చిన్నప్పదేవర్ మాటలు : అంతా "వాడి" లీల !

అన్నారు, విఖ్యాత చిత్ర నిర్మాత శాండో చిన్నప్పదేవర్. ఎవరా వాడు ? ఏమిటి వాడి లీల అని అడిగాను.

''నాకు వైభవ జీవితాన్ని ప్రసాదించిన మురుగ దేవుడు. కాయకష్టం చేసి జీవితాన్ని గడుపుతున్న నేను యివాళ యింతవాడు గావడానికి వాడి లీలలే కారణం'' అన్నారు శ్రీ దేవర్.

తమిళంలో... హిందీలో చిత్రాలు నిర్మించిన శ్రీ శాండో చిన్నప్పదేవర్ తెలుగు రంగాన్ని విచిత్రంగా ప్రవేశించారు. ఎలాగో తెలుసా ? ''మొనగాడు'' చిత్ర నిర్మాత శ్రీ త్రివిక్రమరావు ''ఆట్టుకార అలమేలు'' చిత్రాన్ని తెలుగులో తీసిపెట్టే బాధ్యతను శ్రీ దేవర్‌కు అప్పగించారు.

''పొట్టేలు పున్నమ్మ'' చిత్రానికి ప్రేక్షకులు అమోఘ ఆదరణ యిస్తారని... తన ''మురుగ దేవుడు'' షూటింగు రోజునే నిర్ణయించాడేమో, అన్నారు దేవర్ ఫిలింస్ అధినేత. కాని అనుకోకుండా శ్రీ చిన్నప్పదేవర్ యిటీవల స్వర్గస్తులై చిత్ర రంగానికి తీరని లోటు కలిగించారు.

"కొండరాముడు" ప్రారంభం

సెప్టెంబరు రెండున, డాక్టర్ నాయర్ వీధిలోని దేవర్ ఫిలింస్ ఆఫీసును డజను కార్లు చుట్టుముట్టడానికి కారణం వుంది.

శ్రీ శాండో చిన్నప్పదేవర్ ఆ రోజున ద్విభాషా చిత్రానికి తన ఆఫీసులో ముహూర్తం పెట్టారు.

మురళీమోహన్... శ్రీప్రియ ప్రధాన జంటగా నటిస్తున్న ''కొండరాముడు'' వర్ణ చిత్రానికి, కమలహాసన్... శ్రీదేవి నటిస్తున్న అదే తమిళ చిత్రానికి, పూజ సలిపారు. రెండు చిత్రాలను, దేవర్‌గారి అల్లుడు శ్రీ త్యాగరాజన్ డైరెక్టు చేస్తున్నారు.

''కొండరాముడు'' వర్ణ చిత్రం సెప్టెంబర్ ఆరు నుంచి... పూర్తయ్యేవరకు ఊటీలో జరుగుతుంది, అన్నారు దర్శకుడు త్యాగరాజన్.

అక్కినేనిపై వాణిశ్రీ ఆరోపణ !

అక్కినేని, వాణిశ్రీ ప్రేమించుకున్నారు. ఆ చనువుతో వాణిశ్రీ చెయ్యి పట్టుకుని ప్రేమగా పిలిచారు అక్కినేని. చెయ్యిని విదిలించుకుంటూ ''వదులు. ఏం ఎందుకు వచ్చావు. ఆమె మెళ్లో తాళి కట్టి, పెళ్లామనిపించుకుని ఇక్కడ నాతో సరసాలాడుదామని వచ్చావా'' అంది వాణిశ్రీ. వాణిశ్రీ మాటలకు అచ్చెరువొందారు అక్కినేని. ఏమిటీ అభాండం అని నివ్వెరపోయారు. ''నా మాట వింటావా'' అని వారించ ప్రయత్నించారు. కానీ వాణిశ్రీ వూరుకోలేదు. ''నువ్వేం చెప్పక్కరలేదు. నేను చచ్చిపోతానని అంతకన్నాకంగారుపడక్కరలేదు. నేను చచ్చిపోను'' అని నిక్కచ్చిగా మాట్లాడింది.

అక్కినేని, వాణిశ్రీల ప్రేమ వ్యవహారం, అక్కినేనిపై వాణిశ్రీ చేసిన ఆరోపణ, అక్కినేనికి మరొకరితో పెళ్లి మున్నగు విషయాల వివరాలు తెలుసుకోవాలంటే అజయ్ ఆర్ట్సువారి ''శ్రీరామరక్ష'' చూడాల్సిందే. శ్రీ తాతినేని రామారావు దర్శకత్వంలో మన సత్యం నిర్మించిన మనోహర మనోజ్ఞ చిత్రమే ''శ్రీరామరక్ష''.

కళాసాగర్ (మద్రాసు) వారు వినాయక చవితినాడు ఏర్పాటు చేసిన "నవ్వుల రాత్రి" కార్యక్రమంలో "శ్రీకృష్ణ రాయబారం" నాటకాన్ని ప్రదర్శించారు. దుర్యోధనుడిగా శ్రీ సాయిప్రసాద్. కర్ణుడిగా శ్రీ సుబ్బారావు. దుశ్శాసనుడిగా శ్రీ గుప్తా. శకునిగా శ్రీ ధర్మారావు. శ్రీకృష్ణుడిగా శ్రీ టి.ఓ.కె. శాస్త్రి. భీష్ముడుగా డాక్టర్ ముద్దు కృష్ణారెడ్డి, ద్రోణుడుగా శ్రీ సుభాన్, ధృతరాష్ట్రుడుగా శ్రీ హనుమంతరావులను చిత్రంలో చూడవచ్చు.



అనుకరించడం తప్పు కాదు

అని హీరో కృష్ణంరాజు వువాచ. ఏమిటీ విడ్డూరం అని విస్తుపోకండి. రెబల్‌స్టార్ చెప్పిందాంట్లో బోలెడంత రియలిజమ్ వుంది. ఒక నటుడ్ని మరొక నటుడు అనుకరించడం గూర్చికాదు వారు చెప్పింది. కృష్ణంరాజుగారు క్రొత్తగా ఫిలిం పరిశ్రమలో ప్రవేశించిన రోజుల్లో తన నిజజీవితంలో తారసిల్లిన ప్రతి మనిషిని నిశితంగా పరిశీలించేవారట. అలా చేయడం ద్వారా కొన్ని కొత్త విషయాలను అవలోకనం చేసుకునే వారట. ప్రతి రాత్రివూట, తాను గ్రహించిన విషయాలను సింహావలోకనం చేసుకునేవారట. తన నటనా జీవితంలో అలాంటి మనస్తత్వంతో కూడిన పాత్రలేవైనా తను చేయాల్సివస్తే, ఇలాంటి సందర్భాలను నెమరువేసుకుంటుంటారట. నిజంగా పిచ్చిపట్టిన మనిషిని, అతని చేష్టలను పరిశీలించి, అలాంటి పాత్రే వేయాల్సివచ్చినపుడు, అతన్ని గుర్తుకు తెచ్చుకుని అనుకరించడం తప్పా అంటారు కృష్ణంరాజు.

భారతం 8 రీళ్లు పూర్తయింది

"ఈ రోజుతో (సెప్టెంబర్ 5) మా చిత్రం ఫస్ట్ షెడ్యూల్ పూర్తయింది. 8 రీళ్ల చిత్రం తయారైంది. సెప్టెంబర్ 15 నుంచి సెకండ్ షెడ్యూల్ ప్లాన్ చేసాము. రామచంద్రాపురం, అంతర్వేది, మండపేట ప్రాంతాలలో షూట్ చేయాలనుకుంటున్నాము" అన్నారు దర్శక కథకుడు హనుమాన్‌ప్రసాద్.


వీటూరి వ్రాసిన "బుర్రుపిట్ట బుర్రుపిట్ట తుర్రుమన్నది, తస్సదియ్య మన దెబ్బకు తుస్సుమన్నది" అనే పాటను, "ఎంత కమ్మగా వుందోయమ్మా ఈ ముద్దు ఎంత మత్తుగా వుందోయమ్మా ఈ పొద్దు" అనే పాటను పిక్చరైజ్ చేసాము. మరో మూడు పాటలను త్వరలో రికార్డ్ చేసి సెకండ్ షెడ్యూల్లో చిత్రీకరించాలనుకుంటున్నాము" అన్నారు "కలియుగ మహాభారతం" చిత్ర నిర్మాత శ్రీ జి. సత్యనారాయణ.

చలం, నర్సింహరాజు, సత్యేంద్రకుమార్, హరిబాబు, రంగారావు, నూతన్‌ప్రసాద్, వంకాయల సత్యనారాయణ, పి. యల్. నారాయణ, మాధవి, కె. విజయ ముఖ్య పాత్రలను పోషిస్తున్న ఈ స్కోప్ వర్ణ చిత్రానికి పరుచూరి కథ, మాటలను, సత్యం సంగీతాన్ని, లక్ష్మణ్‌గోరే కెమెరాను, భాస్కరరాజు కళను, బాలు కూర్పును, ఈశ్వరరెడ్డి సహకార దర్శకత్వమును, కోటిలింగం ప్రొడక్షన్ను సమకూరుస్తున్నారు.

రంగారావుకు "కర్షకశ్రీ" బిరుదు ప్రదానం

నర్సింహరాజు, మాధవి, కె. విజయ ఈ ముగ్గురు కలిసి తమ సహనటుడు యం. రంగారావును "కర్షకశ్రీ" బిరుదుతో సత్కరించారు. సినిమా నటుడికి "నటనశ్రీ లేక పద్మశ్రీ" బిరుదు ఇవ్వాల్సిందిపోయి, "కర్షకశ్రీ" బిరుదేమిటి అనడిగాను ఆ ముగ్గుర్ని. "బలమైన కారణముందండోయ్. మా ప్రాంతాని కంతటికి ఎకరానికి 30 బస్తాలు పండించే ఏకైక రైతుబిడ్డ మా రంగారావు. అలాంటి కష్టజీవిని, "కర్షకశ్రీ" బిరుదుతో సత్కరించడం సమంజసం కాదంటారా అని ఎదురు ప్రశ్న వేశారు నర్సింహరాజు. అన్నీ బాగున్నాయ్. ఇంతకూ సన్మానితుడేడి అని అంటుండగానే రంగారావు రంగప్రవేశం చేశారు. "కర్షకశ్రీ" అయినందుకు కంగ్రాట్స్ రంగారావు అన్నాను. "థాంక్స్ అండి ఇందులో ఓ కిటుకుంది. వాళ్లు చెప్పరండ రనుకుంటా. శ్రీ సత్యం ఎంటర్‌ప్రైజస్‌వారి 'కలియుగ మహాభారతం' సినిమాస్కోప్ వర్ణ చిత్రంలో భీముడిగా నటిస్తున్న నాకు, నా తమ్ముడు, (నర్సింహరాజు) మరదలు (మాధవి) కల్సి ఈ సత్కారం చేయడం జరుగుతుంది. మా ఈ చిత్ర దర్శకుడు శ్రీ హనుమాన్‌ప్రసాద్ బల్‌భలేగా చిత్రీకరించారు పై సన్నివేశాన్ని" అన్నారు రంగారావు.





(!) (!) (!) (!) (!) (!) గాలిగుమ్మటం ఎగిరిన మార్గం (!) (!) (!) (!) (!) (!)

30 రోజులలో బెలూని మీద ప్రపంచ యాత్ర సాధ్యమా ?

వాళ్లు ముగ్గురు అమెరికన్‌లు! ఆగష్టు రెండోవారంలో ఒక "గాలిగుమ్మటం" సాయంతో అట్లాంటిక్ సముద్రాన్ని "తరించారు!" – ప్రపంచవ్యాప్తంగా సాహసప్రియులు; యీ ముగ్గురు ఆకాశ యోధులకు జేజేలు అర్పించారు! – మామూలు మనుషులు ముక్కున వ్రేలేసుకుని అలా వుండిపోయారు!!

బెన్ అబ్రూజ్జో (48) మాక్స్ ఆండర్సన్ (44) లారీ న్యూమాన్ (31) – యీ ముగ్గురూ ఒక బ్రహ్మాండమైన గాలిగుమ్మటం – పదంతస్తులంత ఎత్తైన గాలిగుమ్మటం – క్రింద నున్న తట్టలాంటి "గండోలా"లో కూర్చొని 3,100 మైళ్ల అంతరిక్షయానం చేసి – అమెరికా ఖండాన్నుంచి – యూరోపా ఖండంలోకి లంఘించి – ఫ్రాన్సు ముఖ్య నగరం పారిస్‌కి పశ్చిమంగా 54 మైళ్ల దూరంలో వున్న "మిజరీ" అనే గ్రామీణ ప్రాంతపు గోధుమ పంటపొలాల మధ్య నేలమీద 'పడి' దిగ్విజయ పతాకను ఎగురవేశారు!

కొత్త చరిత్ర

ఇది చరిత్ర! – 1873 లో మొట్టమొదటి సారి మానవ మహాయోధుడు ఒకడు ఈ సాహసం చెయ్యాలనుకుని విఫలమైనాడు – ఆటు తరువాత 17 సార్లు ఆకాశయాన మహావీరులు – 'బెలూన్'లో 'అట్లాంటిక్'ను దాటాలని విఫలమైనారు – 105 సం.ల నాటి కల ఫలించింది!

ఇది ఫ్రాన్స్ భూభాగంమీదకు దిగుతున్నప్పుడు– [97' అడుగుల ఎత్తున్నదేమో] ఒక బ్రహ్మాండమైన "ఆశ్చర్యార్థకపు గుర్తు" మందమందంగా దిగజారుతున్నట్లు చూపరుల కనులగట్టిందని 'టైమ్స్' పత్రిక రాసింది!

17 అడుగుల కైవారం – ఆరడుగుల లోతు వున్న "గండోలా" [తట్టలాంటి పడవ] ఎందుకు తయారు చేసుకున్నారంటే, కర్మకాలి – సముద్రంలో యీ హీలియం వాయువు నిండిన 'గుమ్మటం' కూలినా – గండోలాలో తేలి ప్రాణాలు దక్కించుకోవాలని –

ఎన్నాళ్లు పట్టింది ?

ఐతే ఐదురోజుల పదిహేడు గంటల ఆరు నిమిషాల అత్యద్భుత నిరుపమాన సాహస

గాలిగుమ్మటం సాయంతో అట్లాంటిక్ సముద్రాన్ని దాటిన ఆకాశ యోధులు!

యాత్ర – క్షేమంగా ముగిసింది! ఈ ఆకాశవీరుల పెళ్లాలు ముగ్గురితోపాటు; కొన్ని లక్షల సాహసప్రియులు హర్షాతిరేకంతో కేరింతలు కొట్టారు!

ఈ అద్భుతాన్ని ఫలప్రదం చేసిన 'గాలిగుమ్మటం' పేరు "డబుల్ యీగిల్ II". 'డబుల్ యీగిల్' సామాన్యమైన గాలిగుమ్మటంకాదు – దాని ఎత్తు 97 అడుగులు, వ్యాసం 65 అడుగులు, ఘనపరిమాణం 160,000 ఘనపుటడుగులు!

దీని "గండోలా"లో కూర్చున్న ముగ్గురు యోధులు – ప్రిస్క్యూ ద్వీపంలో 'మెయిని' స్థావరం నుంచి రాత్రి 8–43 ని.ల ముహూర్తంలో పైకి "గుమ్మటం"తో ఎగిరారు ... గంటకు 12 మైళ్ల మందగమనంతో 15 వేల అడుగుల ఎత్తున ప్రయాణం – అపార సముద్ర జలాల మీదుగా సాగించారు!

రెండు యమగండాలు !

మంగళవారం మధ్యాహ్నం ఒకసారి యీ "డబుల్ యీగిల్"ని, ప్రచండమారుతం వీచి – అమాంతం 20 వేల అడుగుల ఎత్తుకు ఎగరేసుకుపోయింది!! అదృష్టవశాత్తు సమయానికి ప్రాణవాయువు గొట్టాలు ముక్కులకి తగిలించుకున్నారు గనుక మన యోధులు బ్రతికి బట్టకట్టారు!

ఒకసారి "గండోలా"లో ఉష్ణోగ్రత సున్నా డిగ్రీలకి పడిపోయి – బెలూన్‌మీద మంచుగడ్డలు గడ్డలుగా పేరుకొని – "తడిసి మోపెడు" అన్న సామెత చందాన ఐంది! దీంతో యీ "డబుల్ ఈగిల్" వున్న మట్టం నుంచి 4 వేల అడుగుల క్రిందికి దిగజారిపోయింది! కాని మిట్టమధ్యాహ్నపు ఎండ నేరుగా, 'బెలూన్'కి తగిలి మంచు కరిగి, తిరిగి 'గుమ్మటం' గుట్టుచప్పుడుకాకుండా ప్రయాణం సాగించింది! ఇదంతా "ఐర్లాండ్" మీద ఎగురుతూండంగా జరిగింది!

"రిక్షారాజీ"లో ప్రత్యేక ఆకర్షణ


విజయలక్ష్మి మూవీస్‌వారి "రిక్షారాజీ" వర్ణ చిత్రంలో హలం నృత్య ప్రదర్శన ఓ ప్రత్యేక ఆకర్షణ. "పట్నాపగ్గాల్లేని పడుచుదనం నాది, ఓ పట్నాన పట్టువడని పిట్టలాంటిదాన్ని – అరె గోదాలో దిగుతావా రాయుడూ! గురిచూసి పడతావా రాయుడూ" అంటూ చలాకీ చంద్రమోహన్ను వుడుకెత్తించ ప్రయత్నిస్తుంది హలం "పట్నాపగ్గాల్లేని పడుచుదనం నీది, ఓ పట్నాన పట్టువిడని పోట్టేల్లాంటివాడ్ని – అరె గోదాలో దిగుతానె అమ్మడూ, గోల్‌మాల్ చేస్తానె అమ్మడూ" అంటూ కొంటెగా బదులిస్తాడు చంద్రమోహన్. ఈ ఇద్దరి ఆట, పాటను చక్కగా సెల్యులాయిడ్‌గా మలిచారు దర్శక కథకుడు శ్రీ డి. యస్. ప్రకాశరావు.

శ్రీ జి. వి. యస్. రాజు నిర్మిస్తున్న ఈ వర్ణ చిత్రంలో "రిక్షారాజీ"గా కళాజ్యోతి కుమారి జయచిత్ర, తదితర ముఖ్య పాత్రధారులుగా మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, సారథి, హరిబాబు, రోజారమణి, నిర్మల, హలం, జయమాలిని నటిస్తున్నారు.

సత్యం (సంగీతం), పి భాస్కరరావు (కెమెరా), భాస్కరరాజు (కళ). వెంకటరత్నం (కూర్పు), శివరాజు, శాస్త్రి (ప్రొడక్షన్) సాంకేతిక సారథ్యంవహించిన ఈచిత్రం త్వరలోవిడుదలౌతుంది.

ప్రేమ వివాహానికి కాదు పెద్దల నిర్ణయానికే నా ఓటు

అంటుంది కళాజ్యోతి కుమారి జయచిత్ర ప్రేమ వివాహాన్ని గూర్చి ప్రశ్నించినపుడు. "ప్రేమ గుడ్డిది", ఇది అందరూ అంగీకరించవలసిన విషయమే. "పెద్దలనడిగితే మంచిది" అనే విషయాన్ని గుర్తించుకుని మరీ మసలితే ముందు ముప్పుల్ని ముందుగానే తప్పించవచ్చుగా. ప్రేరేపణొక్కటే చాలదు ప్రేమించడానికి. పోయేవరకు ఆ ప్రేమకు ప్రయారిటీ ఇచ్చే గట్టి గుండె కావాలి. నా ఓటు మాత్రం పెద్దలు నిశ్చయించే వివాహానికే" అంటుంది రిక్షారాజీ.



ఖర్చెంత ?

అంతలో – బ్రిటిష్ దీవుల మీదుగా ఎగురుతూన్నప్పుడు – అంతరిక్షపథాన ఒక్కసారి "గాలి చచ్చింది" – గుమ్మటం కూలిపోతుందేమోనని – అమెరికన్ రక్షక విమానాలు హుటాహుటిన ఎగిరి వెళ్లాయి కాని, గాలి మళ్లీ కదిలింది – 'డబుల్ యీగిల్' ముగ్గురు యోధులను సముద్రం పాల్టను పెట్టుకోకుండా – తీసుకుపోయి, ఫ్రాన్స్‌లో దింపింది–వీళ్లు దిగినప్పుడు–జనం హర్షాతిరేకంతో చేసిన సందడి యీ ముగ్గురు యోధులను కూడా ఆ "బెలూనంత" లావు ఉబ్బేసింది!! జనం యీ బెలూన్‌ని ముక్కలు ముక్కలు చేసి దాచుకుందికి పట్టుకుపోయారు.

ఈ యోధుల శ్రమ అపారమే! కాని "ఔనూ! దీనికైన ఖర్చెంత ?" అని ఈ డబ్బు ప్రపంచంలో ఈదులాడే మనలాటివాళ్ళకి సందేహం రావచ్చును – 125 వేల డాలర్‌లు మాత్రం ఖర్చైందిట! – కొన్ని గంటల్లో రోజూ వందలాది విమాన ప్రయాణీకులు అట్లాంటిక్ సంద్రాన్ని దాటేస్తున్నారు – ఈ ఖర్చుతో పోలిస్తే – కారుచౌకగా ప్రయాణాలు సాగిస్తున్నారు – మరి ఇంత వ్యయం – ప్రాణాలకి తెగించటం ఎందుకూ? అని. దీనికే యోధుడు "అబ్రూజ్జో"–విలేఖరుల సమావేశంలో సమాధానం ఇలా చెప్పాడని 'టైమ్స్' పత్రిక ఉటంకించింది.

"అంచుల్ని-అవధుల్ని అప్పుడప్పుడు మనిషి సవాలు చెయ్యాలి ... అది ఎగిరే 'బెలూన్' మీదే కావొచ్చును, లేదా కొత్త ఎత్తులకు ఎగిరే విమానంమీదే కావొచ్చు; లేదా ఒక అధునాతన సాహిత్య ఖండకావ్య సృష్టి ద్వారానే కావొచ్చు - మొత్తంమీద యిలాంటి సాహసాలు లేకపోతే మనం - ఒక సమాజంగా ముందుకు సాగలేము" - ఔను! యీ "యోధత్రయం" జ్యూల్స్ వెర్న్‌గారి 80 రోజుల్లో భూప్రదక్షిణం రికార్డును తమ 'బెలూన్' సాయంతో 30 రోజుల్లోనే నిజప్రపంచంలో అధిగమించగలమన్న విశ్వాసంతో వున్నారు! తథాస్తు!!

[★★★]

లక్ష్మీజ్యోతికి బాలచందర్

ప్రజా దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు దర్శకత్వంలో "చిల్లరకొట్టు చిట్టెమ్మ" చిత్రాన్ని నిర్మించి ప్రజావని ప్రశంసలందుకున్న లక్ష్మీజ్యోతి ఫిలిమ్స్ అధినేత శ్రీ ఆర్. యస్. రాజు తమ తదుపరి చిత్రాన్ని జనవరి నుంచి ప్రారంభించే అవకాశాలు కన్పిస్తున్నాయి. తమ ద్వితీయ చిత్రానికి శ్రీ కె. బాలచందర్‌ను దర్శకుడిగా ఎన్నుకున్నట్టు, బాలచందర్‌గారు గ్రీన్ సిగ్నల్ ఎప్పుడిస్తే అప్పట్నుంచి చిత్రాన్ని మొదలుపెట్టడానికి సిద్ధంగా వున్నట్టు వెల్లడించారు శ్రీ ఆర్. యస్. రాజు.

రావ్ చేస్తున్న క్రొత్త ప్రయోగం!

డైరెక్టర్ సి. యస్. రావ్ ఆగష్టు 20న ఓ క్రొత్త చిత్ర నిర్మాణ సంస్థ తీస్తున్న తొలి చిత్రానికి దర్శకుడిగా పదవీస్వీకారం చేసారు. వాహినీలో ముహూర్తం జరిగిన ఆ చిత్ర నిర్మాణ సంస్థ పేరు శివనాగకుమారి కంబైన్స్. "ఈ చిత్రంలో నేనొక క్రొత్త ప్రయోగం చేయదలచాను. ఫేస్ ఎక్స్‌ప్రెషన్స్‌కు ప్రాముఖ్యత ఇవ్వదలచాను. అందుకే టైట్ క్లోజప్స్ ఎక్కువ తీయాలనుకుంటున్నాను" అన్నారు డైరెక్టర్ రావ్. "నైన్‌టీన్ ఫార్టీస్‌లో దర్శకులు నందలాల్, జస్వంతలాల్ అనేవాళ్లు ఓ హిందీ చిత్రంలో ఈ ప్రయోగాన్ని ప్రవేశపెట్టి కృతకృత్యులయ్యారు. ఆ ధైర్యమే నన్ను ఈ క్రొత్త ప్రయోగానికి పూనుకునేట్టు చేసింది" అన్నారు రావ్ బి.ఏ.బిట్

జయచిత్ర, చంద్రకళ, రామకృష్ణ, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, సారథి, సాక్షి ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రానికి మాట పాటలను గోపి, ఛాయాగ్రహణాన్ని సుఖదేవ్, సంగీతాన్ని సత్యం, కళను రంగారావు, నిర్మాణ నిర్వహణను రామకృష్ణ నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి నాగమణి రామకృష్ణ నిర్మాత.

– **జనప్రియ** ★

జి. వి. జి. పేజీ

మూడు పువ్వులు - ఆరు కాయలు

ఫుట్‌పాత్‌మీద గోపాలం (కృష్ణ) వస్తూండగ ఫ్రాంక్లిన్ (సత్యనారాయణ) కారు ఆపి, "జయహో జనుడా!" అంటూ తలుపు తెరిచాడు. "జయహో స్వాములు ఎదురొచ్చారు. గదికొచ్చే వాడ్నిగా ?" అన్నాడు గోపాలం.

"అంత దనుక నా మది ఆగదు జనుడా! ఎక్కు!" అంటూ ఫ్రాంక్లిన్ కారును స్టార్ట్ చేసి, "రేకు తెచ్చావా ?" అని అడిగాడు.

"ఇదిగోనండి" అంటూ రివాల్వర్ ఇచ్చాడు గోపాలం.

"జయహో! రేకు అడిగితే, రివాల్వర్ ఇస్తావేమి జనుడా ?"

"అది నాకేమీ ఉపయోగపడలేదండి. అందుకే తమకు తిరిగి ఇచ్చేస్తున్నాను."

"అంటే రేకు తేలేదా ?"

"దేనికండీ ? సవాశేరు జీడీలు రావు దాన్ని తూస్తే."

"జయహో జనుడా! మోటువాడికి మొగిలిపువ్వు ఇస్తే, ఏదో చేసినట్లు చేశావు జనుడా!"

"నీరుగారిపోకండి సాములూ! ఎంత మోటోడ్ని అయినా — పాటు తెలసినోడ్ని. ఆ నాయాళ్ళు మన వెంటపడి కమ్మకుండా వాళ్ళ ముఖాన రేకు పడేసి, ముద్ర తీసుకొచ్చాను."

"జయహో జనుడా! బుద్ధిశాలివిరా!"

"సాములూ! ఈ ముద్ర చూడగానే తమ నల్లముఖం ఆనందంతో తెల్లబడిపోయిందే! దానిలో ఏముందంటారు ?"

"స్వర్గానికి దారిరా!"

"మరి, ఇంత శ్రమ పడినందుకు స్వర్గం చూపిస్తారుగా ?"

"ఇప్పుడే చూపిస్తారా ?" అంటూ ఫ్రాంక్లిన్ రివాల్వర్ తీశాడు. "సాములూ! ఇది అన్యాయం!" అని గోపాల్ విస్తుపోగానే — ఇద్దరూ కలియబడ్డారు. కారులోంచి బయటపడ్డారు. హోరాహోరీగా పోరాడారు. చివరికి ఫ్రాంక్లిన్ రివాల్వర్ పేల్చాడు. రక్తం కారుతూండగా గోపాలం జారి కాలవలో పడ్డాడు. నీళ్ళంతా రుధిరవర్ణంగా మారింది.

"మూడు పువ్వులు — ఆరు కాయలు ... పేరెందుకు పెట్టామంటే, అందులోనే సస్పెన్స్ అంతా ఉంది" అన్నారు. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంతోపాటు ద్విపాత్రాభినయం నిర్వహిస్తున్న విజయనిర్మల. ఆమె ఇంకా ఇలా అన్నారు: "ఈ చిత్రంలో కృష్ణగారు పాల్గొన్నది పది రోజులే. అంతకన్నా తక్కువ కాల్‌షీట్లలో సత్యనారాయణగారు పాల్గొన్నారు. కాని, చిత్రమంతటా ఎక్కువగా కనిపించేది వీరిద్దరే. ప్రతి సెట్‌కూ ఎన్నో ప్రాపర్టీస్ కావలసివచ్చాయి. అంచేత, అంతా ఓ యజ్ఞంలా భావించి కృషి చేశాం. నిర్మాతలు కుర్రవాళ్ళయినా ఎక్కడా రాజీ పడకుండా అన్ని ఏర్పాట్లూ చేశారు." పక్కనే ఉన్న నిర్మాతలలో ఒకరైన జీవన్‌కుమార్ "కథ అవసరంకొద్దీ ఖర్చులు తప్పవుకదా ? క్లయ్‌మాక్స్ చిత్రీకరణకే రెండున్నర లక్షలయింది. మద్రాసుకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న వండలూర్‌వద్ద 40 అడుగుల ఎత్తుగల ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించాం. 'శరణంటిమయ్యా శ్రీ ఆంజనేయా' అనే పాటను సత్యనారాయణ, సాక్షి రంగారావుగార్లపైన చిత్రీకరించడం జరిగింది. హైదరాబాద్‌లో ఈ నెల 15, 16 తారీఖుల్లో కృష్ణ, విజయనిర్మలగార్లమీద ఓ పాట చిత్రీకరణతో షూటింగ్ ఘట్టం ముగిసినట్లే" అన్నారు. ఎస్. వి. ఎస్. ఫిలిమ్స్ పతాకంలో తయారయ్యే ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ సంభాషణల కర్త. సి. నా. రె. గీతాలకు, సత్యం బాణీలు కూర్చారు. ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రాహకుడు. ఇది స్కోప్ కలర్ చిత్రం.



'తుఫాన్ మెయిల్'లో హరిబాబు, మంజుల

ఏది పాపం - ఏది పుణ్యం

కోటయ్య : ఒరేయ్, నాయనా ! ఎన్నాళ్ళయిందిరా నిన్ను చూసి ?

రామం : ఇంకేముంది నాన్నా, ఈ ఏటితో చదువయిపోయిందిగా ?

కోట : ఒరేయ్, బాబూ ! ఇంగిలీసులో నన్నేమంటారో ఓసారి అనా !

రామం : ఫాదర్ – అంటారు.

ధర్మరాజు : ఫాదరయ్య – ఆ పేరు మన ఏసుపాదంగారిది కదా? ఇంకోటేదన్నా చూడు, తమ్ముడూ !

రామం : నీ మొహం – తండ్రిని ఫాదర్ అనే అంటారు. పిలిచేటప్పుడు మాత్రం డాడీ అని పిలుస్తారు

కోటయ్య : డాడీ ! ఈ పేరు బాగుందోరో ! ఒరే నరసయ్యా ! శివయ్యా ! మావాడు ఇంగ్లీషులో నన్ను డాడీ అని పిలుస్తున్నాడురా !

ధర్మరాజు : ఇంతకీ, మన్నేమంటారు ఇంగిలీసులో ?

రామం : నిన్నా ? నిన్ను ఇంగ్లీషులో కూడా ధర్మరాజే అంటారు.

ధర్మరాజు : ఏంటీ ? తెలుగులోనూ ధర్మరాజే! ఇంగిలీసులోనూ ధర్మరాజే ఎట్టాగవుద్ది ?

రామం : అవ్వదు ! నిన్ను ఇంగ్లీషులో యుధిష్టర అంటారు.

ధర్మరాజు : యుదిష్ట...ష్ట...ఊఁ... ధర్మరాజే సుఖంగా ఉంది మనకి... వస్తా.

కె. వాసు దర్శకత్వంలో కె. మహేంద్ర, త్రిపురమల్లు వెంకటేశ్వర్లు నిర్మించే టి. వి. ఫిలిమ్స్ ''ఏది పాపం – ఏది పుణ్యం'' ఈస్ట్‌మన్ కలర్ చిత్రంలో చంద్రమోహన్, నూతన్‌ప్రసాద్, ఎం. రంగారావు, మాధవి, సరోజ ముఖ్య తారాగణం.

'కుమార రాజా'లో కృష్ణ, జయప్రద



ప్రాణం ఖరీదు

తార (జయసుధ), లక్ష్మి (మాధవి) చింతపిక్కలాట ఆడుకుంటున్నారు. తార పరధ్యానంగా వుండడం గమనించిన లక్ష్మి లేచి, ''ఏయ్ ! ఒప్పులకుప్ప – తిరుగుదామా ?'' అని అడిగిందల్లా వెంటనే నాలుక కొరుక్కొని, ''ఏయ్– అన్నానని ఏమీ అనుకోకు. నిన్ను పిన్నీ అనడానికి నోరురాదు. అక్కా అనడానికి వరసకాదు. ఏమని పిలవాలో తెలియక అలా పిలిచాను,'' అంది.

''నువ్వలా పిలిచినందుకుకాదమ్మా. ఈ ఇంటికొచ్చి రెండు నెలలు కావస్తోంది. ఈ రెండు నెలలలోనూ నా వయసు ఇరవైయేళ్ళు పెరిగినట్టు అనిపించింది. నవ్వుతూ నన్ను ఒప్పులగుప్పకు పిలిచి, నన్ను మళ్ళీ చిన్నదానిని చేస్తున్నావా ? అందుకని అలా చూశాను. నువ్వెలా పిలిచినా ఫర్వాలేదమ్మా,'' అంది తార.

చంద్రమోహన్, చలం, రావుగోపాలరావు, నూతన్‌ప్రసాద్, రమాప్రభలతోపాటు ప్రత్యేకతరహా అతిథి పాత్రలో సత్యనారాయణ కనిపించే శ్రీ అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైసెస్ ''ప్రాణం ఖరీదు'' చిత్రంలో మద్రాసు ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన చిరంజీవి, కొత్త హీరోయిన్ రేష్మ చాలా చక్కగా నటించినట్లు తెలియజేశారు నిర్మాత క్రాంతికుమార్.

కథకుడు నటుడుగా

ఒక తమిళ చిత్ర నిర్మాత తన చిత్రంలో వినోద్‌ఖన్నాలాంటివారు ధరించవలసిన పాత్రను ఎవరికివ్వడమా అన్న అయోమయ స్థితిలో పడ్డాడు. హీరోలెవరి కాల్షీట్లూ కుదరలేదు. చివరికాయన దృష్టి కథకుడు, దర్శకుడైన ఓ యువకునిమీద పడింది. వెంటనే ఆ యువకుని ఒప్పించి, అతనికి కత్తియుద్ధం, గుర్రపుస్వారీ వగైరాలు నేర్పించసాగాడు. ఆ యువకుడు పలు తెలుగు చిత్రాలకు కథలు రాసిన గుహనాథన్.



'కటకటాల రుద్రయ్య'లో జయసుధ, కృష్ణంరాజు

* జి. వి. జి. పేజీ *

ప్రేమ చేసిన పెళ్ళి

కాన్వెంట్‌లో పిల్లలందరికీ దూరంగా ప్రేమ వెక్కి వెక్కి ఏడుస్తూ కూర్చొనుంటే రాణి టీచర్ వచ్చి, "ఏమిటిది ? తప్పు. ఏడవకూడదమ్మా. రా — అందరితో కలిసి ఆడుకుందువుగాని," అంటూ ఓదార్చింది.

"నేను రాను. అందరికీ మమ్మీ డాడీ వున్నారు. నాకు లేరు," అంది ప్రేమ.

ఇంతలో కారులో రాధ, రవి రాగానే "డాడీ ! మమ్మీ !" అంటూ ప్రేమ పరుగున వెళ్ళింది. "ఎందుకు డాడీ, నువ్విన్నాళ్ళుగా నన్ను చూడ్డానికి రాలేదు ?" అని అడిగింది.

"సారీ బేబీ సారీ !" అన్నాడు రవి.

"ప్రేమ ఎంత చిలిపిదో అంత తెలివైనది. అన్నిటిలోనూ ఫస్ట్ మార్క్సే!" అంది రాణి.

ఎంతో ఉప్పొంగిపోయారు రవి, రాధ పాత్రలు ధరించిన రంగనాథ్, జరీనావహాబ్. ప్రేమగా బేబీ దుర్గ, టీచర్‌గా జయలక్ష్మి నటించిన గౌరీశ్వరీ ఆర్ట్సు "ప్రేమ చేసిన పెళ్లి" వర్ణ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : విజయనిర్మల. రాజశ్రీ రచయిత. సత్యం సంగీత దర్శకుడు. పుష్పాల గోపీకృష్ణ ఛాయాగ్రాహకుడు. ఎస్. రవికుమార్ ప్రొడక్షన్ డిజైనర్. సి. హెచ్. రాఘవరావు ప్రొడక్షన్ కంట్రోలర్. నటుడు నాగభూషణం సమర్పించే ఈ చిత్రానికి సి. గౌరీశ్వరి నిర్మాత.

'కంచికి చేరని కథ'లో అభిలాష



వియ్యాలవారి కయ్యాలు

పానకాలు పోసిన పాలవంక చూసిన ఒక ఆసామీ నిర్ఘాంతపోయి, అప్పుడే అక్కడికొచ్చిన యజమానురాలు దుర్గమ్మతో "రోజు రోజుకీ పాలల్లో నీళ్ళు ఎక్కువైపోతున్నాయమ్మగారూ !" అన్నాడు.

"ఎండలు కదా నాయనా ! గేదెలకు దాహం వేస్తే, నీళ్ళెక్కువ తాగుంటాయి. అంతేగాని, మేమేం పాపం ఎరగం," అంటూ ఆ ఆసామీని పంపించేశాక నౌఖరు పానకాలుతో "పాలు పితికేముందు మామూలుగా చెంబులో నీళ్ళుంచే పితికావా ?" అని అడిగింది దుర్గమ్మ.

"ఉంచే పితికానమ్మా !" అన్నాడు పానకాలు.

"సోమయ్య దగ్గర వడ్డీ డబ్బులు తెచ్చావా?"

"పదిరూపాయలు తక్కువిచ్చాడమ్మా."

"సన్నాసీ ! మూడు పూటలా మూడు కంచాలు తిని అడ్డంగా బలిశావు — ఎందుకురా ? సిగ్గులేదూ ?" ఇదిగో... సాయంత్రంలోగా వాడి తల తాకట్టు పెట్టయినా ఆ డబ్బిచ్చాడా — సరే... లేదా, వాడింట్లో గేదె మన పెరట్లో వుండాలి."


"అంతేమరి," అన్నారు పానకాలు వేషంలో వున్న సి. హెచ్. కృష్ణమూర్తి.

"ఆఁ !" అన్నారు దుర్గమ్మ వేషధారిణి సూర్యకాంతం.

కృష్ణ, జయప్రద నాయకా నాయికలైన విష్ణుప్రియా ఆర్ట్ పిక్చర్స్ వర్ణ చిత్రానికి జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి, నూలి రంగయ్య నిర్మాతలు. కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.







బట్టలను ఆఖరుసారి జాడించునపుడు కొంచెము రానిపాల్ వేయండి. అపుడు చూడండి...
బట్టలపై మెరిసే తెలుపు! రానిపాల్ తెలుపు! తెల్లటి బట్టలు ఏవైనా కాని—
నూలు, సింథెటిక్ మరియు మిశ్రమ బట్టలు రానిపాల్‌తో మెరుస్తూ వుంటాయి.

నియమానుసారంగా రానిపాల్‌ను వేయండి...తెలుపు చూడండి, చూపండి!

నూలు దుస్తులకు **రానిపాల్®**
సింథెటిక్ మరియు మిశ్రమ దుస్తులకు **రానిపాల్®-ఎస్.**

Shilpi SG-2A/78 Tel



'అందమైన అనుభవం'లో కమల్‌హాసన్, జయప్రద

జి. వి. జి. పేజీ

కరుణామయుడు

ఏసు పేరు వింటే చాలు—కైఫా (ధూళిపాళ) వొంటిమీద తేళ్ళూ జెర్రులూ ప్రాకినట్లుంటుంది. "బోధకుడు... బోధకుడు... బోధకుడు... ఎవరి నోట విన్నా, ఏ పేటలో కన్నా – అతని మాటే తప్ప మరొకటి వినబడ్డంలేదు. ఎవరీ బోధకుడు ? ఏమిటి అతని బోధ ?"

పక్కనే ఉన్న అన్నాస్ (ముక్కామల) అందుకున్నాడు : "నూతన మతస్థాపన... తరతరాలుగా వస్తున్న మన మత పునాదుల్ని కదిలించి, కూకటివేళ్ళతోసహా పెరికి, తన మతాన్ని స్థాపించి, నీ స్థానాన్ని ఆక్రమించడానికే అతడు పడుతున్న బాధ, చేస్తున్న బోధ..."

"అయితే, ఆ బోధకుడికి ఇక బాధలు తప్పవు. రాజద్రోహానికైనా తప్పించుకోడానికి రవ్వంత అవకాశం ఉంటుందేమోగాని, మత ద్రోహానికి మరణం తప్పదని ఆ ఏసుకు తెలిసుండదు. ఇప్పుడే అతన్ని పట్టి బంధించి ఈడ్చుకొచ్చి, నా దైవానికి బలిపశువుగా అర్పిస్తాను."

"అది అంత తేలికైన విషయం కాదు. ఆ ఏసు మామూలు మనిషి కాదు. అతను పుట్టినప్పటినుండి యూదులకు రక్షకుడైన మెస్సయ్య ఇతనేనని ప్రచారం సాగించారు. ఈ స్థితిలో అతన్ని కదిపితే మన గొయ్యి మనమే తవ్వుకున్నవాళ్ళమవుతాం. తోడేళ్ళలా సమయం కోసం కాచుకూర్చోవడం, అదను చిక్కగానే గొర్రెల్ని చెదరగొట్టడం, కాపరి కుత్తుక కొరకడం..." అంటూ తరుణోపాయం సెలవిచ్చాడు అన్నాస్.

విజయచందర్ ప్రధాన పాత్ర ధరిస్తూ, రాధా చిత్ర పతాకంలో నిర్మించే "కరుణామయుడు" వర్ణ చిత్రం తుది మెరుగులు దిద్దుకుంటోంది

పునాదిరాళ్ళు

కుటిల స్వభావుడైన సర్పంచ్ ఆ గ్రామంలో కొత్తగా ప్రవేశించిన గ్రామ సేవిక రాధను ఎలా వశం చేసుకోవాలో ఆలోచిస్తూ, "ఏ సమయంలో ఏది చెయ్యాలో అది చేస్తేనే అందం" అన్నాడు. ఆయనకు తందానతాన పాడే కరణం "మరి, ఈ సమయంలో ఏం చెయ్యమంటారు సర్పంగారూ ?" అన్నాడు.

"తమర్ని నోరు మూసుకొని కూర్చోమంటారు... నీ నాలుక మందం. నీకు పిలవడమే చేతకాదు. నేనుకాబట్టి సరిపోయింది. మరో సర్పంచ్‌ని ఇలా అన్నావో – నీ నాలుక చీరేస్తాడు."

సర్పంచ్‌గా గోకిన రామారావు, కరణంగా కె. వి. చలం పాల్గొన్న ధర్మవిజయా పిక్చర్స్ "పునాదిరాళ్ళు" ఆర్వో కలర్ చిత్రానికి రాజ్‌కుమార్ గూడపాటి దర్శకుడు. షేక్ ఫజులుల్లాహక్ నిర్మాత.



'ఏది పాపం ? ఏది పుణ్యం ?'లో

రాముడు – రంగడు

ఊరికి ఉపకారం చేద్దామనే అభిప్రాయంతో డాక్టర్ జ్యోతి ఆ గ్రామంలో ఒక ఆస్పత్రి ప్రారంభించింది. అయితే, ఆమె ఉనికి పుణ్యకోటికి పాము పడగయింది. అతని మనుష్యులు ఆ ఆస్పత్రిలోని సామానంతా బయటకు విసిరేస్తూండగా – రాముడు, రంగడు వచ్చి వారితో కలియబడ్డారు. ఘోర యుద్ధం జరుగుతూండగా ''ఆగండి! ఏమిట్రా మీ జబర్దస్తీ?'' అంటూ పరుగున వచ్చాడు పుణ్యకోటి. ''రాక రాక మన ఊరికి ఒక డాక్టరమ్మ వస్తే – ఆమెకు నీడ లేకుండా చేస్తారా?'' అన్నాడు రంగడు. ''అది మా స్థలం'' అన్నాడు పుణ్యకోటి. ''పట్టా ఉంటే పట్టుకురా– ఎవరి స్థలమైందీ అదే చెబుతుంది'' అన్నాడు రాముడు. ''పట్టా అడిగే స్థితికి వచ్చారా?'' బుసకొట్టాడు పుణ్యకోటి. ''పాపం పెంచుకున్నావంటే, పట్నం వెళ్ళి పోలీసుల్ని పిలుచుకురావాల్సిన అవసరం కూడా వస్తుంది!'' అని రాముడు అనగానే, ''అదీ చూస్తాం... రండ్రా!'' అని పొగలు కక్కుతూ, మందీ మార్బలంతో వెళ్ళిపోయాడు పుణ్యకోటి.

కృష్ణంరాజు, శ్రీధర్, రావు గోపాలరావు, శరత్‌బాబు, సారధి, ఎం. రంగారావు, అర్జా జనార్ధనరావు, కాశీనాథ్ తాత, గరగ, చంద్రకళ, ప్రభ, సంగీత, అనిత, నిర్మల, స్వర్ణ నటించిన భారతీ ఆర్ట్ క్రియేషన్స్ ''రాముడు–రంగడు'' వర్ణ చిత్రానికి తమ్మా రఘునాధరెడ్డి నిర్మాత. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. రాజశ్రీ, లక్ష్మణ్‌గోరే, చక్రవర్తి, నాయని మహేశ్వరరావు, [illegible]

చంద్రమోహన్, మాధవి



మోహన్‌జీ – జగన్, మనోహన్ దత్, పొన్నతోట రఘురాం, ముత్యాల సుబ్బయ్య, భీమవరపు బుచ్చిరెడ్డి సాంకేతిక శాఖలు నిర్వహించారు.

ఎంకి - నాయుడుబావ

బి ఎన్. రెడ్డి రోడ్‌లోని సురేష్ వారి కార్యాలయం ఎంతో హడావిడిగా వుంది. వెంకటేశ్ ఎంటర్‌ప్రైసెస్ పతాకంలో ''ఎంకి – నాయుడు బావ'' వర్ణ చిత్రాన్ని సమర్పించే డి. రామానాయుడు తన యూనిట్‌లోనివారికి ఏవేవో సూచనలిస్తున్నవారల్లా నన్ను చూడగానే ''మా యూనిట్ అంతా ఈవేళ రాత్రే బయలుదేరుతున్నాం. కారంచేడు, శ్రీశైలం, సంగంజాగర్లమూడి ప్రాంతాలలో ఔట్‌డోర్ షూటింగ్ అక్టోబర్‌కి 10కి పూర్తవ్వాలి,'' అన్నారు. బోయిన సుబ్బారావు దర్శకత్వంలో డి. వెంకటేశ్‌బాబు నిర్మించే ఈ చిత్రంలో శోభన్‌బాబు, వాణిశ్రీ, చంద్రమోహన్, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి, రాజ్‌బాబు, అల్లు రామలింగయ్య, మాదాల రంగారావు, జానకి, చంద్రకళ, రాజసులోచన, జయమాలిని పాల్గొంటున్నారు. పినిశెట్టి కథకుడు. ఆయనతో కలిసి మోదుకూరి జాన్సన్ సంభాషణలు రాశారు. ఆత్రేయ గీతాలకు మహదేవన్ బాణీలు కూర్చారు. సుందరం ఛాయాగ్రాహకుడు. డిసెంబర్ విడుదల.

ఐదు చిత్రాలలో ఒకే పేరు

''జంజీర్, దీవార్, త్రిశూల్, డాన్'' చిత్రాలలో అమితాబ్‌బచ్‌చన్ ధరించిన పాత్రల పేర్లన్నీ 'విజయ్'. ''ది గ్రేంట్ గాంబ్లర్''లో కూడా అదే పేరే. ఈ కథలన్నీ రాసినవారు సలీమ్–జవేద్. ''షోలే''లో మాత్రం అతని పాత్ర పేరు 'జయ్'.

అమితాబ్ గాయకుడు కూడా. ఎస్. ఎస్. మూవిటోన్‌వారి 'దేశ్‌ప్రేమి'లో లతామంగేష్కర్‌తో కలిసి రెండు యుగళగీతాలు, ''నట్వర్‌లాల్'' చిత్రంలో ఒక సోలో పాడాడు.

'రావణుడే రాముడైతే'లో లత, నాగేశ్వరరావు



హేమమాలిని దుఃఖం

తన గృహానికి సమీపంగా వున్న విల్లాపార్లే స్మశానంలోనో, శాంతాక్రుజ్ స్మశానంలోనో కాక పది మైళ్ళ దూరంలో వున్న సియాన్ స్మశానంలో తన తండ్రి శవానికి దహనసంస్కారాలు జరగాలని హేమమాలిని కోరింది. ''దగ్గరగా వున్న స్మశానాలైతే, ప్రతిరోజూ ఆ దారులవెంబడి వెళ్తాంటే నాన్నగారిని తలచుకొని దుఃఖాన్ని భరించలేను,'' అని బావురుమందట.

హైద్రాబాద్ సినిమా

'పల్లె గెల్చింది'లో ఒరియా నటి

పల్లె పట్టు నేపధ్యంగా వాస్తవానికి సాధ్యమైనంత సన్నిహితంగా వుండే సమకాలిక సామాజిక సమస్యా చిత్రాలు తీయాలన్న తపన ఇటీవల మళ్లీ యువతరం వారిలో కానవస్తోంది. అభిసాలం గోపాలదాస్ శాంత్ సారధ్యాన శంకర్ మూవీస్ అనే సంస్థ 'పల్లె గెల్చింది' అనే చిత్రం తీస్తున్నది. ఆగస్టు 21న షూటింగు ప్రారంభమైన ఈ చిత్రానికి కథ గోపాల ప్రమీల వ్రాశారు. గోపాలదాస్ శాంత్ చిత్ర కథ, మాటలు వ్రాసి, దర్శకత్వం వహిస్తున్నారు. కామెరా — వై. మహీధరకుమార్, రూప రచన — కిషన్‌భండారి, ఎడిటింగు — కె. ఎస్. మోహనరావు. ఇప్పటికి నిర్ణయమైన నటీనటులు — సబీనా, నాగమణి (ఒరియా నటి), లలిత, సత్యేంద్రకుమార్, శ్రీను, శివారెడ్డి, కళాకర్, భగవంతం, ఆంజనేయులు.

'బంగారు బాట'

ఆంజనేయస్వామి గుడి, అర్చకుడు హారతి ఇస్తున్నాడు. 15 ఏండ్ల ఒక బాల తడుముకుంటూ మండపంలోకి వచ్చి, గంట వున్న చోటికి వెళ్లి ఠంగ్ ఠంగ్‌మని రెండుసార్లు గంట కొట్టింది. కట్ అన్నారు డైరెక్టరు టి. గోపాలకృష్ణ. షాట్ ఓ. కె. అన్నారు కామెరామన్ ఎస్. హరనాథ్. వినాయకచవితి వెళ్లిన మర్నాటి ఉదయం అన్నపూర్ణా స్టూడియోలోని రెండవ ఫ్లోరులో ఈ దృశ్యం చిత్రీకరణతో ప్రారంభమయింది సంజయ్ ఆర్ట్ ఫిలింస్ 'బంగారు బాట' చిత్రం షూటింగు. అంతకుముందు లాంఛనంగా రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ దివి కొండయ్యచౌదరి కామెరా స్విచ్ ఆన్ చేయటం, సమాచారశాఖ సంచాలకుడు డాక్టర్ ఎ. ఆర్. బాజీ క్లాప్ కొట్టటం జరిగాయి.

ఆ 15 ఏండ్ల దృష్టిలేని బాలిక భూమికను కుమారి భావన నిర్వహిస్తున్నది. నాయక పాత్రను ఈశ్వరరావు ధరిస్తున్నారు. 'మంచికి స్థానం లేదు' అనే రాబోవు చిత్రంలో నాయక పాత్ర నిర్వహించిన వరంగల్లు విజయకుమార్ ఈ చిత్రంలో విలన్‌గా కనిపించబోతున్నారు. ఇంకా చిట్టిబాబు, కాకరాల, ఎ. ఎం. రాజా, మారుతి సుబ్బారావు, కె హనుమంతరావు, ఎల్. వి. ప్రసాద్, నరసింహం, బసవయ్య, వేదయ్య, ఉపేంద్ర, జ్యోతి, విజయశ్రీ, హంస, పార్వతి, సుశీలారాణి — ఇత్యాది పాత కొత్త నటీనటులు ఈ చిత్రంలో వుంటారు.

పట్టాభద్రుడు సి. పుల్లయ్య నిర్మించే ఈ చిత్రానికి కధకుడు — త్రివేది. మాటలు — అనంత్. పాటలు—ఆరుద్ర, దాశరథి, సంగీతం — ఘంటసాల విజయకుమార్. కళ — జె. సూర్యనారాయణ, కూర్పు — ఎ. వెంకటేశ్వరరావు, నిర్మాణ నిర్వహణ — సింహం.

ఈ చిత్రంలో రెండే రెండు పాటలుంటాయంటూ 'టేప్' వేసి వినిపించారు పుల్లయ్య. శ్రావ్యంగా వున్నాయి. 'వేయేళ్లు నీవూ చల్లగా వుండాలి, ఏటేటా నేను ఈ పాట పాడాలి' అన్నది మరీను.



'తాయారమ్మ - బంగారయ్య'లో సత్యనారాయణ

'నన్ను చూసి నవ్వకండి'

అంటూ ఒక చిత్రం తీయ తలపెట్టారు డాక్టర్ ఎస్. ఎ. ఎస్. బాబు - బాబు చిత్ర బానర్‌తో. మలయాళ చిత్రాలలో నాయక పాత్రధారి రవికుమార్‌నీ, శ్రీనాథ్ అనే కొత్త నటుణ్ణి తెలుగు తెరకు పరిచయం చేయబోతున్నారు ఈ చిత్రం ద్వారా. మమత తొలిసారి నాయికగా నటించబోతున్నది.

కథ, చిత్రకథ, మాటలు, పాటలు, దర్శకత్వం — శ్రీపతి. కామెరా — శరత్, కొన్ని పాటలు — డాక్టర్ అంతటి, జి. వి. రామకృష్ణారావు, సూర్యారావు. సంగీతం — సత్యారావు, కళ — సాయికుమార్, కూర్పు — రవి, నిర్మాణ నిర్వహణ— రాధాకృష్ణయ్య.

రామకృష్ణ, ఆనంద్, సుశీల, జానకి పాడిన 5 పాటల రికార్డింగు అయింది. అక్టోబర్‌లో షూటింగు ప్రారంభించాలని అనుకుంటున్నారు.

'వీడని మమత'

శ్రీ రాఘవేంద్రా ఫిలింస్ 'వీడని మమత' తారాబలం ఈమధ్య పెరిగింది. సత్యేంద్రకుమార్, స్వప్న, రూప ముఖ్య భూమికలు నిర్వహించబోతున్నారు. చక్కని సంగీతం ఈ చిత్రంలో ముఖ్యాంశం కాగలదనిపిస్తోంది. మొన్నీమధ్య వారి ఆఫీసుకు వెళ్లినప్పుడు సంగీత దర్శకుడు విజయ్ ఈ చిత్రానికి తయారు చేసిన ఒక ఘజల్ వినిపించారు 'వహ్వాలతో ఖుషీపడితే వచ్చెడిదేమీ, జీవిత మొక బుడగయని తెలియరాదేమీ' అని ఎ. వేణుగోపాల్ వ్రాసిన ఆ పాట వింటుంటే — అబ్బా మంచి సంగీతం విని ఎంత కాలమయిందా అనిపించింది. రమాకాంతపిళ్ళై దర్శకత్వం వహించే ఈ చిత్రం షూటింగు రెండవ షెడ్యూలు కూడా అక్టోబరులో జరగగలదని తెలిసింది.

'ఇద్దరూ అసాధ్యులే'

శ్రీ సారథీ స్టూడియోస్ ''అన్నదమ్ముల సవాల్'' అఖండ విజయం ఆర్జించటంతో దాని నిర్మాతలు గుళ్లపల్లి దుర్గాప్రసాదరావు, పర్వతనేని శశిభూషణ్ ఇద్దరూ ''అసాధ్యులే'' అనిపించుకున్నారు. ఆ మాట పొల్లుమాట కాదని నిరూపించేందుకు కాబోలు వారు ఇప్పుడు 'ఇద్దరూ అసాధ్యులే' అనే పేరుతోనే అంతకన్నా భారీ చిత్రం తీస్తున్నారు. భాద్రపద శుద్ధ సప్తమి శనివారం (9–9–78) పూర్వాహ్ణంలో శుభలగ్నాన ఈ చిత్ర 'ముహూర్తం' శ్రీ సారథీ స్టూడియోస్ రెండవ ఫ్లోర్‌లో నిరాడంబరంగా జరిగింది. వినాయక, లక్ష్మి, వెంకటేశ్వర, సరస్వతీ పటాలకు శశిభూషణ్ దంపతులు పూజ చేయడం, ముఖ్యులంతా కొబ్బరికాయలు కొట్టడం అయిన పిమ్మట పర్వతనేని చంద్రశేఖరరావు పత్ని నాగరత్నమ్మ కామెరా స్విచ్ ఆన్ చేయగా కాట్రగడ్డ శ్రీనివాసరావు సతి వెంకటలక్ష్మమ్మ క్లాప్ కొట్టారు. తొలి షాట్ ఒక సాధారణ కుటుంబపు వంట ఇంట్లో అన్నం కంచం చేతపుచ్చుకుని అన్నపూర్ణవలె అగుపించే షావుకారు జానకిపై తీయబడింది.

ఈ చిత్రంలోని ఇతర తారలు — కృష్ణ, రజనీకాంత్, నాగభూషణం, చలం, గిరిబాబు, రామలింగయ్య, రంగారావు, జగ్గారావు, లత, కవిత, గీత, అరుణా ఇరానీ వగైరా.

ఈస్ట్‌మన్ కలర్‌లో తీసే ఈ స్కోప్ చిత్రానికి — స్క్రీన్‌ప్లే, దర్శకత్వం — కె. ఎస్. ఆర్. దాస్, కామెరా - ఎస్. ఎస్. లాల్, కథ, సంభాషణలు — మహారథి, పాటలు—ఆత్రేయ (4), దాశరథి (1), సుందరరామమూర్తి (1). సంగీతం — సత్యం. కళ — వి. కృష్ణమూర్తి.

సంక్రాంతికి లేదా ఆలోగానే విడుదల చేసే వుద్దేశంతో షూటింగు షెడ్యూళ్లు నిర్ణయించుకున్నారు.

— ఎం. ఎస్. శర్మ


మళ్ళీ మీ రోజువారీ పనులు మామూలుగా చేసుకోవాలని ఆత్రుతగా ఉందా మీకు?

గ్లాక్సోస్-డి®

అలసటను ఎదుర్కొనేందుకు వెంటనే శక్తిని సమకూరుస్తుంది.

గ్లాక్సోస్-డి తో మీరు మామూలుగా మీ ఇంటి పనులు చేసుకునేందుకు సిద్ధం కావచ్చు. గ్లాక్సోస్-డి మీ శరీరానికి కావలసిన ముఖ్యమైన శక్తిని అందజేస్తుంది. డాక్టర్లచే సిఫారసు చేయబడుతున్న గ్లాక్సోస్-డి, విటమిన్ డి, కాల్షియం, భాస్వరంతో బలపరచబడిన హైగ్రేడ్ గ్లూకోజ్.

గ్లాక్సోస్-డి అలసటను దూరం చేసి మళ్ళీ మీరు ఇంటి పనులు మామూలుగా చేసుకొనేందుకు కావలసిన శక్తిని సమకూరుస్తుంది.




గ్లాక్సోస్-డి®

కుటుంబానికంతటికీ ఇట్టే శక్తినిచ్చేందుకు.

dCA/GL/54 TEL

రూ. 80 విలువ చేసే సొగసుకు మీరిచ్చే వెల కేవలం రూ. 60



అందంగా, దర్జాగా!

పోలియెస్టర్ మిశ్రిత సూటింగులు మరియు షర్టింగులు, 100% కాటన్, పాప్లిన్స్, డ్రిల్స్, గేబర్డిన్స్, టస్సూర్స్, ఫుల్ వాయిల్స్, కేంబ్రిక్స్, ప్రింట్స్ మొదలైనవి. మీరు కోరుకునే రంగుల్లో, తీరుల్లో-అన్నీ సరసమైన ధరలోనే.

మదురా బట్టలు

తయారు చేయువారు:

మదురా కోట్స్

303 TEL

మదురా హౌస్ ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ : 156, వస్త్రలత, విజయవాడ 520 001. మదురా హౌస్ ఇండియా కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ : 7-3-710 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. శ్రీలక్ష్మీ టెక్స్‌టైల్స్, బెసెంట్ రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ 520 002.

హైదరాబాద్ నోట్‌బుక్

—తిరుమల రామచంద్ర

మీనార్ ఎక్స్‌ప్రెస్ :—

హైదరాబాద్-బొంబాయి మధ్య ఆగస్టు 17వ తేదీ నుండి గంటకు 110 కిలోమీటర్ల వేగంతో నడిచే సూపర్ ఎక్స్‌ప్రెస్ "మీనార్ ఎక్స్‌ప్రెస్" రాకపోకలు ప్రారంభించింది. ఇది గమ్యాన్ని 13 గంటల 25 నిమిషాలకు చేరుకుంటుంది. దీనిలో 750 బెర్తులు,సీట్లు. అదనంగా 80 సీట్లున్నాయి. బెర్తులకు కుషన్లున్నాయి. ఇది మధ్యన ఐదు స్టేషనులలో మాత్రం ఆగుతుంది. అంతా సెకెండ్ క్లాసే. దక్షిణ మధ్య రైల్వేలో దీనితో నూతన శకం ప్రారంభమయిందనవచ్చు.

డాక్టర్ ఎ.ఆర్. బాజీకి సన్మానం :—

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార ప్రచార శాఖకు కొత్తగా డైరెక్టరు జనరలుగా నియమితులైన డాక్టర్ ఎ ఆర్. బాజీని నగరంలోని అరు నాటక సంఘాలు ఆగస్టు 24వ తేదీన రవీంద్ర భారతిలో సన్మానించాయి. ఈ సన్మానం థియేటర్ కన్సార్టియం పక్షాన జరిగింది. శ్రీ వి సుబ్బారావు స్వాగతం చెప్పగా, శ్రీ మదన్‌మోహన్, శ్రీ కామేశ్వరరావు, శ్రీ పోతుకూచి, శ్రీ బాజీ సమర్ధతను ప్రశంసించారు. ఆయన వక్త, క్రీడా నిపుణుడు సాంస్కృతిక కార్యకర్త, నటుడు అని మద్రాసు విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పుచ్చుకున్న తర్వాత గౌహతి విశ్వవిద్యాలయంలో పనిచేశారని, తర్వాత పుజలాలీ కమీషన్ కార్యదర్శిగాను, కేంద్ర ప్రభుత్వం పరిశోధన ప్రచురణశాఖ డైరెక్టరుగావుంటూ, స్వరాష్ట్రానికి సేవచేయడం కోసం వచ్చారని వక్తలన్నారు. పెక్కు సాంస్కృతిక సంస్థలు డాక్టర్ బాజీని పుష్పమాలలతో అలంకరించాయి. అధ్యక్షత వహించిన శ్రీ పేకేటి శివరాం డాక్టర్ బాజీవల్ల రాష్ట్రంలో కళాసాంస్కృతిక పునరుద్ధరణ జరుగుతుందంటూ, అందరూ పూదండలిస్తున్నారు. "ఈ కైదండ ఇచ్చుచుంటిని గైకొనుమా మిత్రమా బాజీ" అని చమత్కరించారు. డాక్టర్ బాజీ కృతజ్ఞత తెలుపుతూ, ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప నాటక సంప్రదాయం వుందని, తెలుగుజాతి సంస్కృతిగలజాతి అని, ప్రతిరంగంలోను సర్వ వాత్మకతవుందని, ఆంధ్ర చరితలోని స్వర్ణాధ్యాయం గురించి వ్రాయవలదాన్ని, తెలుగుజాతి మనస్సును అన్నిరంగాలలోను దేశంలోని వివిధ ప్రాంతాలకు, వివిధ దేశాలకు తెలియపరచడానికి ప్రయత్నిస్తానన్నారు. శ్రీ సుబ్బారావు ధన్యవాదాలతో సభ సమాప్తమైంది. ఈ సందర్భంలో శ్రీ అత్తిలి కృష్ణారావురచించిన "తూర్పురేఖలు" గ్రామాలలోని పెద్దలు గిరిజనులను దోపిడీ చేసే క్రమబద్ధమైన కుట్రను తెలిపే గొప్పనాటకం - థియేటర్ కన్సార్టియం ప్రదర్శించింది. నటులందరూ గొప్పగా నటించారు. నాటకం ముగింపు-మోసం చేస్తున్న గ్రామపెద్దలను హతమార్చడంతో ప్రేక్షకులు ఏకీభవించకపోయినా, నాటక ప్రదర్శన అత్యద్భుతం. జముకులవాడు-కె. రాజారావు, సోమయ్య-వై. గోపాలరావు, సత్తెయ్య-యడవల్లి సూర్యనారాయణ, సుక్కడు-ఎం. చంద్రకుమార్, పోలీసువీరాస్వామి - ఎస్. వెంకటేశ్వరరాజు, ఫారెస్టుగార్డు - పి. కె. కె ప్రసాద్, బోడెయ్య-వి. శేషాచార్యులు, పాపన్నబుగత - శంకర్, సోమయ్య భార్యగా శ్రీమతి మల్లాది విజయలక్ష్మి చాల సముచితంగా, కలిసికట్టుగా నటించి, ఈ నాటకం గొప్పగా రక్తికట్టించారు. శ్రీ టి. శివ రామకృష్ణారావు దర్శకత్వం వహించారు; శ్రీ వి. శేషగిరిరావు (డక్కన్ క్రానికల్) సంగీత దర్శకత్వం నిర్వహించారు.

మంత్రుల ఆలస్యం :

తమిళనాడులో డి. ఎం. కె. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో ఒకమారు శ్రీ అణ్ణాదురై పత్రికా రచయితల గోష్ఠి ఏర్పాటు చేశారు. ఒక సాయంకాలం 5-00 గంటలకు క్రొత్త ప్రభుత్వం టంచన్‌గా వుంటుందని భ్రమపడిన పత్రికలవారు సరిగ్గా 5-00 కు హాజరయ్యారు. ఐదున్నర. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది, పదకొండు, పన్నెండు, అర్ధరాత్రి, ఒకటి-రెండు కొట్టింది అప్పుడు వచ్చారు ఆయన. ఆలస్యమయినందుకు క్షమాపణ ఏమీ కోరలేదు. కవిత్వంతో మొదలు పెట్టారు - "నాకు సూర్యుడు లేడు, చంద్రుడు లేడు. దిక్కులు లేవు. కాలాన్ని నేనెప్పుడూ గుర్తించలేదు. కాలం నా చేతిలోనేవుందిగాని. నేను కాలంచేతిలో లేను..." అంటూ. మన మంత్రులుకూడ సభలకు ఆలస్యంగా రావడం పరిపాటి. ప్రేక్షకులు, శ్రోతలు నిరీక్షిస్తూ కూర్చోవాలి. చివరకు. "అనివార్య కారణాలవల్ల మంత్రిగారు రాలేకపోతున్నారు" అని సభా నిర్వాహకులు ప్రకటించడమూ పరిపాటి. ఈ సంప్రదాయం విధాన సభకూ, విధాన పరిషత్తుకూ ప్రాకింది. ఆగస్టు 29 న, సెప్టెంబర్ 1 వ తేదీ మంత్రులు లేనందున కార్యక్రమాలకు గంటకు పైగా విఘ్నం కలిగింది. ప్రశ్నోత్తరాల సమయం- తీర్మానాల ప్రతిపాదన. చర్చల కాలం ముందుగానే నిర్ణీతమయి వుంటుంది. అయినా మంత్రులకు తీరికలేకపోవడం వింత.

ఉపశ్రుతి :—

"అబ్బ! కలపవృక్షం సార్ మీరు!" అని ప్రశంసించింది అముక్త ఒక పెద్దమనిషిని. "కల్పవృక్షమని మీ అభిప్రాయమా?" అని అడిగాడు అముక్తను ఒక విద్వాంసుడు. "కల్ప వృక్షంకూడ చెట్టే కదండీ. కలప ఖరీదుకూడ ఇప్పుడు చాల ఎక్కువ." అన్నది అముక్త.




సైన్సులో సరదాలు

కాలిన దారానికి ఎంత బలం?

— డాక్టర్. మహీధర నళినీమోహన్.

గరిటెడు ఉప్పు రెండు గరిటెల నీళ్ళల్లో వేసి, అందులో మూరెడేసి పొడుగుదారం ముక్కలు రెండు నానబెట్టు. ఒక గంట సేపు నాననిచ్చి, వాటికి అంటుకున్న ఉప్పుతో సహా ఒక కర్ర ముక్కకి వేలాడతియ్యి. అదే రకం దారంనుంచి మరో రెండు ముక్కలు కత్తిరించి, ఉప్పునీటిలో నానబెట్టకుండా అదే కర్రకి వేలాడదియ్యి. ఆ దారాలరెండవ కొసలకి ఒక్కొక్క పేపరు క్లిప్పుగాని,



రెండు మూడు గుండుసూదులుగాని కట్టి, కొన్ని గంటలపాటు ఆరబెట్టు.

అవి బాగా ఎండిన తరువాత మీ స్నేహితులని పిలిచి ఈ గారడీ చెయ్యి. వేలాడ తీసిన దారాలన్నీ వాళ్ళకి ఒక్కలాగే కనిపిస్తాయి. వాటిలో రెండు దారాలు ఉప్పులో నానినట్లు వాళ్ళకి తెలియదు.

అగ్గిపుల్ల గీసి మొదటి దారాన్ని అడుగున- పేపరు క్లిప్పుకట్టిన చోట- అంటించు అందరూ చూస్తూ ఉండగా ఆ దారం చుర చురా కాలి మసి - అయిపోతుంది. కాని, కాలిపోయిన దారం తాలూకు మసి చివర ఆ పేపరు క్లిప్పు అలా వేలాడుతూనే ఉండి పోతుంది కింద పడిపోకుండా !

ఆశ్చర్యపోతున్న మీ స్నేహితులు చూస్తూ ఉండగానే రెండవ ఉప్పుదారాన్ని కూడా ఇల్లాగే వెలిగించు అదికూడా కాలిపోయిన తరవాత కూడా క్లిప్పు బరువును మోస్తూ ఉండి పోతుంది

తరువాత మిగిలిన రెండు (మామూలు) దారాలనూ అంటించే అవకాశం మీ స్నేహితులకియ్యి. వాళ్ళు వెలిగించి వెలిగించ గానే క్లిప్పులు తెగి కింద పడిపోతాయి. నువ్వు కాల్చిన దారాల మసి ఇంకా వేలాడు తూనే ఉండడం చూసి, అవి నిజంగా తగుల బడ్డాయో లేదో అనే అనుమానంతో వాటిని ముట్టుకుని చూస్తారు. వెంటనే ఆ మసి పొడి పొడిగా రాలి పడిపోతుంది.

ఇంతకీ దారంనుండిపోగా మిగిలిన మసికి క్లిప్పును మోయగలిగినంత బలం ఎల్లా వచ్చింది ? దారానికి అంటుకున్న ఉప్పు రేణువులు మంట వేడికి కరిగి దారంకాలిన బొగ్గుతో కలిసి ఒక కొత్త పదార్థం తయారవుతుంది. దానికి మామూలుదారపు మసి కన్నా కాస్త ఎక్కువ బలం. అది పేపరుక్లిప్పును నిలువబెట్టడానికి చాలు.


ఉత్తరాలు : పాఠకులకు మనవి

★ ఉత్తరాలు స్పష్టంగా తెలుగులో వ్రాసి చివర స్పష్టంగా తమ పేరు చిరునామా వ్రాయాలి.

★ సంతకాలు పెడితే పేరు అర్థం కాదు కనుక దాని క్రింద పూర్తి పేరు కూడా వ్రాయాలి.

★ ఉత్తరాలు త్రిప్పి పంపమంటూ కొందరు తపాలా బిళ్లలు పంపుతున్నారు. ఉత్తరాలు తిప్పి పంపడం సాధ్యం కాదు.

★ వచ్చిన అన్ని ఉత్తరాలు వేయడం ఎప్పుడూ సాధ్యం కాదు. కొన్నింటిని సంక్షిప్తం చేసి వేయవలసి ఉంటుంది. కూడా. ఏ ఉత్తరమైనా వ్రాసేవారి చిరునామాతో కూడా ఉండటం అవసరం. — సం.



ఫాలాక్షుని డైరీ

పరమగురుని హెచ్చరిక!

సినిమాలలో సెక్సు సీనులు, వగైరాలు ఎక్కువవడమేగాక, ఆ రకం బొమ్మలు పోస్టర్ల మీద బాహాటంగా రావడమేగాకుండా యిప్పుడు రాను రానూ ఆ రకం బొమ్మలు నలభై యాభై, పాతిక, యిరవై, పదిహేను అడుగుల ఎత్తులలో మనిషి ఆకారంలో బొమ్మలు ప్లయివుడ్ వంటి వాటి మీద వేసి, కత్తిరించినవి పెట్టున్నారనీ వీటివల్ల జన నైతిక పతనమేగాక, రాష్ట్రీ ఇబ్బందులు, ఘాతకపోకల అటంకాలూ, కూడా కలుగుతున్నాయని మద్రాసులో పోలీసు కమిషనరు పరమగురుగారన్నారట పత్రికా విలేఖరులతో. ఈ రకం బొమ్మలు వేసిన ఆర్టిస్టులపైనా, పబ్లిసిటీ సంస్థలపైనా, ఆ బొమ్మలు పెట్టిన స్థలం సొంతదారుల మీదా కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయనన్నారట. ఇటీవల విడుదలైన తమిళ సినిమాలలో యీ రకం పబ్లిసిటీ బాగా ఎక్కువయ్యింది. అవళ్ ఒరుపచ్చ కుళందై (ఆమె ఒక పసిపాప) అనే సినిమాలో హీరోయినుగారు కూర్చున్నపోజులో పదడుగుల కటవుట్ ఒకటి. సాయిందాడమ్మా సాయిందాడు (ఊగి ఆడు అమ్మా ఊగిఆడు.) అనే సినిమాలో నటి శ్రీదేవి బొమ్మ, వగైరాలు చాలా పెద్దవి పెట్టినవి పోలీసులు తీసేశారట.

రైళ్ల చరిత్రలో వింత!

పోయిన వేసంగులకు ఉత్తరభారతదేశంలో, ప్రత్యేకించి ఢిల్లీ విభాగంలోని రైళ్ళు కిక్కిరిసి వుంటున్న కాలంలో మే 22వ తేదీన అహ్మదాబాదు నుంచి ఢిల్లీవెళ్ళిన ఒకరైలులో కేవలం పదహారు మంది మొదటి తరగతి ప్రయాణీకులున్నారట. రెండో తరగతిలో కనీసం ఒక్కడుకూడా లేడట. ఇంతవరకూ ఎక్స్‌ప్రెస్ రైళ్ళ చరిత్రలో యిలాటి వింత జరగలేదనీ, యీ రైలు 32 గంటల ప్రయాణంలోనూ రెండో తరగతి వాడొక్కడూ ఎక్కకపోడం ఆశ్చర్యకరమైన విషయం అవటాని లోక్ సభ వాపోయిందట. ఒహవేళ లెక్కకురాని, టిక్కెట్టులేని ప్రయాణీకులుండుండచ్చు కదా!

నాలుగ్గంటల నిరాహారదీక్ష!

ఆగ్రాలో జరిగిన కాల్పుల విషయంలో విచారణ జరపాలని అందుగ్గాను తానునిశ్చయంగా నిరాహారదీక్ష కొనసాగిస్తానని ఆ కాలంలో పచ్చి మంచినీళ్ళుకూడా ముట్టనని శపథంచేసిన సి.పి.ఐ. లీడరు యం.యస్. గోవిందన్‌నాయర్ ఒకరోజు పుదయం సుష్టుగా టిఫిను తిని తొమ్మిదింటికి నిరాహారదీక్ష ప్రారంభించి ఆ రోజు ఒంటి గంట వరకూ పచ్చి మంచి నీళ్ళయినా ముట్టక, ఒంటి గంటకు చక్కని భోజనం ముందుకూర్చుని నా నిరాహారదీక్షకాలంముగిసిపోయింది అన్నారట లౌక్యుడాయన.

కోతుల కోపం!

నాగపూరులో మహల్ ప్రాంతంలో ఒక కోతి చనిపోయిందట. ఆ చావుకి మనుష్యులేకారణమని వో నాలుగు కోతులు నిర్ణయించుకునివిజృంభించి కనుపించిన వారిమీద లంఘించి, చీల్చి చండాడాయట. మొత్తం పదిహేనుమంది తీవ్రంగా గాయపడ్డారట. ఒకామెకు పన్నెండు కుట్లు కూడా వేయాల్సి వచ్చిందాగాయాలు లోతుగా అయినందువల్ల.

ఫాలాక్షుని డైరీ

భార్య తలతో పోలీసుస్టేషన్‌కి!

ఆశపాలయం అనే వూరికి చెందిన 30 ఏళ్ళ తిమ్మరాయన్ అనే అతనికి, అతనిభార్య 27 ఏళ్ళ అక్కయ్యమ్మకూ అను నిత్యం పోరుతో పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేదట. చిచ్చితో కాపురం చేయను అనేసి అక్కయ్యమ్మ పుట్టింటికి వెళ్ళిపోయిందట. తిమ్మరాయన్ ఆమె పుట్టింటికివెళ్ళి తనతో తనభార్యను రమ్మనమంటే "ఉండియాడు" అన్నదట. దాంతో తిమ్మరాయన్ పక్కనున్న కొడవలితో అమెతల తెగిపడేలా నరికి ఆ తలను ఒక చేత్తో, కొడవలిని ఒక చేత్తో పుచ్చుకుని పూరేగింపుగా నడుస్తూ పోలీసు స్టేషనుకు వెళ్ళి తన భార్య తలను టేబులుమీద పెట్టేశాడట.

ప్రమాదానికి దారితీసిన ప్రేమాయణం


కాశీపురం అనే వూరికి చెందిన 32 ఏళ్ళ మురుగేశన్ అనే అతను అదే వూరిలో ఒకామెతో రహస్య ప్రేమాయణం పెట్టుకున్నాడట. ఏదో కారణంగా వారిద్దరికీ తగవు వచ్చి నీ ముఖం చూడను పో అని మురుగేశన్ అనింటి కొచ్చేసి ఆనాటి నుంచీ చక్కగా తనభార్య 22 ఏళ్ళ ధనంతోనే వుంటూ తన ఇడ్లీ, వడ, దోసెల వ్యాపారం చూసుకో నారంభించాడట. తన ప్రియుడు తిరిగిరాకపోయేసరికా ప్రేయసి తిన్నగా అతని యింటి పక్కిల్లు అద్దెకు తీసుకుని, అతన్ని తనవైపు మళ్ళించుకుందామని ఈ ప్రేమాయణం ధనం కంటపడి పోరిపీజిమ్మడా అని వడలు వేపుతున్న నూని అతని ముఖాన్న పోసిందట. దాంతో మొర్రోమనా మురుగేశన్ ఆసుపత్రి పాలయ్యాడట.

పసివానికి ప్రమాదం—ముగ్గురి మరణం

తమిళనాడుకు చెందిన మేరూరులో 32 ఏళ్ళ భాగ్యసామి అనే రజకుడు, అతనిభార్య 28 ఏళ్ళ పరిపూర్ణం, చాకిరేవులో బట్టలుతుక్కుంటూ మూడేళ్ళ కూతురు జ్యోతిని, ఏడాది పిల్లాడు సెల్వరాజ్‌ను వో చెట్టుకింద కూర్చో బెట్టారట. సెల్వరాజ్ పాక్కుంటూ వెళ్ళి నూతిలో పడిపోయాడట. తమ్ముణ్ణి పట్టుకుందామని వెళ్ళిన జ్యోతి కూడా పడిపోయిందట. ఇది దూరాన్నుంచి చూసిన పరిపూర్ణం పరుగునవచ్చి పిల్లలను రక్షించాలని నూతిలో దూకిందట. వెనువెంట అమె భర్తకూడా దూకేశాడట. ఒక భాగ్యసామి తప్ప మిగిలిన ముగ్గురూ చనిపోయారట.

గుడ్డి నమ్మకం!

బెల్‌ఖారా అనే వూరిలో ఒక గుడ్డి అతను తనకు చూపు వస్తుందనే మూఢ నమ్మకంతో వో తొమ్మిదేళ్ళ పిల్లనెత్తుకుపోయి కాళికాదేవి ముందు బలి యిచ్చాడట. అతని చూపురాలేదు గానీ, పోలీసులొచ్చారట చూడ్డానికి ఆ తరువాత.


TATA'S
501
NEW BLUE DETERGENT BAR
501

కొసమెరుపు

ప్రతాపరవిశంకర్

"మీ పేరు తెలుసుకోవచ్చా?" అడిగాడు రాంబాబు. "తప్పకుండా తెలుసుకోవచ్చు. సూర్యకుమారి" నవ్వుతూ చెప్పిందా అమ్మాయి.

"మీకు ఇది మొదటి ఇంటర్వ్యూనా?" అడిగాడు.

"కాదు. పదహారో ఇంటర్వ్యూ ఐవుండవచ్చు.... మరి మీకు?" తిరిగి ప్రశ్నించింది సూర్యకుమారి.

"మీకంటే ఓ నాలుగు ఎక్కువే"

"ఇంతకీ మీపేరు చెప్పనేలేదు" సూర్యకుమారి అడిగింది.

"రాంబాబు" కొంచెం సిగ్గుపడుతూ చెప్పాడు.

తర్వాత ఇద్దరూ ఉద్యోగ విషయాల గురించి మాట్లాడుకోవడం మొదలు పెట్టారు

సూర్యకుమారి – రాంబాబు ఓగంటన్నర క్రితం రైల్లో కలుసుకున్నారు. ఏదో స్టేషన్‌లో రాంబాబు కంపార్ట్మెంటులో ఎక్కింది సూర్యకుమారి ఆమె చేతిలో ఫైలు, ఆమె వాలకం చూసి ఆ అమ్మాయి కూడా తనలాగే ఇంటర్వ్యూకి బయల్దేరిందేమో అనుకున్నాడు రాంబాబు. పలకరించా లనిపించింది.


కాని వెంటనే పలకరించలేక పోయేడు.

రాంబాబు కో ఎడ్యుకేషన్ వున్న కాలేజీలో చదివినా ఆడపిల్లలతో పరిచయాలుగానీ, స్నేహాలుగానీ చేసి ఎరుగడు. అమ్మాయిలతో మాట్లాడాలంటే రాంబాబుకు సిగ్గు ముంచుకు వస్తుంది. మనసులో మాట్లాడాలనే వున్నా ఏదో భయం వల్ల ఎప్పుడూ ధైర్యం చెయ్యలేక పోయేడు.

చదువు పూర్తయి ఉద్యోగం కోసం ఈ ఇంటర్వ్యూలకు తిరగడం మొదలు పెట్టిన తర్వాత అతనిలో భయం కొంచెం పోయి దాని స్థానంలో ధైర్యం వచ్చింది. అందుకే ఇంటర్వ్యూకు వచ్చిన ఆఫీసు దగ్గర సూర్యకుమారిని తనె ముందుగా పలకరించగలిగాడు.

"మీకు ఈ ఆఫీసులో ఉద్యోగం వస్తుందని నమ్మకం వుందా?" అడిగింది సూర్యకుమారి.

"నమ్మకం అని అడగకండి... ఆశ అని అడగండి నిజానికి నాకు ఎలాంటి ఆశా లేదు. చదువు ఐపోయిన మొదట్లో ఇంటర్వ్యూకు పిలుపు వచ్చినపుడు నా టాలెంట్‌తో ఉద్యోగం తెచ్చుకోగలనన్న నమ్మకం, ఆశ వుండేవి. కాని– అవి నాలో ఇప్పుడు లేవు. ఈ ఇంటర్వ్యూల



వ్యవహారం తెలిసిపోయింది. ఇంకా ఎందుకు ఈ ఇంటర్వ్యూలకు వస్తున్నానంటే నా అదృష్టంమీద ఏ మూలనో మిగిలివున్న ఆశ. మరి మీ విషయం ఏమిటి?' అడిగాడు రాంబాబు.

"నాది కూడా మీ కేసే పోస్టులకు ఎడ్వర్టైజ్ చేసినప్పుడు వుండలేక దరఖాస్తు పెట్టటం, ఇంటర్వ్యూకిపిలిస్తే రావడం... అంతే. ఏమోలెండి... ఎవరి అదృష్టం ఎలా వుందో?" అన్నది సూర్యకుమారి.

ఓ ఐదు నిమిషాలు వారిద్దరూ ఇంటర్వ్యూకు వచ్చిన మిగిలిన అభ్యర్థులను చూస్తూ కూర్చున్నారు.

తర్వాత సూర్యకుమారి పేరు పిల్చాడు ఆఫీసు ప్యూను.

"పిలుపు వచ్చింది... వెళ్తాను" అని లోపలికి వెళ్ళింది సూర్యకుమారి.

ఇంటర్వ్యూలో తనని ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో వూహించుకుంటూ కూర్చున్నాడు రాంబాబు.

కొన్నినిమిషాలు గడిచాయి

"ఐపోయింది బాబూ ఇంటర్వ్యూ" సూర్యకుమారి మాటలతో ఆలోచనలనించి బయటపడ్డాడు.

"బాగ ఆన్సర్ చేశారా?" ఆత్రంగా అడిగాడు రాంబాబు.

"ఫర్వాలేదు" అన్నది సూర్యకుమారి.

"ఏం ప్రశ్నలడిగారు?"

"మామూలే... మన చదువుకు, ఉద్యోగానికీ సంబంధించిన ప్రశ్నలు... పేరు, వూరు ఇలాంటివే"

"ఇంకేమీ అడగలేదా?"

"అడగలేదు... దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు... రిజర్వుడు కాండి-డేట్స్ వున్నారని."

రాంబాబు మాట్లాడలేదు.


మరో పది నిమిషాల తర్వాత రాంబాబును లోపలకు పిల్చాడు ప్యూను.

గబగబా లోపలకు వెళ్ళాడతను.

ఇంటర్వ్యూ చెయ్యటానికి కూర్చున్న మనుషులందరూ రాంబాబు కళ్ళకు ప్రసన్న వదనాలతో కనిపించారు.

ఇంటర్వ్యూ మొదలయ్యింది.

మీరు కేవలం ఓ బల్బ్ కొనాలనుకుంటే, ధారాళంగా దేనినైనా కొనండి
కాని ఉత్తమమైన నాణ్యతను మాత్రం కొనాలనుకుంటే,
హెచ్‌ఎమ్‌టిని కొనండి



మంచి నాణ్యతగల బల్బ్‌ల కోసం మీరు చూస్తున్నారా? అవి చాలా ఉన్నాయి—కాని మీరు అంతకన్నా ఉత్తమమైన నాణ్యత కావాలనుకుంటే, మీకు ఒకటే మార్గం—హెచ్‌ఎమ్‌టి.

హెచ్‌ఎమ్‌టి బల్బ్ మిగతా వాటికన్నా ఎందుకు విశిష్టమైనది?

ఇతర ఉత్పాదకులకన్నా హెచ్‌ఎమ్‌టి కొన్ని ఉత్కృష్టమైన లాభాలను కలిగివుంది. హెచ్‌ఎమ్‌టి మాత్రమే, తమంతట తామే, బల్బ్ యొక్క అన్ని భాగాలను తయారు చేసే ఏకైక సంస్థ. అంచేత ప్రతి దశలోనూ నాణ్యతను అదుపులో ఉంచేందుకు హెచ్‌ఎమ్‌టికి వీలౌతుందన్న మాట


ఇంకా, హెచ్‌ఎమ్‌టి వారు బల్బ్‌లు తయారుచేయడం ప్రారంభించక ముందే వారు బల్బ్‌లను తయారుచేసే యంత్రాలను ఉత్పాదనచేస్తూ వస్తున్నారు. ఇందువలన కేవలం సాధారణ బల్బ్‌లు కాక విశిష్టమైన, ఉత్తమమైన బల్బ్‌లు తయారుచేసే సాంకేతిక పరిజ్ఞానపు ఆధిక్యతను హెచ్‌ఎమ్‌టి కలిగివుంది.

అంతేకాదు, హెచ్‌ఎమ్‌టి వారు టంగ్‌స్రమ్ వారి—అంటే ప్రపంచంలో ల్యాంప్‌లు తయారుచేయడంలో అత్యంత అనుభవం కలిగిన ఒకానొక విశిష్ట సంస్థ—అనుభవం, విజ్ఞానం కలిగివున్నారు ఇది హెచ్‌ఎమ్‌టి బల్బ్‌లకు అంతర్జాతీయ నాణ్యతనిస్తుంది.

ఇంకా హెచ్‌ఎమ్‌టి వారికి, వారి గడియారాలు, యంత్ర పరికరాలు మరియు ట్రాక్టర్లు తయారుచేయడంలో 25 ఏళ్ళగా సంపాదించిన ఖ్యాతి వుంది మరి ఆ ఖ్యాతినంతా వారు, ఓ గాజు ముక్క పై పణంగా ఒడ్డుతున్నారంటే ఏదో వుందన్న మాటే మరి.

ఆ వుంది మరి మరింత ప్రకాశవంతమైన కాంతి చిరకాలపు మన్నిక. ఇంకా ఉత్తమమైన నాణ్యత.

hmt



హెచ్‌ఎమ్‌టి బల్బులు - మీ జీవితంలో వెలుగులు

Rediffusion/H/749 TL c

సూర్యకుమారి అడిగిన ప్రశ్నలనే రాంబాబును కూడా అడగటం మొదలు పెట్టారు.

రాంబాబుకు విసుగనిపించింది. ఇంతలో వాళ్ళే "యూ కెన్ గో" అన్నారు.

కొస మెరుపు

బయట పడ్డాడు రాంబాబు.

"ఏంక్వొశ్చెన్స్ వేశారు?" అడిగింది సూర్యకుమారి కూర్చున్నదల్లా లేచి నిలబడి.

"మిమ్మల్ని అడిగినవే" చిన్నగా నవ్వుతూ చెప్పాడు రాంబాబు.

"వచ్చిన పని ఐనట్టేగా" అడిగింది సూర్యకుమారి.

"ఆఁ ఐనట్టే. మీరూ స్టేషన్‌కు వస్తారా?"

"ఈ టైములో రైలు వుందా?"

"వుందాలి".

"ఐతే పదండి."

ఇద్దరూ ముందుకు కదిలారు.

ఆఫీసుకు బయట వేపచెట్టు కింద ఒక బ్బాయి వేరుశనక్కాయలు అమ్ముతున్నాడు. వాడి దగ్గర ఆగి ఓ ఇరవై పైసల కాయలు రెండు పొట్లాలుగా కట్టించాడు రాంబాబు.

సూర్యకుమారి డబ్బు లివ్వబోయింది. రాంబాబు తనే ముందు ఇచ్చాడు.

శనక్కాయలు తింటూ కబుర్లు చెప్పుకుంటూ మెల్లగా స్టేషన్ దగ్గిరకు వచ్చారు.

స్టేషన్‌లో రిక్కువ మంది లేరు. పోర్టర్లు అక్కడా అక్కడా నిలబడి మాట్లాడు కుంటున్నారు.

రైలు ఎప్పుడు వస్తుందోనని టిక్కెట్టు కలెక్టరుని అడిగాడు రాంబాబు.

ఓ పది నిమిషాల్లో వస్తుందని చెప్పాడాయన.

"రండి... కాంటీన్‌కు వెళ్ళి కాఫీ తాగి వద్దాం" అన్నది సూర్యకుమారి.

"నాకు అలవాటు లేదండీ" మొహమాట పడ్డాడు రాంబాబు.

"ఫర్వాలేదు — రండి" అంటూ బలవంతం చేసింది సూర్యకుమారి.

కాంటీన్‌కు వెళ్లారు.

టిఫిన్ తెప్పించింది సూర్యకుమారి. తింటున్నప్పుడు తన చిన్ననాటి విషయాలు చెప్పింది.

కాఫీ త్రాగారు.

సూర్యకుమారి హాండ్‌బాగ్‌లో నించి డబ్బులు తియ్యబోతుండగా రాంబాబు గబుక్కున బిల్లు డబ్బులు ఇచ్చేశాడు.

"మీ వరస నాకేం నచ్చలేదు. అసలు మీరెందుకు బిల్లు ఇచ్చారు? ఇన్వయిట్ చేసింది మీరా? నేనా?" అని అడిగింది సూర్యకుమారి.

నవ్వాడు రాంబాబు.

అంతలో రైలుకి గంట కొట్టారు.

రాంబాబు బుక్కింగ్ కౌంటర్ దగ్గరకు వెళ్ళాడు. రెండు టిక్కెట్లు తీసుకున్నాడు.

సూర్యకుమారి డబ్బులు పుచ్చుకుని తనూ టిక్కెట్టు కొనబోయింది.

“రెండు తీసుకున్నాను సూర్యకుమారి గారూ” అన్నాడు రాంబాబు.

“మీ ఉద్దేశ్యం ఏమిటి? నేను డబ్బులు లేకుండా వచ్చాననా?” కొంచెం సీరియస్‌గా అడిగింది సూర్యకుమారి.

“ఏమనుకోకండి .. ఇంతలో ఏం మునిగిపోయింది? రూపాయిపావలా టిక్కెట్టేగా” అన్నాడతను చాలా తేలికగా.

రైలు వచ్చింది. ఎక్కారు. పలచపలచగా వుంది ఆ కంపార్ట్మెంటు ఫ్యాను

తిరగడం లేదు వుక్కగా వుంది. ఏవో కబుర్లు చెబుతోంది సూర్యకుమారి.

రైలు ఎంత సేపటికీ కదిలేట్టుగా కనిపించలేదు.

కంపార్టుమెంటులోనించి బయటకు వచ్చాడు. స్టేషన్ మాస్టరు దగ్గరకు వెళ్ళి రైలు ఎప్పుడు కదులుతుందోనని అడిగాడు. పది నిమిషాలు లేటు వుందని చెప్పాడాయన.

సూర్యకుమారి దగ్గరకు వచ్చి తన చేతిలోవున్న సర్టిఫికెట్ల ఫైలును ఆ అమ్మాయికి ఇచ్చి 'ఇంకో పది నిమిషాలు లేటు వుందిట అలా ప్లాట్ ఫాం చివరి వరకూ ఓ రౌండ్ కొట్టివస్తాను'' అని వెళ్ళాడు రాంబాబు.

కిటికీలోనించి దూరంగా కనిపిస్తున్న కొండలకేసి చూస్తూ కూర్చుంది సూర్యకుమారి.

పది నిమిషాలు అవలీలగా గడిచిపోయాయి.

రైలు కూత వేసింది.

రాంబాబు గబగబా వచ్చి రైలు ఎక్కాడు.

కదిలింది రైలు... ఈసారి రాంబాబు కబుర్లలోకి దిగాడు... తనకు ఆడపిల్లలంటే ఎంత భయం వున్నదీ, తనని క్లాసులో కొంతమంది అమ్మాయిలు ఎలా మారు పేర్లు పెట్టి ఏడిపించినదీ చెబుతున్నాడు. సూర్యకుమారి నవ్వుతూ వింటోంది.

సూర్యకుమారి దిగవలసిన స్టేషన్ దగ్గరకు వచ్చింది. తన అడ్రసు రాసి రాంబాబుకు ఇస్తూ "ఎప్పుడైనా మావూరు రండి. ఈ లోపల ఉత్తరాలు రాస్తూ వుండండి" అని చెప్పింది. తల వూపాడు రాంబాబు.

స్టేషన్లో ఆగింది రైలు. సూర్యకుమారి దిగిపోయింది.

రాంబాబుకు అదోలా అనిపించింది. ఆ తర్వాత ఓ గంటకు రాంబాబు దిగవలసిన స్టేషన్ కూడా వచ్చింది.

స్టేషన్ బయటకు వచ్చాడు. అతనికి బాగా దాహంగా వుంది సోడా తాగుదామని జేబులు వెతుక్కొన్నాడు. పది పైసలు కూడా చేతికి తగలేదు.


అతనికి ఎంతో బాధ కలిగింది ఇంటర్వ్యూకు వస్తూ తన స్నేహితుడి దగ్గర పన్నెండు రూపాయలు అప్పు తీసుకు వచ్చాడు. సూర్యకుమారి కలియడం వల్ల పైసా కూడా మిగలకుండా పోయింది. మగవాడై వుండి ఆడపిల్ల చేత డబ్బులు ఖర్చు పెట్టించడం వుండదని తను అనవసరంగా డబ్బు ఖర్చుపెట్టానే అని చాలా బాధపడి ఇంటిదారి పట్టాడు రాంబాబు.

* * *

మరో పదిరోజుల తర్వాత రాంబాబుకు ఓ బ్యాంకు ఉద్యోగానికి ఇంటర్వ్యూ వచ్చింది

మళ్ళీ ఓ ఫ్రెండ్ దగ్గర ఓ పదిహేను రూపాయలు అప్పు చేసి ఇంటర్వ్యూకి బయల్దేరాడు.

బయల్దేర బోయే ముందు తన సర్టిఫికెట్లన్నీ వున్నాయో, లేవో చూసుకోవడం రాంబాబుకు అలవాటు. అలాగే ఆరోజు కూడా ఫైలు తెరిచి చూస్తున్నాడు. ఆ సర్టిఫికెట్ల మధ్యన రాంబాబుకు ఓ ఐదు రూపాయల నోటు కనిపించింది. "థాంక్యూ సూర్యకుమారీ" అనుకున్నాడు గట్టిగా.







అవీ...ఇవీ...అన్నీ

నెఫ్జా నృత్య సంగీత పోటీలు

నెఫ్జావారు ఆగస్టులో నెల్లూరులో నిర్వహించిన నృత్య సంగీత పోటీలకు శ్రీ సి వి. సుబ్బారాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ పుట్టా బలరామిరెడ్డి జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. సంగీత దర్శకుడు సత్యం సంగీతానికి. శ్రీరణధీర్ నృత్యానికీ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

తెలుగు సినిమా పాటలలో వి. సుజాత, శ్రీ కె. నాగమణి ప్రథములుగా, ఆర్. సురేఖ, ఎం. ఆర్. కె. ప్రభాకరరావు ద్వితీయులుగా, జి. సుజాత, ఓ. మురళీకృష్ణ తృతీయులుగా బహుమతి పొందారు. లలిత సంగీతంలో పుష్పలత, ఆదినారాయణ మొదటి బహుమతిని, సుజాత (నర్సరావుపేట), నారాయణమూర్తి రెండవ బహుమతిని, ఎస్. అమీనాతాజ్, ఎస్. రత్నరాజు మూడవ బహుమతిని గెల్చుకున్నారు. హిందీ సంగీతంలో వి. సుజాత, జయలక్ష్మి, విజయకిరణ్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులందుకున్నారు.

కూచిపూడి నృత్యంలో ప్రథమ బహుమతిని కె సునీత, ద్వితీయ బహుమతి సి. శారద, తృతీయ బహుమతిని ఎస్. కరుణ హస్తగతం చేసుకున్నారు. భరతనాట్యంలో ఎస్. ఉమామహేశ్వరి, కె. సునీత, పి. శారదలకు బహుమతులు లభించాయి. రికార్డు డ్యాన్సులో సి. శారద, వి ఎస్. రాఘవేంద్రరావు, మదీనాలు బహుమతి పొందారు.

విశిష్ట సభ్యత్వం

విజయవాడలో జీవితభీమా వ్యాపారం చేస్తూ కోటిన్నర రూపాయలు దాకా 925 మంది పాలసీదారులకు సంబంధించి వ్యాపార సేవ చేసిన కూరపాటి కృష్ణమూర్తి యిటీవల ఎల్. ఐ. సి. చెయిర్మన్ క్లబ్ సభ్యుడుగా నియమింప బడ్డారు. శ్రీ కృష్ణమూర్తి



ఆర్యవైశ్య సంఘాలలో అనేకమైన బాధ్యతాయుతమైన పదవులలో వుండి సమాజ సేవ చేస్తున్నారు.

త్వరలో

ఆకర్షణా - వ్యామోహమూ

కొత్త సీరియల్ ప్రారంభం! సం.

ప్రవాసాంధ్ర నవ్య కళాపరిషత్

ఆగస్టులో జరిగిన ప్రవాసాంధ్ర నవ్య కళా పరిషత్, (ఖర్గపూర్) సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి శ్రీ పీ.టి. అప్పారావు అధ్యక్షత వహించారు. అధ్యక్షులుగా శ్రీ సి.వి. రావు, ఉపాధ్యక్షులుగా శ్రీ ధనపాల్ నాయుడు, కార్యదర్శిగా శ్రీ రామోజీరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ జి.ఎస్. ప్రకాశరావు, కోశాధికారిగా శ్రీ సి.హెచ్. లోకనాథరావు ఎన్నికైనారు.

అక్టోబరు 22న జరిగే చతుర్థ ఘంటసాల స్మారక పాటల పోటీలలో 'పాల్గొనేవారు శ్రీ ఎస్. రామోజీరావు, పి ఎల్ సి -II, యూనిట్-I, మధురకటి, ఖరగ్‌పూర్-721 304 చిరునామాకు వ్రాయవచ్చు. డిసెంబరులో నాటక, నాటిక పోటీలను కూడా జరపటానికి కార్యవర్గం నిర్ణయించింది.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



రావణుడే... రాముడైతే లో జయచిత్ర


ROOPASH
Multi Purpose
SANDAL WOOD
POWDER
Mfd. by. VIJAYA CHEMICAL
ROOPASH
AMLA
BRILLIANTINE
రాగరంజితం, మనోరంజిత
మైన మీ మనసుకి, నిత్య
నూతనత్వంకోరే మీ వయు
సుకి, అందమైన మీ చర్మ
రక్షణకు
రూపాష్
శాండిల్‌వుడ్ పౌడర్లనే
వాడండి
నిండుగా ఒత్తుగా నల్లని
తల వెంట్రుకలకు అహ్లాద
కరమైన చల్లదనమునకు
ఆకర్షణీయమైన సుగంధ
సౌరభమునకు రూపాష్
ఆమ్లా బ్రిలియంటైన్
వాడండి.
విజయ కెమికల్ & టాయిలెట్ వర్క్స్ (తెలంగాణా)
మద్రాసు-7వారి మరియొక అత్యుత్తమమైన తయారి
ఆంధ్ర, ఒరిస్సా, రాష్ట్రములకు స్టాకిష్టులు, డిస్ట్రిబ్యూటరు కావలెను....